పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 94 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 05-7-2026 పేజీలు 12 వేల 5/-

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్



న్యూఢిల్లీ, జులై 4 :మీడియా టుడే

జమ్మూకశ్మీర్‌లో తాజాగా ఎన్‌కౌంటర్ మొదలైంది . శనివారం షోపియన్ జిల్లాలో ఉగ్రవాద ఏరివేత చర్యలు చేపడుతున్న భద్రతా దళాలపై టెర్రరిస్టులు కాల్పులకు దిగారు. తొలుత పోలీసులు ఛానాపోరా, సైద్‌పోరా, అమ్షిపోరా, పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. ఉగ్రవాదులు దాగున్నారన్న సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా దళాలపై ఉగ్రవాదులు కాల్పులకు దిగడంతో పోలీసులు కూడా ప్రతిదాడికి దిగారు. ప్రస్తుతం అదనపు భద్రతాదళాలు కూడా ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. అయితే, మొత్తం ఎంత మంది ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో దాగున్నారో ఇంకా తెలియ రాలేదు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## టీఆర్ఎస్ పేరు ఇవ్వలేం

### కవిత కు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ

హైదరాబాద్, జూలై 4 మీడియా టుడే



కొత్త రాజకీయ పార్టీతో తెలంగాణలో సత్తా చాటాలని భావిస్తున్న తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవితకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) షాకిచ్చింది. 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త పేరుపై తమకు అనేక అభ్యంతరాలు వచ్చాయని, అందువల్లఆ పార్టీ పేరును కేటాయించలేమని ఆమెకు ఇటీవల ఈసీ లేఖ రాసింది. ప్రత్యామ్నాయంగా 3పేర్లు పంపించాలని సూచించింది. ఆ లేఖకు కవిత సమాధానం కూడా ఇచ్చినట్లు సమాచారం. కవితకు తెలంగాణ రక్షణ సేన పేరును కేటాయించడంపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా? అని ఈసీ కొంతకాలం క్రితం బహిరంగ ప్రకటన ఇచ్చింది. అప్పట్లో రెండు అభ్యంతరాలు వచ్చాయి. ఒకటి సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన ఒక మాజీ జడ్పీటీసీ నుంచి వచ్చింది.

# కేసీఆర్‌కు అధికారం గతమే

## ఎమ్మెల్యేగా రాడట.. అధికారంతో దోచుకోవడానికి వస్తాడట

- పదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దోపిడీ చేశారు.. వారితో కలిసి పనిచేసిన అధికారుల వద్ద వందల కోట్లు దొరుకుతున్నాయి
- లక్ష కోట్ల ఆస్తులు.. వెయ్యి ఎకరాల ఫాంహౌస్ ఎలా వచ్చాయి?
- రాష్ట్రానికి రూ.8.21 లక్షల కోట్ల అప్పులు ఎలా అయ్యాయి?
- ప్రజాప్రభుత్వం ఎందుకు పోవాలి? వారు ఎందుకు రావాలి?
- రాహుల్‌ను ప్రధానిని చేయాలంటే మళ్లీ నేను సీఎం కావాలి
- మిడ్జిల్‌లో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థాన కృతజ్ఞత సభలో రేవంత్
- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన






మహబూబ్‌నగర్, జూలై 4 మీడియా టుడే

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి కేసీఆర్‌పై విమర్శలతో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడమన్నది కలేనని, ఆయనకు గతమే తప్ప.. భవిష్యత్తు లేదని అన్నారు. కేసీఆర్ భవిష్యత్తుకు తెలంగాణ ప్రజలు శాశ్వతంగా ముగింపు పలికారని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. వారితో కలిసి దోపిడీ చేసిన అధికారుల వద్ద రూ.100 కోట్లు, రూ.200 కోట్లు, రూ.300 కోట్లు ఏసీబీకి దొరుకుతున్నాయని, ఇదంతా తెలంగాణ ప్రజల వద్ద దోచుకున్నదేనని తెలిపారు. "కేసీఆర్‌కు గజ్వేల్, ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల ఫాంహౌస్ ఎక్కడి నుంచి వచ్చింది? ఆయన తాత, ముత్తాతలు ఇచ్చారా? నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను దోచుకుంటే వచ్చింది. ఆయన కొడుక్కి జన్వాడలో వంద ఎకరాల ఫాంహౌస్, అల్లుడు హరీశ్‌రావుకు మొయినాబాద్‌లో 50 ఎకరాల ఫాంహౌస్, బిడ్డ కవితకు శంకరపల్లిలో పాతిక ఎకరాల ఫాంహౌస్ ఎక్కడి నుంచి వచ్చాయి? సడ్డకుడి కొడుకు సంతోష్ రావు లెక్కలైతే చెప్పేట్లు లేవు. వజ్ర వైడూర్యాలు, బెంజ్ కార్లు ఎక్కడి నుంచి వచ్చాయి? ఏం వ్యాపారం చేశారు?" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం తన రాజకీయ ప్రస్థానంలో 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. తనను తొలిసారిగా జడ్పీటీసీగా గెలిపించి రాజకీయ జన్మనిచ్చిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో సీఎం పర్యటించారు. ముందుగా నాగర్‌కర్నూలు జిల్లా ఉర్కొండపేట మండలంలోని అభయాంజనేయస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి అక్కడే సహపంక్తి భోజనానికి వచ్చిన ఆత్మీయులతో కలిసి మాట్లాడారు. అనంతరం మిడ్జిల్ చేరుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ జడ్పీచైర్మన్ ద్యాప గోపాల్‌రెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కృతజ్ఞత సభలో మాట్లాడారు. "గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఇస్తే అసెంబ్లీకి మాత్రం రారట.. ప్రజల తరపున మాట్లాడరట.. ప్రజా సమస్యలను ప్రస్తావించరట. అధికారంలోకి మాత్రం దోచుకోవడానికి వస్తారట.. దొంగతనం చేయడానికి వస్తారట. నీకు అధికారం అనేది కలలో మాట" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారం ఇస్తే ఇసుక దోపిడీకి అడ్డంపడ్డ నేరెళ్ల దళితులను లారీలు పెట్టి తొక్కించారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర అడిగితే ఖమ్మం జిల్లాలో గిరిజనులకు బేడీలు వేసి జైలుకు తీసుకెళ్లారని సీఎం రేవంత్ ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా ప్రశ్నపత్రాలను పల్లీ బఠానీల్లా అమ్ముకున్నారని, వందల కోట్లు కొల్లగొట్టి నీళ్లు ఇవ్వలేదని, పింఛన్లు ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కుటుంబ సభ్యులను, చుట్టాలను, కావాల్సి నోళ్లను మంత్రులను చేసుకున్నారని, ఓడిపోతే ప్రభుత్వ సలహాదారులను చేసుకున్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో లక్షల కోట్లు దోచుకొని సంక్షేమ పాలన అందిస్తున్న ప్రజాప్రభుత్వం పోవాలని గుండెలు బాదుకుంటూ తాపత్రయ పడుతున్నారని మండిపడ్డారు. చూపించుకోవడానికి టీవీ, రాసుకోవడానికి పేపర్, అబద్ధాలు చెప్పడానికి భజనపరులను ఇచ్చినందుకు ఆ పాపాల భైరవుడిని రావాలని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## హిందువుల ఓట్లను తొలగించే కుట్ర

### సర్ పేరిట రాష్ట్ర సర్కారు అధికార దుర్వినియోగం

### కేంద్ర మంత్రి బండి సంజయ్



జగిత్యాల, జూలై 4 మీడియా టుడే

సర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. మజ్లిసతో కాంగ్రెస్ కుమ్మక్కై హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని.. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదముందన్నారు. శనివారం జగిత్యాల జిల్లా భీమారం మండలం దేశాయిపేటలో విలేకరులతో బండి సంజయ్ మాట్లాడారు. సర్‌పై కింది స్థాయి అధికారులు పనిచేయడానికి సుముఖంగా ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు, ప్రభుత్వం సహకరించట్లేదని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో అధికారులు హిందువుల ఇళ్లకు పూర్తిస్థాయిలో వెళ్లడం లేదన్నారు. తెలంగాణలోని హిందువులంతా జాగృతం కావాలని, లేని పక్షంలో హిందువులంతా మైనారిటీలయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. 'కొన్ని నగరాల్లో రోహింగ్యాల ఓట్లను తొలగిస్తే ఎంఐఎం అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. దానికి కాంగ్రెస్ వత్తాసు పలుకుతోంది. వారు రోహింగ్యాల ఓట్లతో గెలవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జీతాలు, పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించాలన్న పైసల్లేని దుస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ పాలనలో దోచుకున్న సొమ్మునంతా ఫాంహౌసుకు తరలిస్తే, కాంగ్రెస్ పాలనలో దోచుకున్నదంతా ఢిల్లీ పెద్దలకు పంపుతున్నారు. రాష్ట్రంలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే.. రాష్ట్రం అప్పుల ఊబి నుంచి బయటకు రావాలంటే డబుల్ ఇంజన్ సర్కారు రావాల్సిందే..' అని సంజయ్ వ్యాఖ్యానించారు.

# భట్టి రంకెలేస్తే అంకెలు మారవు

## 31 నెలల్లో రేవంత్ చేసిన అప్పు రూ.4.5 లక్షల కోట్లు

- బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లు
- మేం 8.21 లక్షల కోట్ల అప్పులు చేసినట్లు భట్టి కట్టుకథలు
- ప్రభుత్వ పెద్దలు లంచాలిచ్చి అప్పులు తెస్తున్నారు
- 10 వేల కోట్లకు 170 కోట్లు బ్రోకరేజ్ చార్జీ ఇచ్చారు
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపణ



హైదరాబాద్, జూలై 4 మీడియా టుడే

ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల విషయంలో భట్టి అబద్ధాలు, అర్ధసత్యాలు చెబుతున్నారని ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.8,21,651 కోట్లు అని భట్టి కట్టుకథలు చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికే ఉన్న ఎఫ్ఆర్‌బీఎం, ఎస్‌పీవీఎస్ గ్యారెంటీ రుణాలు కలిపి రూ.84,268 కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో చూపారని చెప్పారు. తాము లేని లెక్కలు చెప్పట్లేదని, శుక్రవారం భట్టి విలేకరుల సమావేశంలో చూపిన పత్రాల్లో ఉన్న లెక్కలే చెబుతున్నామని అన్నారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2023 డిసెంబర్ 7 నుంచి 2024 మార్చి 31 వరకు తీసుకున్న ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.15,118 కోట్లు. దీన్ని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ అప్పుల్లో కలిపారు. అంటే రూ.84,268 కోట్లురూ.15,118 కోట్లు కలిపి రూ.99,386 కోట్లు. ఈ మొత్తాన్ని 2023 డిసెంబరు 7 నాటికి ప్రభుత్వంపై ఉన్న రుణ బకాయిలు రూ.5,16,881 కోట్ల నుంచి తీసివేస్తే రూ.4,17,495 కోట్ల అప్పు ఉంటుంది.

భట్టి లెక్కల ప్రకారం ఎన్ని కలిపినా కాంగ్రెస్ వాళు చెప్పిన రూ.8,21,651 కోట్లు రావట్లేదని, అందులో ఏం ఏం కలిపారో వారే చూసుకోవాల"ని హరీశ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లు దాటలేదన్న మాటకు కట్టుబడి ఉంటానని, చర్చకు ఎప్పుడైనా సిద్ధమన్నారు. లేని అప్పులను ఉన్నట్లు చూపి గోబెల్స్ ప్రచారానికి పాల్పడుతున్నారని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.6,71,757 కోట్లు అని చెప్పిందని, ఇందులో కూడా తమకు సంబంధం లేనివి కలిపారన్నారు. శుక్రవారం భట్టి మాట్లాడుతూ రూ.లక్షా 77వేల కోట్ల అప్పు తెచ్చినట్లు చెప్పారని, సీఎం రేవంత్ మార్చి 18న అసెంబ్లీలో మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నాటికి కాంగ్రెస్ చేసిన అప్పులు రూ.3,47,294 కోట్లు అని ప్రకటించారని చెప్పారు. 4 నెలల్లో అప్పులు ఎలా తగ్గాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కరెక్టా? భట్టి కరెక్టా? చెప్పాలన్నారు. జూన్ 30 నాటికి పబ్లిక్ డొమైన్‌లో ఉన్న లెక్కల ప్రకారం 31 నెలల్లో రేవంత్ రెడ్డి చేసిన మొత్తం అప్పు 4 లక్షల 50 వేల కోట్లు ఉందన్నారు. టీజీఐఐసీ భూములను కుదువపెట్టి రూ.10 వేల కోట్ల అప్పు తేవడానికి ప్రభుత్వపెద్దలు బ్రోకరేజ్ చార్జీ రూ.170 కోట్లు ఇచ్చారని, మొత్తం రూ.30 వేల కోట్లకు చెల్లించింది రూ.510 కోట్లు ఉంటుందన్నారు. దీన్ని బ్రోకరేజ్ అంటారా? లంచం అంటారా? ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లు, డిస్కమ్‌లకు మరో రూ.70 వేల కోట్లు అప్పు తెచ్చే లక్ష్యం పెట్టుకున్నారని, ఇందుకు బ్రోకర్లకు రేవంత్ ఇచ్చే లంచం రూ.1,200 కోట్లు ఉంటుందన్నారు. 40 లక్షల టన్నుల బొగ్గు మాయంపై సింగరేణి విజిలెన్స్ విచారణ చేస్తుందని భట్టి చెప్పడం దొంగకే తనకు తానుగా విచారణ చేసుకోమని చెప్పినట్లుందని ఎద్దేవా చేశారు.

## మమతకు మరో షాక్..

### రాజీనామా చేసిన పార్టీ ప్రెసిడెంట్ చంద్రిమా భట్టాచార్య

కోల్‌కతా, జులై 4: మీడియా టుడే



తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ పదవికి శనివారం రాజీనామా చేశారు. అంతేకాదు.. పార్టీలో తనకు కేటాయించిన అన్ని పదవులకు కూడా ఆమె రాజీనామా చేశారు. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే చంద్రిమా భట్టాచార్యను జూన్ మొదటి వారంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. పదవిలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ఆమె తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

## న్యాయమూర్తుల ఓట్లు పోతే కానీ సమస్య తీరదు

### సర్‌పై సుప్రీం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

### సుప్రీం ఇచ్చిన తీర్పులో అన్వయలోపం ఉందని వ్యాఖ్య



హైదరాబాద్ సిటీ, జూలై4: మీడియా టుడే

దేశంలోని సివిల్ సర్వీసెస్ అధికారులు, న్యాయమూర్తులు, విశ్రాంత న్యాయమూర్తులు తమ ఓటు హక్కు కోల్పోతే కానీ సర్ వల్ల ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం లభించదని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. సర్ ప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును విమర్శించారు. తెలంగాణ ఓటర్ల హక్కుల వేదిక ఆధ్వర్యంలో 'సర్ ప్రక్రియ – ఓటు హక్కు పరిరక్షణ, ప్రజల డిమాండ్లు' అనే అంశంపై జరిగిన సమావేశంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజాప్రాతినిధ్య చట్టం–1950,సెక్షన్21(3) ప్రకారం ఏదైనా(ఎనీ) నియోజకవర్గంలో లేదా అందులోని వార్డుల్లో ఓటర్ల జాబితా సవరణ చేపట్టచ్చు అని ఉంటే, దాన్ని అన్ని(ఆల్) నియోజకవర్గాల్లో నిర్వహించవచ్చు అన్నట్టుగా సుప్రీంకోర్టు తీర్పులో తప్పుగా అన్వయించిందని ఆరోపించారు. అదే సెక్షన్‌లో స్పెషల్ రివిజన్ అని మాత్రమే ఉండగా దానిని స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్‌గా మార్చారని ఆక్షేపించారు. బూత్‌లెవల్ ఆఫీసర్(బీఎల్‌వో) తనకు దరఖాస్తు ఫారం ఇచ్చారని, ఏ చిన్న పొరపాటు దొర్లినా ఓటు హక్కు పోతుందనే భయంతో ఇంతవరకు ఆ కాగితం నింపలేదని తెలిపారు. ప్రజాస్వామ్యం లో ఓటర్లు పాలకులను ఎన్నుకోవాలి గానీ పాలకులే ఓటర్లను ఎంచుకుంటున్నారా? అనే సందేహం కలుగుతుందన్నారు. సర్ ప్రక్రియలోని ప్రమాదాన్ని గుర్తించి రాహుల్‌గాంధీ మాట్లాడినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఇక, ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ సర్‌ను మొదట కేవలం రోహింగ్యాలకు సంబంధించిన అంశం గా భావించినప్పటికీ ఇప్పుడు అది ప్రజలం దరినీ ఆందోళనలోకి నెట్టేసిందని పేర్కొన్నారు. విద్యాకమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ.. ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణ, అభ్యంతరాలు, పరిశీలన, పరిష్కారాల ప్రక్రియకు గడువు 3నెలలవరకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసే సర్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆకునూరి మురళి, ప్రొ. పద్మజా షా తదితరులు నిరసన వ్యక్తం చేశారు.

# రౌడీ రాజకీయం..

- నేరస్థులతో సమాజానికి నష్టం
- రెండేళ్లలో నా రాజకీయ జీవితానికి 50 ఏళ్లు
- ఈ వయసులోనూ రౌడీలు, మాఫియాతో రాజకీయాలు చేయాల్సి రావడం బాధాకరం
- రౌడీలు రాజకీయాల్లోకి రావడం వల్లే వివేకా హత్య, కోడికత్తి డ్రామా
- రాజధానిపై జగన్‌ది రోజుకొక మాట
- ఇక్కడా గోల్డ్‌ఫీల్డ్స్.. స్వర్ణ కుప్పంగా మారుస్తా
- కుప్పం పర్యటనలో సీఎం చంద్రబాబు

కుప్పం, జూలై 4 మీడియా టుడే



"ప్రజల విషయంలో నేను సౌమ్యుడినే. సంఘ విద్రోహ శక్తుల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మరో రెండేళ్లలో తన రాజకీయ జీవితానికి 50 ఏళ్లు నిండుతాయని, ఇలాంటి సమయంలో కూడా రౌడీలు, మాఫియాలతో రాజకీయాలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు. నేరస్థులతో సమాజానికి తీరని నష్టం కలుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రెండో రోజు శనివారం కుప్పం పర్యటనలో భాగంగా ఆయన రూ.118 కోట్లతో నిర్మించనున్న కుప్పం ఆర్టీసీ బస్టాండు, డిపోకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. "రౌడీలు రాజకీయాల్లోకి వచ్చినందువల్లే వైఎస్ వివేకానంద హత్య జరిగింది. కోడికత్తి డ్రామా నడిచింది. వాటికి నాడు నన్ను బాధ్యుణ్ణి చేశారు. మాస్క్ అడిగిన డాక్టర్‌ను చనిపోయేలా చేశారు. డ్రైవర్‌ను కారు డిక్కీలో పెట్టి డోర్ డెలివరీ చేశారు" అని సీఎం మండిపడ్డారు. రాజధాని విషయంలో ప్రతి రోజూ కొత్త మాటలు మాట్లాడుతున్నారని వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి ఆగ్రహించారు.

# స్వేచ్ఛ నివాస్‌కు శాశ్వత డ్రైనేజీ పరిష్కారం

## రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 4 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గం, GHMC నాదర్‌గుల్ 57వ డివిజన్ పరిధిలోని అల్మాస్‌గూడ స్వేచ్ఛ నివాస్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వినాయక్ హిల్స్‌తో పాటు పరిసర కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. చెరువుకు డ్రైనేజీ అవుట్‌లెట్ ఏర్పాటు కోసం ఇప్పటికే రూ.2 కోట్లతో ఒక పనికి పరిపాలనా అనుమతులు లభించాయని, మరో రెండు పనులకు కూడా త్వరలో రూ.2 కోట్ల చొప్పున నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఓర్పుతో సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. +నవీజ పరిపాలనా ప్రక్రియల కారణంగా కొన్ని పనులు ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుతం పనులకు వేగం పెరిగిందన్నారు. వినాయక్ హిల్స్ ఫేజ్--2లో సబ్ రోడ్ల నిర్మాణంతో పాటు మిగిలిన అభివృద్ధి పనులన్నింటినీ దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్లు, రిజర్వాయర్లు, ప్రధాన రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేస్తూ, మిగిలిన పనులను పూర్తి చేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని, ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసుకోవచ్చని, కానీ ప్రజా అభివృద్ధిని రాజకీయాలకు బలి చేయవద్దని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. చెరువుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరిన ఎమ్మెల్యే, గతంలో అభివృద్ధి చేసిన చెరువులు, వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్, బ్యూటిఫికేషన్ పనులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు బోయపల్లి శేఖర్ రెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల కృష్ణ, జాలే సరిత రెడ్డి, ఆకుల సరితతో, గీతా, గాయత్రి పాటు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల పాప ఏడస్తుంది అని
# వాషింగ్ మెషిన్‌లో కూర్చో బెట్టిన డే కేర్ సెంటర్ సిబ్బంది

**ఈమధ్య సోషియల్ మీడియాలో ఒక విడియో వైరల్ అవుతుంది**

**బెంగుళూరులో రెండు సంవత్సరాల చిన్న పాపపై జరిగిన అమానుష ఘటన ప్రతి తల్లి తండ్రిని కలవర పెడుతోంది**

**అనురాధ రావు అధ్యక్షురాలు - బాలల హక్కుల సంఘం**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 04:**
ఉరుకు పరుగుల ప్రపంచంలో తల్లి తండ్రి ఇద్దరు పని చేస్తేనే పిల్లలకు అన్ని సమకూర్చగలరు. పిల్లలను తప్పనిసరిగా డే కేర్ సెంటర్స్ ల్లో వదలి వెళ్ళాల్సిన పరిస్థితి. ఈ సంఘటన వివరాల్లోకి వెళితే, 2 సంవత్సరాల పాప ఏడస్తుంది అని వాషింగ్ మెషిన్ లో కూర్చో బెట్టారు, టాయిలెట్ జెట్ తో నీటికి నోట్లో స్ప్రే చేయడం, బాత్ రూం లో బంధించడం చేశారు. 5 గురు ఆయాలను అదుపులోకి తీసుకున్నారు వారి పై జేజేయాక్ట్ సెక్షన్ 351 క్రిమినల్,నేరపూరిత బెదిరింపు దీచీ ప్రకారం కేసులు నమోదు చేశారు. మన తెలుగు రాష్ట్రాలోని ఓ ఉన్న డే కేర్ సెంటర్లపై ప్రభుత్వం నిఘాఉంచుతోందా? ఉద్యోగులు తమ పిల్లలను డే కేర్ సెంటర్స్, ప్లే స్కూల్స్ కు పంపిస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్నాయా? నగరం లో 500 ప్లే స్కూల్స్ గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని ఈ మధ్య వార్తలొచ్చాయి. వీటిపై పై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది ప్రభుత్వం. ఏదైనా సంఘటన జరిగేవరకు చూసి చూడనట్టు ఉంటుందా? గతంలో అనేక సంఘటనలు జరిగాయి, రెండు సంవత్సరాల పాప చపాతీ తింటుంటే గోంతులో అడ్డం పడి, పాప ఊపిరి ఆడక చనిపోయింది, ఆయా నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగింది. జీడిమెట్లలో 4 సంవత్సరాల పాప పై ఆయా అమానుషంగా దాడి చేసి, కొట్టి రోడ్డు పై వదిలేసింది,పాప ఏడుస్తూ ఉంది అని. 2025 డిసెంబర్ లో జరిగిన ఘటన ఇది. మల్కాజిగిరి ఏరియాలో 3సంవత్సరాల బాబు ఆడుతూ తెరిచి ఉన్న సంపులో పడి చనిపోయాడు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగింది. రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయుడు బాబు అల్లరి చేస్తున్నాడు అని నోటికి ప్లాస్టర్ వేసి, పెన్ తో కంటి దగ్గర గుచ్చాడు,ఈ సంఘటన ోాబస్ట్ర 2025లో జరిగింది. ఇలా చెప్పుకుంటు పోతే బోలెడు సంఘటనలు ఉన్నాయి.

**ప్రభుత్వం ఏం చేయాలి,పేరేంట్స్ ఎలా చెక్ చేసుకోవాలి?**

తల్లితండ్రులు - మీరు తప్పని సరిగా పిల్లలను ప్లే స్కూల్స్ కు పంపాలని అనుకుంటే,ముందు అది ప్రభుత్వ గుర్తింపు ఉందా అని చూడండి. అక్కడ వారు నడిపే సెంటర్లల్లో పని చేస్తున్న సిబ్బంది, శిక్షణ పొందిన వాళ్ళా? కాదా చెక్ చేసుకోండి. సిబ్బందిని తీసుకునేపుడు పోలిస్ వెరిఫికేషన్ చేయించారా లేదా? వారు పిల్లలను ఏవిధంగా చూస్తున్నారు గమనించాలి. నిజంగా వీరు పిల్లలను ప్రేమగా చూసుకుంటున్నారా? ప్యాషన్ తో నడివి స్తున్నారా? లేక డబ్బుల కోసమేనా? ప్యాషన్ తో నడిపే వారు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు, పిల్లలను ప్రేమతో చూస్తారు. సీసీటీవీ లింక్ మీ ఫోన్స్ లో వచ్చే విధంగా చూసుకోండి. అక్కడ ఏ జరిగినా మీకు తక్షణమ్ము తెలుస్తుంది. సీసీటీవీ పని చేయడం లేదు, లింక్ ఇవ్వం అంటే ఖచ్చితంగా వీళ్ళు పిల్లలను సరిగా చూడరు అని అర్ధం. కొన్ని సెంటర్లలో పిల్లలకు దగ్గు మందు ఇచ్చి పడుకో బెడతున్నారు అనే విషయం సోషియల్ మిడియాలో నడుస్తోంది. మీ పిల్లలను ఇంటికి తీసుకు రాగానే చెక్ చేసుకోవాలి, వంటిపై గాయం కాని గుర్తులు కానీ ఉన్నాయ అని చూడాలి. పిల్లల ప్రవర్తనలో మార్పు ఎమైనా ఉందా గమనించండి. పిల్లలతో మాట్లాడండి ప్రతి రోజు, పిల్లలను ప్రేమగా అడగండి ఎలా ఉంది? ఎం చేశావు ఈ రోజు అని. ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి డే కేర్ సెంటర్ , ప్లే స్కూల్స్, తనిఖీలు నిర్వహించాలి, అనుమతి లేని వాటిని సీజ్ చేయాలి. సీసీటీవీ పర్యవేక్షణ తప్పని సరి, అక్కడ పని చేసే సిబ్బందికి పోలీస్ వెరిఫికేషను తప్పనిసరిగా ఉండాలి. శిక్షణ పొందిన సబ్బందిని తీసుకున్నారా? లేదా చెక్ చేయాలి. అనుమతులు జారి చేసేటపుడు డే కేర్ / ప్లే స్కూల్ లో సంపులు మూసి ఉన్నాయా లేదా చూడాలి. ఆడుకునే సమయం లో పిల్లలు సంపులో పడే ప్రమాదం ఉంది. ఆడుకోవడానికి ఆటస్థలం ఉందా లేదా చూడాలి.




**ఒక నిర్లక్ష్యం - చిన్నారి జీవితాన్ని మార్చేస్తుంది.**

ప్రతి చిన్నారి హక్కు సురక్షితమైన బాల్యాన్ని పొందడం. పిల్లలు భద్రత విషయంలో రాజీ పడకూడదు. చిన్నారుల హక్కులను కాపాడటం, వారికి ఉజ్వల భవిష్యత్తు ఇవ్వడం మన అందరి బాధ్యత.

# పేదల వైద్య సహాయానికి జాప్యం తగదు

## సకాలంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి"బి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 4 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య చికిత్స కోసం ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరమైనదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు సమర్పించిన మూడు నెలల లోపే అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందేవని, ప్రస్తుతం మాత్రం 9 నుంచి 10 నెలలు గడిచినా చెక్కులు మంజూరు కావడం లేదని విమర్శించారు. అంతేకాకుండా, వైద్య ఖర్చులకు అనుగుణంగా మంజూరు కావాల్సిన మొత్తాన్ని కూడా పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదని అన్నారు. పేద ప్రజలు అత్యవసర వైద్య చికిత్స కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న తరుణంలో, ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలలో మరింత వేగం పెంచి, అర్హులైన ప్రతి లబ్ధిదారికి సకాలంలో పూర్తి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం అందేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు అందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాల విషయంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ వారి తరపున పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# 11 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా

## కొత్తపేటలో కలకలం ఎంఆర్‌ఓకు సర్పంచ్ ఫిర్యాదు

**జగదేవ్ పూర్:జూలై 04,(మీడియా టుడే)**
జగదేవ్‌పూర్ మండలం కొత్తపేట గ్రామం ఇటిక్యాల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 523లో సుమారు 11 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని గ్రామ సర్పంచ్ జ్యోతి మహేష్,పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు మండల ఎంఆర్‌ఓ నిర్మలకు ఫిర్యాదు చేశారు. అలాగే సర్వే నంబర్ 536లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం నిలిచిపోయిందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఎంఆర్‌ఓ నిర్మల, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూమికి బౌండరీ ఏర్పాటు చేయడంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన అంశాలను కూడా పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం ఆర్ఐ, సర్వేయర్, జీపీఓ అధికారులు సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్థులతో కలిసి వివాదాస్పద ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. గ్రామంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు.



# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )జూలై న్యూస్ 04,**
ఈరోజు మహారాష్ట్ర లో జరిగిన జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ లో గల సాయి నగర్ లో నివాసం ఉంటున్న ఉత్తమ్ గారి కుమారుడు వైభవ్ మరియు లక్ష్మీ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి గారు మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు కృష్ణంరాజు గౌడ్, గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గిరి ముదిరాజ్, రమేష్, మల్లారెడ్డి, మధు, ప్రశాంత్, శేఖర్, ప్రకాష్, కృష్ణ, హరీశ్ రెడ్డి తదితరులు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు తాసిల్దార్ కు వినతి పత్రం

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 4**



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పి ఆర్ సి , 6 డి ఎ లు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు వంటి అంశాలనుత్వరి తగతిన పరిష్కరించాలని చిన్నంబావి మండల రెవెన్యూకార్యాల యంలో ఎమ్మార్వో శ్రీనివాస్ కి టి పి యు ఎస్. చిన్నంబావి తరఫున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అనుకలిశివరాముడు మాట్లాడుతూ, వినతి పత్రంలో ప్రస్తావించిన ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ . భరత్ కుమార్ ఆర్. శివుడు , పి. మణ్యెంకొండ ,శ్రీమతి వి. శ్రీలక్ష్మి , పి. పవన్ కుమార్ ,ఏ. శివరాముడు , కే. చంద్రశేఖర్ , ఓ. కరుణాకర్ , కే. నరేందర్ , శ్రీమతి వి. అనిత , శ్రీమతి బి.వి. సాయి జ్యోత్స్న , ఆర్ . సంజీవ , శ్రీమతి ఆర్. శ్యామలీల దేవి , శ్రీ రాఘవేంద్ర జి. మధు , స్వామి లోకనాథ్ , వెంకటస్వామి , కుమారి సి. అనూష , శ్రీమతి పి. షబానా బేగం , కుమారి ఎస్. పుష్పవతమ్మ , శ్రీమతి బి. కవిత , రత్నయ్య , యాదయ్య , గణేష్ పాల్గొన్నారు

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే ప్రతినిధి, జూలై4.**
ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యమని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి చొరవతో శనివారం అందజేశారు. రాయికోడ్ మండలం ఇటికాపల్లి గ్రామానికి చెందిన దత్తగారి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.16,500, రామచంద్రపురం మండలం ఈదులనాగులాపల్లికి చెందిన బేగరి వీరేశంకు వైద్య సహాయం కోసం రూ.60,500 మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరి మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఊరటనిస్తోందని పేర్కొన్నారు. సకాలంలో సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సర్ నమోదు ప్రక్రియను తనిఖీ చేసిన తహసీల్దార్ కె. శ్రీనివాస్

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 4**



చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలోని బీసీ కాలనీల్లోకొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను మండల తహసీల్దార్ కె. శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని వేగవంతం చేయాలని, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ శాతం తక్కువగా ఉన్నందున ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరునువ్యక్తిగతంగా కలిసి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, నిర్ణీత గడువులోగా ప్రక్రియనువిజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. విధులకు సకాలంలోహాజరుకాని పెద్దమారూర్ జీపీఓపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, బీఎల్ఓలు బి. గోవిందమ్మ, కె. గోవిందమ్మ, లొంక అరుణ, జీపీఓలు విజయ్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**మర్కూక్ జులై 04(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో శనివారం సాకలి సాయిలు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన 30,000 వేల రూపాయల చెక్కును సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ రమేష్,వార్డ్ సభ్యులు రమేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్,సజీవ,ప్రభు,నాయకులు వెంకటేష్, శంకర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ఆర్ పై అవగాహన



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 05 న్యూస్,**

ఈరోజు GHMC ప్రశాంతి హిల్స్ 58 వ డివిజన్లోని SIR లో భాగంగా ప్రశాంతి నగర్ ఫేస్ 2 లో ప్రతి ఇంటికి తిరిగి ఎన్యూమిరేషన్ ఫామ్స్ ఇచ్చి ఎస్ ఐ ఆర్ పై అవగాహన ప్రతి ఓటు విలువ కల్పించి ఫామ్స్ ఎలా నింపాలనేది చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం దీూా భాస్కర్ తో పాటు 58 వ డివిజన్ దీూా 2 ఇంచార్జ్ ప్రభాకర్ మరియు మీర్పేట్ క్లస్టర్ వన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి గార్ల పర్యవేక్షణతో పాటు దీూా 2 ఇంద్రావత్ రవి నాయక్, శ్రావణ్, హనుమంతు, రాజు గార్లు పాల్గొన్నారు

# ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి

## నివాళులు అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల మీడియా టుడే- జూలై 4**




ఈరోజు స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ూాజూా రాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన చూపిన దేశభక్తి, సేవా భావం, నైతిక విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ూాజూా రాజు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, =ంం జింక రామాంజనేయులు, సింగం గంగాధర్, చీట్ల గంగాధర్ వేముల పోచామల్లు, నాయిని సంజీవ్ రావు, వేముల దేవరజం, వొరుగంటి ప్రభాకర్ రావు, గంద్ర ప్రవీణ్ రావు, నరెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, బొందుకూరి శ్రీనివాస్, చిలుక రాజన్న, కస్తూరి శంకర్, జనయ్యా, భారత్ సురక్ష సమితి నాయకులు పాల్గొని స్వామి వివేకానందకు ఘనంగా నివాళులు అర్పించారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కొల్లూరి మైసమ్మకు ఎల్ఓసి చెక్కును అందజేత

## ఎల్ఓసి చెక్కును అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే : కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ జూలై : 04**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్లూరు మైసమ్మ గత 15 రోజులుగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ తో బాధపడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న వెంటనే కోల్లూరి మైసమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 3,00,000/- రూపాయల ఎల్ఓసి చెక్కులను హైదరాబాదులోని స్వగృహం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అరూరు గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు అరూర్ గ్రామ 9వ వార్డు మెంబర్ పులగళ్ళ మత్స్యగిరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొప్పుల బాలరాజ్, సురకంటి నాగిరెడ్డి, కొల్లూరి రామచంద్రం, మారగోని శ్రీనివాస్, కొల్లూరి వినోద్ కుమార్, కొల్లూరి శ్రీకాంత్, కొల్లూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో "సర్" కార్యక్రమాన్ని పరిశీలించిన సిఇవో, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి




**మీడియా టుడే వలిగొండ జూలై : 04**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో బిఎల్ఎ డీఎల్వోలు నిర్వహిస్తున్న "సర్" (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమాన్ని శనివారం రోజు సీఈవో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి సందర్శించారు. గ్రామంలోని ఓటర్లు ఓటు హక్కును "మన ఓటు - మన బాధ్యత" గా ప్రతి ఒక్కరు గ్రామంలో మీ ఇంటికి వద్దకు వచ్చిన బి ఎల్ఓ, బిఎల్ఏ లకు సమగ్ర సమాచారం అందించి తమ ఓటు హక్కును కాపాడుకోవాల్సిందిగా సీఈవో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తాహసిల్దార్ జి. దశరథ, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి అశ్విని, జిపిఓ సాయికుమార్, బిఎల్ఓ అన్నేపర్తి బిక్షపతి, కదిరేని ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి హామీ

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 4 :**



బీరంగూడ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ కాలనీ, మిత్ర విహార్ కాలనీలలో శనివారం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీనియర్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే అగ్రగామిగా నిలపాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు - చిన్న జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు**

**ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావాలి - రైతులకు తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు పంపాలి**

**యూరియా సకాలంలో అందించి దుర్వినియోగాన్ని అరికట్టాలి - ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలి**

**సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే, యాంటీ లార్వా కార్యక్రమాలు చేపట్టాలి - ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదు - వీబీజీఆర్ఏఎంజీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి**

**మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్**






**జగిత్యాల, జూలై-04:**

రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధన దిశగా కార్యాచరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐ.డీ.ఓ.సీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, చిన్న జిల్లాలు ఉండడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, చిన్న సమస్యలు కూడా అధికారుల దృష్టికి వస్తాయని తెలిపారు. చిన్న జిల్లాల్లో ఐ.ఏ.ఎస్. అధికారులు అద్భుత ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రతి జిల్లా రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా తనదైన అజెండాతో ముందుకు సాగాలని అన్నారు. సమష్టి కృషితో వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాల్లో ఎదురయ్యే ఏ సమస్యనైనా ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. వర్షపాతం పరిస్థితులను సమీక్షిస్తూ కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇప్పటివరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో రెండు జిల్లాల్లో అధిక వర్షపాతం, 19 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 11 జిల్లాల్లో లోటు వర్షపాతం, ఒక జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదైందన్నారు. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందుతున్న నేపథ్యంలో రైతుల మొబైల్ నంబర్లు ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, ప్రతి రైతుకు తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు, వర్షపాతం వివరాలు, వాతావరణ హెచ్చరికలు ఎస్.ఎం.ఎస్.ల ద్వారా నిరంతరం పంపించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన యూరియా నిల్వలు రాష్ట్రంలో తగినంతగా ఉన్నాయని, ప్రతి రైతుకు అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో యూరియా అందేలా చూడాలని సూచించారు. యూరియా వృథా కాకుండా, అవసరానికి మించి వినియోగించకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం బోనస్ అందిస్తున్న ఏడు రకాల సన్న వరి వంగడాల పై రైతులకు స్పష్టమైన సమాచారం చేరేలా చూడాలని, ఆయా వంగడాల విత్తనాలు ప్రతి మండలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి సాగు విస్తీర్ణాన్ని ప్రణాళికాబద్ధంగా తగ్గిస్తూ కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. పట్టణాలు, నగరాలకు సమీపంలోని రైతులు కూరగాయల సాగు చేపట్టేలా ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లా స్థాయిలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో వెంటనే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. యాంటీ లార్వా కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని, ప్రతి శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గురుకులాలు, హాస్టళ్లలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాల్లో ప్రతిరోజూ సీజనల్ వ్యాధుల నివేదికలను సమీక్షిస్తూ అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణుల జాబితాను ముందుగానే సిద్ధం చేయాలని, వారిని ఆరోగ్య సిబ్బంది నిరంతరం ఫాలో అప్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల నుంచి పట్టణాలు, నగరాలు, గ్రామాలకు బల్క్ తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలు సమన్వయంతో ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లీకేజీ లను వెంటనే నివారించాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైనదని, ప్రాజెక్టుల్లో కనీస నీటి మట్టం కొనసాగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన లివీ.బీ.జీ.ఆర్.ఏఎం.జీ. (ఎదీ+=ూవీ+)లి పథకాన్ని అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో చేపట్టే తాగునీటి పనులకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమంపై మంత్రివర్గం సమగ్ర సమీక్ష నిర్వహించిందని, ప్రస్తుతం ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలలో భాగమయ్యారని తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం, అల్పాహారం తీసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, దీంతో నాణ్యత నియంత్రణ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జగిత్యాల చే జారీ చేయనైనది

# ప్రమాదం అంచున మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పక్కన నెర్రెలు, వాహనదారులకు ప్రాణాంతకం**

**- బీజేపీ మంథని పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్**



**మంథని , జూలై 04 (మీడియా టుడే):**

మంథని నుండి పెద్దపల్లి వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణికుల పాలిట శాపంగా మారిందని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రధాన రహదారికి ఇరుపక్కల పోసిన సైడ్ మొరం బీటలు వాయటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. చిన్న చిన్న వర్షాలకే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాబోయే రోజుల్లో భారీ వర్షాలకు సైడ్ మట్టి కొట్టుకుపోయే ప్రమాదం ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిరోజు వందలాది వాహనాలు వెళ్లే ఈ రహదారి విషయంలో నాయకులు, అధికారులు వెంటనే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భారీ లోడ్లతో వెళ్లే వాహనాలకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉందనీ, కాంట్రాక్టర్లు రోడ్డుపట్ల ఎంత శ్రద్ధ తీసుకున్న రోడ్డు పక్కన పోసే సైడ్ మట్టి విషయంలో అంతకన్నా ఎక్కువ జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందనీ గుర్తు చేశారు. అలాగే మంథని పట్టణంలో వానాకాలంలో కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మంథనిలో సక్రమంగా లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని ఆయన తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. అలాగే అంతర్గత రోడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఏపని చేసినా ప్రజలకు దీర్ఘకాలికంగా లాభం చేకూరేలా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 4**

దివ్యాంగ లబ్ధిదారులకు 8 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు, 3 బ్యాటరీ ఆపరేటెడ్ వీల్‌చైర్లు పంపిణీ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్హులైన దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 8 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు, 3 బ్యాటరీ ఆపరేటెడ్ వీల్‌చైర్లు అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం దివ్యాంగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారి స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందించడం లక్ష్యంగా ఇటువంటి సహాయక పరికరాలను అందిస్తున్నామని తెలిపారు. బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు దివ్యాంగుల దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగప డతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మరింత స్వావలంబనతో ముందుకు సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సీపీ ఓ హరికృష్ణ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య భద్రత మన అందరి కర్తవ్యం

**సంక్షేమ పాఠశాలలో వసతిగృహాలు స్వచ్ఛతకు నిలయాలుగా మారాలి - అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4**

శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు , సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ అధికారుల తనిఖీలపై తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల తనిఖీలలో ప్రభుత్వం సూచించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని సూచించారు. వంటశాలలు, డైనింగ్ హాళ్లు, స్టోర్ రూములు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, హాస్టల్ గదుల్లో తగిన వసతులు కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రత అంశాలను పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేయాలని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీపై హెచ్-ఫాస్ట్ ఉక్కుపాదం!

**ఆరోగ్యవంతమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**100 రోజుల్లో 185 కేసులు.. 121 టన్నుల కల్తీ ఆహార పదార్థాల స్వాధీనం - హైదరాబాద్ సిటీ పోలీస్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 04:**
తినే అన్నంలో కల్తీలు.. తాగే పాలలో రసాయనాలు.. చివరకు పసిబిడ్డలకు పట్టే పాలపొడిలోనూ ప్రాణాంతక పదార్థాలు! కేవలం లాభార్జనే పరమావధిగా సాగుతున్న నిశ్శబ్ద ముప్పుపై హైదరాబాద్ సిటీ పోలీస్ ఉక్కుపాదం మోపుతోంది. ప్రజారోగ్యాన్ని నిలువునా దెబ్బతీస్తూ నగరవాసుల ఆయుష్షును హరిస్తున్న కల్తీ ముఠాల ఆటకట్టించేందుకు రంగంలోకి దిగిన హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (హెచ్-ఫాస్ట్) ఏర్పాటై 100 రోజులను పూర్తి చేసుకుంది. ఈ ఏడాది మార్చి 19న శంఖారావం పూరించిన ఈ ప్రత్యేక విభాగం.. జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ, వెటర్నరీ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతర దాడులు, ఆకస్మిక తనిఖీలతో నగరంలో ఆహార కల్తీపై రాజీలేని సమరం సాగిస్తోంది. ఆరోగ్యానికి గొడ్డలిపెట్టు.. ఆహార కల్తీఆహార కల్తీ అనేది కేవలం ఒక చట్టపరమైన నేరమో, వ్యాపార మోసమో కాదు.. అది యావత్ సమాజంపై జరుగుతున్న నిశ్శబ్ద దాడి. పూర్వీకులు స్వచ్ఛమైన ఆహారంతో నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తే, నేడు కల్తీ విషం వల్ల సగటు ఆయుష్షు సగానికి పడిపోతోంది. రసాయనాలు, నాణ్యత లేని నిల్వ పదార్థాల వాడకం వల్ల పసిబిడ్డల ఎదుగుదల దెబ్బతింటోంది. యువత, వృద్ధులు క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధులు, గుండె జబ్బుల బారిన పడుతున్నారు. దేశానికి వెన్నెముక లాంటి యువశక్తి రోగాల బారిన పడితే మానవ వనరుల ఉత్పాదకత తగ్గిపోతుంది. ఇది కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడమే కాకుండా, దేశ ప్రగతిని దశాబ్దాలు వెనక్కి నెడుతుంది. కల్తీ ఆహారం వల్ల చికిత్సల రూపంలో, ఉత్పాదకత తగ్గడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా దాదాపు 310 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతోందని అంచనా. అందుకే కల్తీ లేని స్వచ్ఛమైన ఆహారం పొందడం ప్రతి పౌరుడి హక్కు. ఆ హక్కును కాపాడుతూ భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించడమే హెచ్-ఫాస్ట్ నిఘా పరమావధి.వంద రోజుల సమరంలో విస్తుపోయే నిజాలు.టాస్క్ ఫోర్స్ డీసీపీ నేతృత్వంలో 36 మంది సుశిక్షితులైన అధికారులు, సిబ్బందితో నిరంతరం పనిచేస్తున్న హెచ్-ఫాస్ట్ విభాగం.. క్షేత్రస్థాయిలో కల్తీ రక్కసిని కూకటివేళ్లతో పెకిలించేందుకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. ఈ వంద రోజుల్లో నగరవ్యాప్తంగా వివిధ జోన్ల పరిధిలో మొత్తం 185 కేసులు నమోదు చేసి, సుమారు 121.87 టన్నుల ప్రమాదకరమైన కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుంది. జోన్ల వారీగా వివరాలు పరిశీలిస్తే.. అత్యధికంగా రాజేంద్రనగర్ జోన్‌లో 55 కేసులు నమోదు కాగా, గోల్కొండ జోన్‌లో 44, సికింద్రాబాద్ జోన్‌లో 35, చార్మినార్ జోన్‌లో 21, శంషాబాద్ జోన్‌లో 13, జూబ్లీహిల్స్ జోన్‌లో 12, ఖైరతాబాద్ జోన్‌లో 5 కేసులు నమోదయ్యాయి. స్వార్థపరులు ప్రజల ప్రాణాలతో ఏ విధంగా ఆడుకుంటున్నారో స్వాధీనం చేసుకున్న పదార్థాల వివరాలే స్పష్టం చేస్తున్నాయి. నిత్యం వాడే కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌కు సంబంధించి 27 కేసుల్లో ఏకంగా 27,024.7 కేజీల నకిలీ నిల్వలను పోలీసులు పట్టుకున్నారు. కృత్రిమ రసాయనాలతో పండ్లను మగ్గబెట్టే 16 ముఠాల గుట్టురట్టు చేసి 25,845 కేజీల పండ్లను సీజ్ చేశారు. చికెన్ వ్యర్థాల విక్రయాలకు సంబంధించిన 6 కేసుల్లో ఏకంగా 60 టన్నుల కంటే ఎక్కువ చికెన్‌ను స్వాధీనం చేసుకోవడం గమనార్హం. వీటితో పాటు 3 కేసుల్లో 9,260 కేజీల నిల్వ పచ్చళ్లు, 4 కేసుల్లో 4,030 కేజీల కల్తీ కోవా, 7 కేసుల్లో 3,897 కేజీల నకిలీ టీ పొడి, సుమారు 15 టన్నుల నాణ్యత లేని చికెన్/మాంసం (12 కేసులు), 3,260 కేజీల కల్తీ క్రీమ్, 530 కేజీల కల్తీ నెయ్యి (1 కేసు), సుమారు 2,706 కేజీల నాణ్యత లేని డ్రై ఫ్రూట్స్/ఖర్జూరం (2 కేసులు), 2,500 కేజీల కల్తీ పెరుగు (1 కేసు), 1,514 కేజీల కల్తీ పనీర్ (5 కేసులు), ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో 120 కేజీల నాణ్యత లేని ఫ్రైడ్ చికెన్ (2 కేసులు) స్వాధీనం చేసుకున్నారు. ఐస్ క్రీములు, బిస్కెట్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, జంక్ ఫుడ్స్ వంటి ఇతర విభాగాల్లో 34 కేసులు నమోదయ్యాయి.మరో 247 కేసులు జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగానికి బదిలీపోలీసు చర్యలతో పాటు జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్(ఎఫ్ఎస్ఓ)లకు తదుపరి చర్యల నిమిత్తం 247 కేసులు అప్పగించారు. ఇందులో అత్యధికంగా పనీర్ అవుట్‌లెట్లపై 70 కేసులు, ప్రజల నుంచి నేరుగా వచ్చిన ఫిర్యాదులపై 90 కేసులు నమోదు చేశారు. అలాగే సమోసా తయారీ కేంద్రాలపై 11, వాటర్ ప్యాకింగ్ ప్లాంట్లపై 9, మసాలాలు/స్పైసెస్ పై 7, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై చెరో 6 కేసులు, జెప్టోపై 5. , హాస్టళ్లు, మాంసం దుకాణాలపై చెరో 4 కేసులు, ఐస్ తయారీ కేంద్రాలపై 3, చికెన్ వేస్ట్/సీ ఫుడ్‌పై 3 కేసులు దాఖలయ్యాయి.విభాగాల సమన్వయంతోనే కల్తీకి చెక్! ఆహార కల్తీ నివారణ అనేది కేవలం ఒకే విభాగానికి పరిమితమైన అంశం కాదని, బహుళ ప్రభుత్వ విభాగాల ఉమ్మడి బాధ్యత అని పోలీస్ ఉన్నతాధికారులు గుర్తించారు. అందుకే హెచ్-ఫాస్ట్ విభాగం.. జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ, వెటర్నరీ విభాగాల అధికారులతో సంపూర్ణ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పని చేస్తోంది. కల్తీ మూలాలను తుడిచిపెట్టడానికి ఆయా భాగస్వామ్య విభాగాల ఉన్నతాధికారులతో పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటున్నారు. నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం, కల్తీ నమూనాల సేకరణ వేగవంతం చేయడం, ఆకస్మిక తనిఖీలలో ఎదురయ్యే న్యాయ, క్షేత్రస్థాయి సవాళ్లను అధిగమించడంలో పరస్పర సహకారం లభిస్తోంది. ఈ బహుళ విభాగాల ఉమ్మడి సమన్వయం వల్లే నగరంలో కల్తీ దందాను విజయవంతంగా అడ్డుకోవడం సాధ్యపడుతోంది.వ్యాపారులకు స్పష్టమైన ఆదేశాలుకల్తీ నియంత్రణతో పాటు నివారణ చర్యలపై కూడా పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, తదితర తయారీ కేంద్రాలకు చెందిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వ్యాపారం పేరిట ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే పద్ధతులను ఏమాత్రం సహించబోమని వారికి నిర్మొహమాటంగా స్పష్టం చేస్తూ, కఠినమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ మార్గదర్శకాలను ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ఫుడ్ బిజినెస్ తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని స్పష్టం చేశారు.కల్తీ నిరోధంలో భాగంగా వ్యాపారులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సిబ్బంది గ్లౌజులు, మాస్కులు ధరించడం, నిల్వల్లో పాత నిల్వలను కొత్త నిల్వలను కలపకుండా 'ఫిఫో' (ఫీ×ఫీూ - ఫీఱతీర్ ×అ, ఫీఱతీర్ ాఔ) పద్ధతిని పాటించడం, హోటళ్లలో వాడిన నూనెను పదే పదే వాడకుండా జాగ్రత్తపడడం వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.హెచ్-ఫాస్ట్ ప్రారంభించిన తక్కువ రోజుల్లోనే ఈ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయిలో అత్యంత సమర్థవంతంగా పనిచేసి ఆశించిన ఫలితాలను సాధించడం అభినందనీయమని హైదరాబాద్ సీపీ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ, వెటర్నరీ విభాగాల సమన్వయంతో పనిచేస్తూ ఈ బృందం దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, ఆహార కల్తీ నియంత్రణకు హెచ్-ఫాస్ట్ కు సహకరిస్తోన్న ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులకు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హెచ్-ఫాస్ట్ కు ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రతి రోజు సగటున 15 వరకు కల్తీ ఆహార సమాచారాన్ని అందిస్తున్నారని తెలిపారు."సమాజం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు ఆహార కల్తీ. ప్రజల కిడ్నీలను పాడుచేస్తూ, క్యాన్సర్, గుండె జబ్బుల వంటి తీవ్రమైన వ్యాధులను పంచుతూ సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషపూరిత రసాయనాల వాడకం వల్ల చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదల పూర్తిగా దెబ్బతింటోంది. శారీరక సామర్థ్యం దెబ్బతింటే మానవ వనరుల ఉత్పాదకత తగ్గి, దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. అందుకే ఈ దందాను మేము కేవలం ఒక చిన్నపాటి వ్యాపార మోసంగానో లేదా నిబంధనల ఉల్లంఘనగానో చూడటం లేదు; ఇది ప్రజల ఆరోగ్యంతో, అమాయకుల ప్రాణాలతో ఆడుకునే ఒక ఘోరమైన హత్యాయత్నం. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ప్రాణాలను హరించే కల్తీ మాఫియాపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోం." అని హైదరాబాద్ సీపీ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ హెచ్చరించారు.ఆహార కల్తీ మహమ్మారిని అరికట్టడంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పిలుపునిచ్చారు. పరిసరాల్లో ఎక్కడైనా ఆహార పదార్థాల కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా, లేదా అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తున్నట్లు తెలిసినా ఏమాత్రం సంకోచించకుండా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ నంబర్ 8712661212కు వాట్సాప్ లేదా ఫోన్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సురక్షిత, ఆరోగ్యవంతమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.పీఆర్వో హైదరాబాద్ సిటీ పోలీస్

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత మెగా ఆరోగ్య, రక్తదాన శిబిరం




**మీడియా టుడే, కామారెడ్డి జిల్లా, పిట్లం, జూలై 4:**
జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పిట్లం మండలంలోని చిల్లర్గ్ గ్రామంలో శనివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి రాధా మురళీధర్ గౌడ్ సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అలాగే స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజానికి మేలు చేసే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి, పిట్లం ఉప సర్పంచ్ అవేజ్, పార్టీ సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్, ఇమ్రోస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4**



మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో వివిధ గ్రూపులలో ఖాళీలను భర్తీ చేయుట కొరకు 06-07-2026 సోమవారం రోజున స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుంది కావున జిల్లాలోని వివిధ వర్గాల విద్యార్థులు తమ తమ వోరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ తీసుకొని 9:00 వరకు మెదక్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ( బాలికల) కు రావాలని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా సమన్వయకర్త అయిన అనురాధ తెలపడం జరిగింది

## వర్షాల వేళ అప్రమత్తంగా ఉండాలి

**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**తడిసిన విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండండి**

**రైతులు పొలాల్లోని విద్యుత్ పరికరాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి**

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4**



మెదక్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా వర్షం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు చేసే వారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.తడిసిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఈదురుగాలులు, వర్షం సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని తెలిపారు. అలాగే వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నీటితో నిండిన గుంతలను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.వర్షం కురుస్తున్న సమయంలో వాహనదారులు అతివేగాన్ని పూర్తిగా నివారించి నెమ్మదిగా వాహనాలు నడపాలని ఎస్పీ సూచించారు. రోడ్లు జారుడుగా ఉండటం, దృశ్యమానత తగ్గడం వల్ల అధిక వేగంతో ప్రయాణిస్తే వాహనం అదుపుతప్పి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనాల హెడ్‌లైట్లు, బ్రేకులు, వైపర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే తనిఖీ చేసుకుని, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలని సూచించారు.రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్లు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకవద్దని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవిస్తున్న సమయంలో పొలాల్లో పని చేయకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తూ

**ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని కూడా ప్రోత్సహించాలి**

**సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**ి రమేష్ రెడ్డి జూలై 4**
పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను అధికారులు చైతన్యపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పంట మార్పిడి విధానాలను విస్తృతంగా అమలు చేయాలని, కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహిం చాలని తెలిపారు. సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అనుసరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి రైతులకు కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు స్వయంగా నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో 71.45 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి అయిందని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి 100% పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాపించే అవకా శమున్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన మేరకు




యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు ఎరువుల అక్రమ రవాణా, అరికట్టాలని ఆదేశిం చారు. అలాగే వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వివరించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 4**



తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. సామాజిక న్యాయం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, సిపిఓ హరికృష్ణ, డి ఐ ఈ ఓ నరేంద్ర, డిడబ్ల్యు ఓ సుధారాణి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా సంఘాల నేతలు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సర్కిల్‌లో బదిలీపై వెళ్లిన అధికారులకు ఘన సన్మానం

**- నూతన అధికారులకు ఆత్మీయ స్వాగతం**



**ములుగు జూలై 04(మీడియా టుడే)**
ములుగు సర్కిల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ములుగులోని =డదీ గెస్ట్ హౌస్లో బదిలీపై వెళ్లిన అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదే సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ా. ఆనందం, బదిలీపై వెళ్లిన డివిజనల్ ఇంజనీర్, ములుగు శ్రీ ా. నాగేశ్వరరావు గార్లను ఘనంగా సన్మానించి, ములుగు సర్కిల్ అభివృద్ధికి వారు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.అలాగే నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ డి. బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్/టెక్నికల్ మరియు ఇన్చార్జి డివిజనల్ ఇంజనీర్ ములుగు శ్రీ కన్న రాజు, డివిజనల్ ఇంజనీర్, ఏటూరునాగారం శ్రీ జీ. పురుషోత్తం, అకౌంట్స్ ఆఫీసర్, ములుగు శ్రీ రాజ్‌కుమార్ గార్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, అకౌంట్ సిబ్బంది, కార్మిక సోదరులు, కట్టర్ , బ్రేక్ డౌన్ టీం సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, కాంట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, బదిలీపై వెళ్లిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన అధికారులకు ఆత్మీయ స్వాగతం పలికారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం

**-కాంగ్రెస్ నాయకులు స్థాయిని మించి మాట్లాడుతున్నారు**

**-బిజెపి నాయకుల జోలికి వస్తే ఖబర్దార్**




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 4 : ఆర్మూర్ పట్టణంలో శనివారం నాడు ఎమ్మెల్యే కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గురించి మాట్లాడే వారు వారి స్థాయిని మించి మాట్లాడుతున్నారని ఎర్రచందన స్మగ్లింగ్ అంటూ హేళన చేస్తున్నారని అవసరమైతే లైసెన్స్ చెక్ అప్ చేసుకోగలరని బాల్కొండ నాయకుడు ఇరవత్రి అనిల్ ఎమ్మెల్యే పై మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని బిజెపి నాయకుల జోలికి వస్తే ఆర్మూర్ మీదుగా వెళ్లకుండా అడ్డుకుంటామని ఇకనైనా జాగ్రత్తగా మాట్లాడాలని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. సీఎం సహాయనిధి గాని ప్రభుత్వం నుంచి ఇతర నిధులు గాని అక్రమాలు లేకుండా ఎమ్మెల్యే నిధులు తీసుకువస్తు న్నాడని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బీసీ ఎస్సీ విద్యార్థుల హాస్టల్లో కూలిపోయే దశలో ఉన్న పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జీవన్ రెడ్డి పార్క్ హోటల్ లో బిజీగా ఉన్నావా అంటూ ఎద్దేవ చేశారు. హామీల అమలుపై నిలదీస్తే పక్కదారి పట్టించడం కోసం రాజకీయ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఓబిసి నాయకులు యామాద్రి భాస్కర్ మాట్లాడుతూ కనీసం కౌన్సిలర్ గా పోటీ చేసి గెలవని వారు కూడా ఎమ్మెల్యే గురించి మాట్లాడడం సిగ్గుచేటని ఇకనైనా సిగ్గు తెచ్చుకొని ప్రజల పక్షాన పోరాడాలని రెండు లక్షల ఓటర్లు ఉన్న నియోజకవర్గంలో 30000 వేల మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే పై మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఏబీ చిన్న ఏం బిజినెస్ చేస్తుండు ప్రజలకు చెప్పాలని అవసరమైతే రాకేష్ రెడ్డి పై ఏం బిజినెస్ ఉన్నాయో ప్రభుత్వం ద్వారా ఎంక్వయిరీ చేయించాలని, మారా చంద్రమోహన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ లో పట్టించుకోవడంలేదని ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయని మారా చంద్రమోహన్ రెడ్డి తన స్థాయిని మించి మాట్లాడుతున్నారని కేవలం నామినేట్ పోస్టులకు మాత్రమే కాంగ్రెస్ నాయకులు అర్హులని యామాద్రి భాస్కర్ అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టిలో పడడానికి ఆర్మూర్ నాయకులు తహతహ పాడుతున్నారని ఎంత చేసిన ఆర్మూర్ లో కాంగ్రెస్ గెలిచేది లేదు పోటీలో నిలిచేది లేదని ఇకనైనా కమిషన్లు, బెదిరింపులు బంద్ చేసి ప్రజల పక్షాన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు బొట్టు రాజు, శ్రావణ్, అరుణ్, ఈశ్వర్, శ్రీనివాస్, బిజెపి యువమోర్చా పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, పులి యుగేందర్, మామిడిపల్లి అరుణ్, జెస్సు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి

**మా అమ్మ నుండి తీసుకున్న 35 లక్షలు ఇప్పించాలి- విలేకర్ల సమావేశంలో బాధితుల వేడుకోలు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగినందుకు దాడి చేసిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ పై చర్యలు తీసుకుని, రూ...35 లక్షలు ఇప్పించాలని భాదితులు వేసుకున్నారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రఘునాధపాలెం మండలం జింకల తండా కు చెందిన బాణోత్ వాణి, బాణోత్ వెంకట్ మాట్లాడుతూ... తమ మాతృమూర్తి బాణోత్ పద్మ వద్ద ఖమ్మం గొల్లగూడెం రోడ్ లో ఉంటున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కేలోతు రమేష్ 35 లక్షలు అప్పు తీసుకున్నాడని తెలిపారు. రమేష్ సొంత తమ్ముడు కావడంతో తమ అమ్మ మధ్యవర్తిగా ఉండి కొంతమంది నుండి రమేష్ కు అప్పు ఇప్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా రమేష్ తప్పించుకుని తిరుగుతున్నాడని, డబ్బులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో గట్టిగా అడిగినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని కబురు చేయడంతో జూన్ 27న వెళ్లగా మా వద్ద ఉన్న ప్రాంసరి నోట్లు చింపేసి బెదిరించాడని, దీనిపై నిలదీయడంతో తమపై దాడి చేసారని వాణి ఆవేదన వ్యక్తం చేసారు. పురుగుల మందు తాగి చావాలంటూ డబ్బాను మా అమ్మపైకి విసిరేసి దుర్భాషలాడాడని తెలిపారు. మనస్తాపం చెందిన మా అమ్మ పద్మ పురుగు మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసామని , వారం రోజులైనా పోలీసులు పట్టించుకోవడం లేదని తెలిపారు. తమపై దాడి చేసిన




రమేష్ పై చర్యలు తీసుకుని, అప్పుగా తీసుకున్న 35 లక్షలను ఇప్పించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయండి

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ పిలుపు.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో గిరిజన దివాసీల సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని జూలై 18,19వ తేదీల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం బాణోతు రాంబాబు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమయంలో గిరిజన సమాఖ్య జిల్లా ఇన్చార్జి మహ్మద్ మౌలానా, రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ హాజరై మాట్లాడుతూ. ఆదివాసీ, గిరిజన, ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదని కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అణిచివేస్తుందని గిరిజన, ఆదివాసీల హక్కులను పరిరక్షించడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు మిగులు భూములకు పట్టాలు ఇవ్వాలని గత ప్రభుత్వ హయాంలో మంజూరైన లబ్దిదారులకు ట్రైకార్ లోన్లకు బడ్జెట్ కేటాయించి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 18 19వ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేదర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బానోతు జగ్నాధం , గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు బాణోతు భరత్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా నర్సింహా, దుంగ్రోతు శేఖర్, కంపా అమరయ్య, గుగులోతు శ్రీను , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

**కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4**
పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సీఎస్ సంజయ్ జాజు శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వ్యవసాయ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈవీసీ లో అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మండలాల వారిగా లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలను అమలుపరుస్తున్నామని చెప్పారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందిస్తామన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని



వివరించారు. స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేశామని, వైద్య శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్యక్ర మాలను విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, వ్యవసాయ అధికారి దేవకుమార్, పంచాయతీ అధికారి యాదయ్య, డి.పి ఆర్ వో రామచంద్ర రాజు,జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్, ఇంటర్ విద్యాధికారి మాధవి,జిల్లా విద్యాధికారి రాజు,డి సి హెచ్ శివదయాల్, ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6 న స్పాట్ కౌన్సిలింగ్



**నడిగూడెం, జూలై 04(మీడియా టుడే)-** సూర్యాపేట జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలుర మరియు బాలికల గురుకుల కాలేజీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో రెండు విడతలుగా జరిగిన అడ్మిషన్స్ అనంతరం మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు గాను ఈనెల 6న సూర్యాపేటలో ని ఇమాంపేట గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ డి సి ఓ. సిహెచ్. పద్మ తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తమ యొక్క రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న తర్వాత అభ్యర్థుల మెరిట్ లిస్ట్ ను తయారు చేసి మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత ప్రదర్శించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న కళాశాలలలో మిగిలి ఉన్న పరిమితమైన సీట్లకు గాను ప్రిన్సిపల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులు కౌన్సిలింగ్ కు వచ్చేటప్పుడు క్యాస్ట్ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, టెన్త్ మెమో, మీసేవ ద్వారా తీసుకున్న ఇన్కమ్ సర్టిఫికెట్లు తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కోరారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట

# తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

## అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4**
తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిపిఓ యాదయ్య,గిరిజన సంక్షేమ అధికారి నీలిమ డీఈఓ రాజు బీసీ సంక్షేమ అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలను ప్రశ్నించే జర్నలిస్టులకు బెదిరింపులు

**బెదిరింపులకు పాల్పడిన కాచిగూడ కమేల కాంట్రాక్టర్ బషీర్ హుస్సేన్ పై ఫిర్యాదు**

**కాచిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంబర్పేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి సద్దాం హుస్సేన్**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 04:**
జర్నలిస్ట్ వృత్తికి ఆటంకం కలిగించిన కాచిగూడ కమేల కాంట్రాక్టర్ బషీర్ హుస్సేన్ పై ఫిర్యాదు చేసిన అంబర్పేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి సద్దాం హుస్సేన్ , ప్రవీణ్ ముదిరాజ్.కాచిగూడ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సద్దాం చెప్పారు. ఈ సందర్భంగా సద్దాం మాట్లాడుతూ ఉదయం కమేల సమస్యలపై కమేళాకు సంబంధించిన వ్యాపారులు జర్నలిస్టులను పిలిచి తమ గోడును వినిపించారు. అదే సమయంలో కమెల కాంట్రాక్టర్ బషీర్ హుస్సేన్ నువ్వు ఎవరు వీడియోలు ఎందుకు తీస్తున్నావ్ అంటూ అడ్డుకున్నాడు అనంతరం నువ్వు ఎవరైతే నాకేంటి ఇక్కడ వీడియోలు ఫోటోలు తీయొద్దు అంటూ తీస్తే నీ అంతు చూస్తానని బెదిరించాడని తెలిపారు. అనంతరం వాట్సప్ ఫోన్ ద్వారా ఫోన్ చేసి నీ దగ్గర ఉన్న వీడియోలన్నీ డిలీట్ చెయ్ అంటూ బెదిరింపులకు పాల్పడినట్టు ఆయన తెలిపారు. డిలీట్ చెయ్యనియెడల నీ సంగతి చూస్తానంటూ బెదిరించాడని ఫిర్యాదుదారుడు సద్దాం తెలిపారు.

# అదనపు కలెక్టర్ నగేష్‌కు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4**



మెదక్ జిల్లా లో సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్వోలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో సర్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని, ప్రజలందరినీ భాగస్వాములు చేసి, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ గా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తహసిల్దార్ సింధు రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం

**ఓంకార్‌నగర్‌లో 80వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**

**వరంగల్ జిల్లా బ్యూరో జులై 04,మీడియా టుడే.**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకుని గీసుకొండ మండలం ఓంకార్‌నగర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంసీపీఐ(యూ) గీసుకొండ మండల కార్యదర్శి కనకం సంధ్య హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆధిపత్యం, వెట్టిచాకిరి, దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. నిజాం పాలన, దొరల పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన ఉద్యమం సమానత్వం, సామాజిక న్యాయం కోసం జరిగిన గొప్ప పోరాటమని పేర్కొన్నారు. ఆ పోరాటంలో తొలి అమరవీరుడిగా నిలిచిన దొడ్డి కొమరయ్య త్యాగం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్, గ్రామ కార్యదర్శి పులి సుధాకర్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెండాల లలిత, కమిటీ సభ్యులు పెండాల మల్లయ్య, కవిత, మంజుల, జగదాంబ, గౌసియా, రాజన్న, వసంత, రామతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులర్పించారు.

# మాతృమూర్తి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 04 న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని నాదర్ గుల్ డివిజన్ తోట జంగారెడ్డి గార్డెన్స్ లో జరిగిన ఈనాడు పత్రిక రిపోర్టర్ కందాడి మహిపాల్ రెడ్డి గారి మాతృమూర్తి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా జూలై 4 :**



ఆర్మూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఎస్సై యాసిర్ అరఫత్ మత్తు పదార్థాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఆర్మూర్ పట్టణంలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఎస్సై యాసరి అరాఫత్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఎస్సై యాసిర్ అరఫత్ మత్తు పదార్థాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలపై మత్తు పదార్థాలు, సీసీ కెమెరాలపై షీ టీం పై పూర్తిస్థాయిలో అనగాన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయిలో చేరి పాఠశాల పేరుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షీ టీం విగ్నేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జనంపల్లి గురుకుల పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

**-రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో**

**-ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య**

మీడియా టుడే జూలై 4:



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ప్యానల్ అడ్వకెట్లు బర్ల డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, కునూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటది, విద్యార్థులకి ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని,విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం,బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకి పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల గాని ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి వేరే బయటి ఆలోచనలు పెట్టుకోకుండా, పుస్తకాలు చదవడం మీదనే దృష్టి పెట్టాలి, చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు, సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 4



నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన బేగంపేట్ పోచవ్వ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వెంటనే స్పందించి స్థానిక నాయకుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్యామల శివరములు , గ్రామస్తులు రామచంద్ర రెడ్డి , గోపాల్ రెడ్డి , వార్డు మెంబెర్స్ బ్యాగరి రేణుక, మహిపాల్ లక్ష్మణ్ తదితరులు ఉన్నరు.

## నర్సంపేట నుంచి అరుణాచలం ప్రత్యేక యాత్ర బస్సు ప్రారంభం

**టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీ**

**జూలై 8న యాత్ర ముగింపు**



వరంగల్ జిల్లా ప్రతినిధి, జూలై 4 మీడియా టుడే.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నర్సంపేట డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక టూర్ ప్యాకేజీలో భాగంగా అరుణాచలం యాత్రకు 36 సీట్ల సూపర్ లగ్జరీ బస్సును శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రత్యేక యాత్రలో పాల్గొంటున్న భక్తులు కాణిపాకం, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, కంచి పుణ్యక్షేత్రాలను దర్శించనున్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించి, జూలై 8వ తేదీ సాయంత్రం నర్సంపేట డిపోకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం. సరస్వతి యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యాత్ర సురక్షితంగా, సుఖసంతోషాలతో పాటు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తూ విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు ఎ.పీ. కుమార్, చంద్రశేఖర్, డిపో సూపర్వైజర్లు, ఇతర ఉద్యోగులు పాల్గొని యాత్రికులకు వీడ్కోలు పలికారు.

## ఎస్ఐఆర్--2026 పనులను పరిశీలించిన డిప్యూటీ సీఈఓ

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 04)



ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ చెన్నయ్య అధికారులను ఆదేశించారు.

ఎస్ఐఆర్--2026 లో భాగంగా డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ శనివారం గద్వాల్ మున్సిపాలిటీ లోని జెమ్మిచేడు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి,క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి జాబితాలో నమోదు చేయడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీతో పాటు డిజిటైజేషన్‌ను కూడా వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు డేటా నమోదు సమయంలో అత్యంత జాగ్రత్తతో వ్యవహరించి,ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు ఇంటింటి సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించి ఏఎస్‌డీ(ఆబ్సెంట్ ,షిఫ్టెడ్ ,డెడ్) జాబితాను క్షేత్రస్థాయి ధృవీకరణ ఆధారంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు,మరణించిన వారి వివరాలను పూర్తిస్థాయి నిర్ధారణ అనంతరమే నమోదు చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న డిజిటైజేషన్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు,డేటా ఎంట్రీలో డూప్లికేట్ నమోదులు,అసంపూర్ణ వివరాలు లేదా ఇతర లోపాలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీనివాస రావు,గద్వాల తహసీల్దార్ హరి కృష్ణ,జిల్లా ఎన్నికల విభాగం అధికారులు జిల్లా ఐటీ సపోర్ట్ బృందం బూత్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టాలి

**-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాయిధరైతాంగ పోరాటానికి రక్త తర్పణం చేసి అంకురార్పణ చేసిన దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట స్ఫూర్తిగా నిలిచిపోయారని, వారి జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియడం కోసం విద్యార్థులకు పాఠ్యాంశాలుగా ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, మరియు ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ పైన దొడ్డి కొమరయ్య80 వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు తో పాటు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నాటి నైజాం పరిపాలనకు, వెట్టి చాకిరి నిర్మూలనకు, అరాచకాలు సృష్టిస్తున్న రజాకార్ల పాలనకు విసునూరు దేశముఖ్ రామచంద్ర రెడ్డి దొరల పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ఎర్ర జెండా నీడలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి దొరల గడీలను బద్దలు కొట్టే క్రమంలో తుపాకీ తూటాలకు బలి అయిన దొడ్డి కొమరయ్య ఈనాటి ప్రతి ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణను గుర్తుచేసుకున్నప్పుడల్లా మొట్టమొదట దొడ్డి కొమరయ్యను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలందరికీ ఉందని, ఈ విషయం భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి ప్రాణాలు త్యాగం చేసిన యాదవులకు జనాభా నిష్పత్తిలో రాజకీయప్రాతినిధ్యం కల్పించకపోవడం దురదృష్టకరమని, యాదవులు, కురుమలు వర్గాలు, రాజకీయాలకతీతంగా ఐక్యమైతే ఏదైనా సాధించుకోవచ్చని, మన హక్కుల్ని మనం సాధించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, కొమ్మినేపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లిఖార్జున రావు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు,శీలం పుల్లయ్య వాకదాని కోటేశ్వరరావు, పొదిలి భూపతి యాదవ్, పాటిబండ్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, బాధవత్. నాగరాజు దేరంగుల తిరపయ్య, వాకదానివల రాజు యాదవ్, జలగం శ్రీను,మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బొమ్మగాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి బ్రహ్మోత్సవాలకు కేసీఆర్‌కు ఆహ్వానం

**మాజీ ఎంపీపీ పాండుగౌడ్ -ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**

**మర్కూక్ జూలై 04(మీడియా టు డే )**

సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను గ్రామ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, నాచారం గుట్ట మాజీ చైర్మన్ హరి పంతులు, ఉమ్మడి మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకల కనకయ్య, సర్పంచ్ భవాని బాలకిషన్, ఉపసర్పంచ్ సుధాకర్, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మహేష్ , పురోహితులు సనాతన సారథి తదితరులు కేసీఆర్‌ను కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామ ప్రజల తరఫున బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ఆశీర్వదించాలని వారు కోరారు. గ్రామ ప్రతినిధుల ఆహ్వానానికి స్పందించిన కేసీఆర్ తప్పకుండా వస్తా అని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కేసీఆర్ సానుకూలంగా స్పందించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పాములపర్తి గ్రామంలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు, బ్రహ్మోత్స వాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# లక్ష్మీ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ఘనంగా ప్రారంభోత్సవం

**-శుభాకాంక్షలు తెలిపిన టీజేఏ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 4:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన యువ వ్యాపారవేత్త మద్దూరు శ్రీకాంత్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ డిజిటల్స్ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షానూర్ మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి రంగంలో అడుగుపెట్టి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తే వ్యాపార సంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. లక్ష్మీ ప్రింటింగ్ సంస్థ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన ఈ ప్రింటింగ్ షాప్ ద్వారా ఫ్లెక్సీలు, బ్యానర్లు, వివాహ పత్రికలు, విజిటింగ్ కార్డులు, డిజిటల్ ప్రింటింగ్ తదితర సేవలు అందుబాటులోకి రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్, జర్నలిస్ట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ "అడ్డా"లో భాగంగా కోదాడ పట్టణ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**కోదాడ, జూలై 04 (మీడియా టుడే)-:**

ఆపరేషన్ "అడ్డా"లో భాగంగా కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో రాత్రి 11.00 గంటల తర్వాత రోడ్లపై అనవసరంగా సంచరిస్తున్న యువకులు, గుంపులుగా చేరి కాలక్షేపం చేస్తున్న వారిని గుర్తించి, వారి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడ పట్టణ సీఐ శివ శంకర్ మాట్లాడుతూ, ప్రజలు ముఖ్యంగా యువత రాత్రి 11.00 గంటల తర్వాత సరైన కారణం లేకుండా రోడ్లపై సంచరించకుండా సహకరించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు లేదా సంరక్షకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆపరేషన్ "అడ్డా"లో భాగంగా పట్టుబడిన యువకులకు వారి తల్లిదండ్రులు/ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిం చబడింది. వారి



ప్రవర్తనలో మార్పు తీసుకురావడంతో పాటు, అవసరమైన మేరకు చట్టపరమైన తదుపరి చర్యలు కూడా తీసుకోబడతాయని కోదాడ పట్టణ పోలీసులు తెలిపారు.

# మంత్రి వివేక్ సహకారంతో జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం

**బీరంగూడ, అమీన్ పూర్ డివిజన్ అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవాలని**

**అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి విజ్ఞప్తి**



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 4 :**

అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని కాలనీలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచన మేరకు రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామిని కలిసి బీరంగూడ, అమీన్ పూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను శశిధర్ రెడ్డి వివరించి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించిన నేపథ్యంలో, మంత్రి సహకారంతో అదే వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ వినతిలో నవ్యనగర్, నర్రెగూడెం, వాణినగర్, సుల్తాన్‌పూర్, కిష్టారెడ్డిపేట, నారాయణరెడ్డి కాలనీ, సాయి కాలనీ, జయలక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సమస్యల పరిష్కారం, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన 22 ప్రధాన అభివృద్ధి పనులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ బీరంగూడ, అమీన్ పూర్ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి సహకారం అందిస్తున్నారని, అదే సహకారంతో సంబంధిత అధికారులపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తూ పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జోనల్ కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు సిద్ధం చేయించి, ప్రాధాన్యత ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నే రవీందర్, రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, మహేష్ గౌడ్, సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం లో రూ. 20 లక్షల నిధులతో పల్లె దవఖాన ప్రారంభం

**చిలుకూరు :-జూలై 4(మీడియా టుడే )**

చిలుకూరు మండలంలోని నారాయణపురం నేషనల్ హెల్త్ మిషన్ రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన పల్లె దవఖానాను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం ప్రారంభించారు, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దవాఖానాలు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు , గ్రామ అంతర్గత రోడ్ల అభివృద్ధి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మండవ జయమ్మ, వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సుభాష్ ఏ ఎన్ ఎం నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు సుశీల నాగమణి తదితరులు పాల్గొన్నారు,



## 10వ వార్డు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ సమగ్ర సవరణ

**మందమర్రి,జులై 4, మీడియా టుడే.**



పట్టణంలోని పదవ వార్డులోని 46వ బూతు ఓటర్లకు ఎస్ ఐ ఆర్. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి, గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి పిలుపు మేరకు మందమర్రి పట్టణంలో ఓటరుకు సమన్వయంగా అధికారులు ఇచ్చిన పత్రాలను ఎలా పూజించాలో వారు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్కు అర్థమయ్యేలా వివరిస్తూ పత్రాలను అందజేశారు. ఎవరైనా మిస్ అయితే ఆన్లైన్లో ఓటు హక్కు అప్లై చేసుకునే అవకాశం కూడా ఉందని దానిని పోటు రాని ప్రతి ఒక్క వ్యక్తి నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని వారు వివరించారు. జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అధికారుల వద్దకు వచ్చి వారి సలహాల మేరకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఎస్ ఐ ఆర్. సమగ్ర సర్వే పైన ఎవరు అపోహాలు పెట్టుకోవద్దని ఏమన్నా సందేహాలు ఉంటే అధికారుల వద్దకు వచ్చి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రజిని ఎండి. శమీమా లక్ష్మి అలాగే వార్డు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు,

## పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

**- 10 మంది అరెస్ట్ - పోలీస్ కమీషనర్ వెల్లడి**

**నిజామాబాదు జులై 4 (మీడియా టుడే ప్రతినిధి):**



శనివారం నాడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆదేశాల మేరకు , ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ బృందం చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా నేడు నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూత్పల్లి గ్రామం సమీపంలోని ఓ గెస్ట్ హౌస్పై విశ్వసనీయ సమాచారంతో ఆకస్మిక దాడి నిర్వహించింది. ఈ దాడిలో గెస్ట్ హౌస్లో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ : 58,490 నగదు, 10 సెల్ఫోన్లు, 5 మోటార్సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులు, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ఫోన్లు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట , జూదం , గుట్కా , మత్తు పదార్థాల విక్రయాలు , ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్కు లేదా పోలీస్ శాఖకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## చాకలి ఎస్సీ సాధన మహాసభ కరపత్రం ఆవిష్కరణ

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 4



:జులై 06 న హైదరాబాదులోని బైరమల్ గూడా కేకే గార్డెన్స్ లో జరగనున్న చాకలి ఎస్సీ సాధన సమితి 9 వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి రజక కులస్తులకు పిలుపునిచ్చారు, శనివారం భువనగిరి పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఎస్సీ సాధన సమితి 9 వ వార్షికోత్సవ మహాసభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆవిష్కరించారు,ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం రజక ఫెడరేషన్ కు రూ 9 వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రమాదాల్లో చనిపోయిన వారికి రూ 5 లక్షల బీమా అందించాలని ఆమె కోరారు భారతదేశంలో 18 రాష్ట్రాలలో మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో చాకలి కులస్తులు ఎస్సీ జాబితాలో ఉన్నారని అదేవిధంగా తెలంగాణలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య నాయకులు అమనగంటి మల్లేశం బాలరాజు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మల్లంపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన**

**ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి,ఆర్డీఓ కృష్ణవేణి**




**ములుగు జిల్లా జూలై04(మీడియా టుడే)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సంబంధిత బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు.

శనివారం మల్లంపల్లి మండల కేంద్రం లోని, గౌస్పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలను బూత్ స్థాయి అధికారుల ద్వారా బీఎల్ఓ యాప్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.

ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలీకరణను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి ఫారంలో నమోదు చేసే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితత్వంతో బీఎల్ఓ యాప్లో నమోదు చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

# ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమం

**జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**



**చిలుకూరు :-జూలై 4(మీడియా టుడే )**

చిలుకూరు మండలం నారాయపురం గ్రామంలో శనివారం వీఆూ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమం మరియు చిలుకూరు మండలంలోని 11 గ్రామాలమాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమనికి అతిథులుగా చిలుకూరు మండల ఇన్చార్జి ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగలు పాల్గొని మాట్లాడుతూమంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొనిజూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎతీజూం మండల ఉపాధ్యక్షుడు కందుకూరి శ్రీను మాదిగ, చిన్నపంగు కుటుంబరావు, గుండెపంగు రాములు, కందుకూరి భాస్కర్, బొల్లిపంగు క్రాంతి కుమార్, చిన్నపంగు నాగరాజు, కందుకూరి వెంకటయ్య, మీసాల శ్రీను బొల్లిపంగు వెంకటి, మరియు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు మొబైల్‌ను వీడి చదువుపై దృష్టి సారించాలి

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జులై 04)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం షీ టీం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ పి. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ కుమారి సునంద మరియు గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరిధర్ రెడ్డి సంయుక్తంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే షీ టీం సేవలు, భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మత్తు పదార్థాలు మరియు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరణాత్మకంగా తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ సేవలను వినియోగించుకోవాలని, ఏవైనా వేధింపులు లేదా నేరాలు ఎదురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహబూబాబాద్ షీ టీం నంబర్ 8712656935, అత్యవసర సేవల కోసం 100/112, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలని విద్యార్థినులకు తెలియజేశారు. విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, బాలుర పాఠశాల



ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అధ్యాపక బృందం, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, భరోసా సిబ్బంది జ్యోష్ణ, పార్వతి తదితరులు హాజరయ్యారు.

# నర్సింగ్ కళాశాల భవనం నిర్మాణం

**పూర్తయిన ఎందుకు ప్రారంభించడం లేదు. CPM**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 04)**

ప్రభుత్వ విద్యాసంస్థల భవనాల నిర్మాణాలు పూర్తయిన ఎందుకు ప్రారంభించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి ప్రశ్నించారు. శనివారం ప్రభుత్వ విద్యా సంస్థల సమస్యలపై అధ్యయనంలో భాగంగా జిల్లా కేంద్రంలోని నిర్మాణం పూర్తయిన నర్సింగ్ కళాశాలను, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను, బీసీ బాలికల పాఠశాల, కళాశాల గురుకులాన్ని జనరల్ వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 25 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తయిన నర్సింగ్ కళాశాలను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇంకెంత మంది విద్యార్థులు చనిపోతే కళాశాలను ప్రారంభిస్తారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులకు నాయకులకు విద్యార్థులు గుర్తొస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికీ చిన్న చిన్న మైనర్ రిపేర్లు పూర్తి చేయ లేదన్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సుమారు 100 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న మెడికల్ కళాశాల,వసతి గృహాలను, పరిపాలన భవనాన్ని పరిశీలించగా, అవి ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేసినప్పటికీ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయకపోవడం వల్ల, నిర్మాణం పూర్తయిన వాటిని ప్రారంభించకపోవడం వల్ల కళాశాలలు మంజూరు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి భవనాల నిర్మించినప్పటికీ ప్రారంభించడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. బీసీ పాఠశాల కళాశాల గురుకులానికి సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే స్థలాన్ని కేటాయి ంచి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జనరల్ వసతి గృహాలలో కిటికీలు లేకపోవడం, ఉన్న కిటికీలకు జాలీలు లేకపోవడం, బాత్రూంలకు డోర్లు లేకపోవడం లాంటి అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు తిరుమలేష్ నరేష్ ,వెంకటన్న, రాజు పాల్గొన్నారు.

## జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ -,అభివృద్ధి పనుల్లో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి**

**-రహదారుల నిర్మాణంలో నాణ్యతతో పాటు గడువుకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**-జిల్లాలో సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి**

**-జిల్లాలో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూరహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ--వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు. బోనకల్--ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు .సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను భావితరాలకు చాటి చెప్పాలి



**మీడియా టుడే మహబూబాబాద్ జిల్లా జులై 04**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను భావి తరాలకు అందించాలని విగ్రహ కమిటీ అధ్యక్షుడు కుండే కిషన్ పిలుపునిచ్చారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ హాజరయ్యారు. అనంతరం నాయకులు దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుండే కిషన్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆయన త్యాగం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని, సామాజిక న్యాయం మరియు రైతుల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత-కొమ్మాలు నాయక్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండల ఉపేందర్, మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, రిటైర్డ్ ఎంఈఓ చీర బిక్షపతి, వైస్ ఎంపీపీ అరె వీరన్న, మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్, చీరబోయిన కుమార్, చెల్పూరి వెంకన్న, గుండెబోయిన మల్లేష్ యాదవ్, నూకల ఉపేందర్, మండల శ్రీనివాస్, సురేందర్, కన్నెబోయిన వెంకన్న, మండల కొమురయ్య, మంగ చేరాలు, కుండే బీరయ్య, దూడ మల్లయ్య, మండల సుధాకర్, గ్రామ అధ్యక్షులు కర్రే యాకయ్య, కోరే కుమారస్వామి, కుండే పవన్, కాలే కుమారస్వామి, కోరే దేవేందర్, చౌట చేరాలు, మంగ కుమారస్వామి, దయ్యల అనిల్, పోతారాజు రవి కుర్మ, మంగ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పద్మశాలి కులస్థులు

## వెన్న నర్సయ్య కుటుంబానికి ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూలై04( మీడియా టుడే)**

స్థానిక పద్మశాలి కుల బాంధవులు సమాజం పట్ల తమకున్న బాధ్యతను, తోటి కుల సభ్యుని కుటుంబం పట్ల ఉన్న ఐక్యతను చాటుకున్నారు. ఇటీవల మరణించిన స్వర్గీయ వెన్న నర్సయ్య గారి దశదినకర్మ (పదో రోజు కార్యక్రమం) సందర్భంగా ఏటూరునాగారం పద్మశాలి సంఘం ప్రతినిధులు ఆయన నివాసానికి వెళ్లారు.బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ సంఘం తరపున రూ. 15,000/- (పదిహేను వేల రూపాయలు) ఆర్థిక సహాయంతో పాటు, 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టసమయంలో తోటివారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సహాయాన్ని అందించినట్లు వారు పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం ప్రతినిధులు, బాంధవులు అయిన ఇరుసవడ్ల వెంకటేశ్వర్లు, గడదాసు సునీల్ కుమార్, చిప్ప అశోక్, కందకట్ల వేణు, కందకట్ల శ్రీను, చిదురాల విజయ్ కుమార్, చామర్తి కిషోర్, గుండ్లపెల్లి నాగరాజు, వంగరి బిక్షపతి, చెన్న రాంబాబు, వలస మధు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా "పద్మశాలి కుల బాంధవుల ఐక్యత వర్ధిల్లాలి"అని వారు ఆకాంక్షించారు.

# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల తాత్కాలిక మెరిట్ జాబితాపై అభ్యంతరాలకు అవకాశం

**మీడియా టుడే( మహబూబాబాద్ జిల్లా జులై 04)**



మహబూబాబాద్ జిల్లా గూడూర్ మండల పరిధిలోని ప్రీ-ప్రైమరీ విభాగానికి మంజూరైన ఐదు పాఠశాలలలో ఇన్‌స్ట్రక్టర్లు మరియు ఇతర పోస్టుల నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను మండల విద్యాశాఖ కార్యాలయం (వీజూా కార్యాలయం)లో ప్రదర్శించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ. సుజాత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు తాత్కాలిక మెరిట్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. జాబితాలో ఏవైనా లోపాలు లేదా వివరాలలో వ్యత్యాసాలు గమనించినట్లయితే, సంబంధిత ఆధార పత్రాలతో కలిసి 06-07-2026 (సోమవారం) సాయంత్రం 5 గంటలలోపు గూడూర్ మండల విద్యాశాఖ అధికారికి లిఖితపూర్వకంగా అభ్యంతరాలు సమర్పించాలని కోరారు.గడువు అనంతరం అందిన అభ్యంతరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అందువల్ల సంబంధిత అభ్యర్థులు తప్పనిసరిగా గడువులోపు తమ అభ్యంతరాలను సమర్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అభ్యంతరాలన్నింటినీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను జిల్లా విద్యాశాఖ అధికారి విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# మద్దిమడుగు ఆంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 4):**



అచ్చంపేట నియోజకవర్గం ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో మద్దిమడుగు లో వేసిన పబ్బతి ఆంజనేయస్వామిని శనివారం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత బిజెపి నాయకుడు గువ్వల బాలరాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మద్దిమడుగు సర్పంచ్ అంజి కుటుంబాన్ని పరామర్శించి. అనంతరం పదర మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకుడు గోలి శ్రీను దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: తపస్



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 4):**

పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని. శనివారం తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ - కుబేర్ లో పేరుకుపోయిన బిల్లులకు సత్వరం నిధులు మంజూరు చేయాలని, పెన్షనర్లకు అన్ని రకాల పెండింగ్ బిల్లుల కు నిధుల మంజూరు, సిపిఎస్ రద్దు, కేజీబీవీ,మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం తోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు సత్వరమే గ్రాంట్ల మంజూరు వంటి సమస్యల పరిష్కారం కోరుతూతపస్ అచ్చంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ , రాష్ట్ర బాధ్యులు అరవింద్ రావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ , శివ జిల్లా బాధ్యులు రాంగోపాల్ గౌడ్, రమేష్, శివ ప్రసాద్, నాయకులు రమేష్ రాథోడ్, సతీష్ కుమార్, రామారావు,భద్రు,సాధన, నిర్మల,కవిత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అరెస్టును ఖండిస్తూన్నా .కోలన్ శంకర్ రెడ్డి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 4 న్యూస్,**



బిజెపి రాష్ట్ర నేత, బంగ్లాదేశ్ బర్మా దేశం నుండి అక్రమంగా తెలంగాణలోని గ్రేటర్ హైదరాబాద్‌లో వేలాదిగా తిష్ట వేసిన రోహింగ్యాలను తక్షణమే తిరిగి వెనక్కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పర్యాయాలు బీజేపీ సమిష్టిగా అందరం కలిసి ఉద్యమాలు చేస్తే, ఈనాడు పంపకుండా ఎంఐఎం పార్టీ, ఎంబిటీ పార్టీ మతశక్తులు బీజేపీ వారిని రెచ్చగొట్టి సవాలు విసురుతా ఉంటే, సవాలు స్వీకరించి వెళ్తే శ్రీ అందెల శ్రీరాములు యాదవ్, శ్రీ నిరంజన్ యాదవ్, ఇతర కార్యకర్తలను అరెస్ట్ చేయడం పోలీసులు అతిఉత్సాహం తో మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలుపుతూ, బీజేపీ నాయకుల అరెస్టను ఖండిస్తున్నాము అన్నారు ఈ యొక్క సందర్భంగా ఎంఐఎం, ఎంబీటీ , ఇతర మత శక్తులు రెచ్చ గొట్టడం మంచిది కాదని చెప్పి, అన్నారు. అదే విధంగా ఎంఐఎం పార్టీ, ఎంబిటీ పార్టీలు మద్దతును రెచ్చగొడితే చూస్తూ ఊరుకోలేమనీ హెచ్చరించారు కోలన్ శంకర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కన్వీనర్, కోపరేటివ్ సెల్ తెలంగాణ

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

## కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**ములుగు జిల్లా జూలై04(మీడియా టుడే)**

పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.శనివారం, హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి సీఎస్ సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు.యూరియా, డిఎపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు.ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షిస్తూ, దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతంతో మొదటి స్థానంలో ఉందన్నారు.వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ అప్పలనాయుడు, మిషన్ భగీరథ డి ఈ సునీత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.4 లక్షల ఫీజు డిమాండ్ చేసిన కాలేజీ

## రూపాయి లేకుండా సర్టిఫికెట్లు ఇప్పించిన బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న

**ములుగు జిల్లా జూలై 04(మీడియా టుడే)**

పై చదువులు కొనసాగించాలనే ఆశతో ఉన్న ఓ పేద విద్యార్థినికి బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న అండగా నిలిచారు. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం డిమాండ్ చేసిన రూ.4 లక్షల ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా, విద్యార్థినికి ఉచితంగా సర్టిఫికెట్లు ఇప్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం (జులై 4, 2026) కాలేజీ నుండి సర్టిఫికెట్లు అందుకున్న సదరు విద్యార్థిని ములుగు చేరుకుంది.రెండేళ్లుగా తిప్పించుకున్న యాజమాన్యం:వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన కొండగోర్ల రవలి అనే విద్యార్థిని ఖమ్మం జిల్లాలోని ఓ ప్రైవేట్ కాలేజీలో చదువు పూర్తి చేసింది. తదుపరి పై చదువుల కోసం తన ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కాలేజీ యాజమాన్యాన్ని కోరగా, రూ.4 లక్షల బకాయి ఫీజు చెల్లిస్తేనే ఇస్తామని వారు మొండికేసారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని, అంత డబ్బు చెల్లించలేమని రవలి కుటుంబ సభ్యులు గత రెండేళ్లుగా కాలేజీ చుట్టూ తిరిగినా యాజమాన్యం కనికరించలేదు .జంపన్న చొరవతో సమస్యకు పరిష్కారం:చివరకు దిక్కుతోచని స్థితిలో విద్యార్థిని రవలి ములుగులోని బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న కార్యాలయాన్ని ఆశ్రయించి తన ఆవేదనను తెలియజేసింది. విద్యార్థిని సమస్యపై జంపన్న తక్షణమే స్పందించారు. ఖమ్మంలోని కాలేజీ యాజమాన్యంతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడటమే కాకుండా, ములుగు నుండి తన ప్రతినిధులను ప్రత్యేకంగా అక్కడికి పంపించారు. ఖమ్మంలోని తన మిత్రుల సహకారంతో కాలేజీ యాజమాన్యంతో సుదీర్ఘంగా చర్చలు జరిపించారు. రాజకీయ ఒత్తిడి, మానవీయ కోణంలో జరిపిన ఈ సంప్రదింపులు సఫలీకృతమవడంతో, విద్యార్థిని ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండానే సర్టిఫికెట్లు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది .జీవితాంతం రుణపడి ఉంటా: విద్యార్థిని రవలిసర్టిఫికెట్లు చేతికి అందడంతో విద్యార్థిని రవలి ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఈ రోజుల్లో స్వార్థం లేకుండా ప్రజల కోసం పనిచేసే నాయకులు చాలా అరుదు. నా చదువు ఆగిపోయే పరిస్థితిలో, నా సమస్యను తమ కుటుంబ సమస్యగా భావించి వెంటనే స్పందించిన భూక్య జంపన్న గారికి జీవితాంతం రుణపడి ఉంటాను" అని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది



# పిల్లల రక్షణ -- పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 04)**

ఐజ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల (ZPHS Girls School) లో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం పిల్లల రక్షణ, పోక్సో చట్టం (రాజూూాావ్, 2012) మరియు బాలల హక్కులు అనే అంశాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజేందర్ మాట్లాడుతూ, ప్రతి బాలిక తన హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.పోక్సో చట్టం--2012 ప్రకారం పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన శిక్షలు విధించబడతాయని వివరించారు. అలాగే విద్యార్థినులకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ వ్యక్తిగత భద్రత మరియు స్వీయ రక్షణపై అవగాహన కల్పించారు.జాతీయ న్యాయ సేవా సంస్థ (చీూాూా) చేపట్టిన బాలల రక్షణ కార్యక్రమాల గురించి వివరిస్తూ, బాధిత పిల్లలకు ఉచిత న్యాయ సహాయం, కౌన్సెలింగ్ అవసరమైన పునరావాస సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక సమస్యలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్,112 అత్యవసర సేవలతో పాటు ఉచిత న్యాయ సహాయం కోసం 15100 హెల్ప్‌లైన్ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, డి.లక్ష్మన్న స్వామి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేబీకళ,భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఐజూా) నరసింహ,పారా లీగల్ వాలంటీర్ వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి

**మంథని జూలై 04 (మీడియా టుడే):**

భారతీయ సంస్కృతిని ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తాత్వికుడు యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన స్వామి వివేకానంద వర్ధంతిని శనివారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో నాయకులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సబ్బాని సంతోషి , పెద్దపెల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ యువత ఈ దేశానికి ఆయుపట్టు అని యువత సింహం లాగా బ్రతకాలని ఈ దేశం ప్రపంచానికి గురు స్థానంలో ఉండాలంటే దేశ యువత అన్ని రంగాల్లో నైపుణ్యత సాధించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కానీ గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల,వైఫల్యాల వల్ల యువత మద్యానికి, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి చెడుదారులు అనుసరించడం చాలా బాధాకరంగా ఉందని ఇప్పటికైనా యువతలో చైతన్యం కలిగి స్వామి వివేకానంద జీవిత చరిత్ర చదివి వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. "బలమే జీవితం .. బలహీనతే మరణం " అనే వివేకానంద స్ఫూర్తిదాయక సూక్తులను గుర్తు చేసుకుంటూ యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. గోదావరి నది నీటిని త్రాగుతూ పునీతులైన, మేధావులైన మంథని యువత మాతృభూమి అభివృద్ధిలో కంకణబద్ధులై కొత్త ఆలోచనలకు శ్రీకారం చుడుతూ దేశంలోని అన్ని రంగాలను ఈ ప్రాంతానికి పరిచయం చేస్తూ తెలంగాణకే ఆదర్శంగా మంథని ఉండేలా చేయాలని కోరారు. పట్టభద్రులైన యువతకు చదువుకు తగ్గ ఉద్యోగాలు కల్పన చేయడం ప్రభుత్వాల కనీస ధర్మం అని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ప్రభుత్వం చొరవ తీసుకొని మద్యం రహిత, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నారమల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పార్వతి విష్ణు, ఒడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



**నిజామాబాదు జులై 4 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కే.కే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహ భవన సముదాయం, కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంత్రితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గిరిజన తండాలు, గ్రామాలలో అభివృద్ధి పనులలో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో గిరిజన తండాలు, ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రికి ఘన స్వాగతం పలికి, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినులతో కలిసి సంప్రదాయ గిరిజన నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగ రావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తిర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, జూలై 5, 2026

## పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం ఆవక తవకలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు

### జిల్లా పౌరసరఫలాధికారి నిత్యానంద్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 4**
అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్, వారి సిబ్బంది మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్-2, హైదరాబాద్ అధికారులతో కలిసి మెదక్ పట్టణంలోని ఎన్. నర్సమ్మ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784018 లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారని నిద్యానంద్ తెలిపారుతనిఖీలలో షాపులో 12.42 క్వింటాళ్ల సన్న బియ్యం మరియు 61.28 క్వింటాళ్ల దొడ్డు బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు.ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై అత్యావశ్యక వస్తువుల చట్టం, 1955 ప్రకారం సెక్షన్ 6-ఎ కింద కేసు నమోదు చేయడం జరిగింది.రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, తదుపరి జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) వారి ఆదేశాలు వెలువడే వరకు దుర్గాప్రసాద్ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784002 కు సదరు షాపు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి మాట్లాడుతూ, మెదక్ జిల్లాలోని ఏ ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ అయినా పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం లేదా దుర్వినియోగం చేసినట్లు గుర్తిస్తే, వారిపై కూడా సెక్షన్ 6-ఎ కింద కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. 0

## జిల్లాలో 354 అన్‌క్లెయిమ్డ్ వాహనాలకు వేలం

### యాజమాన్య క్లెయిమ్‌లకు ఆరు నెలల గడువు :ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో, జూలై4.**
సంగారెడ్డి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో స్వాధీనం చేసుకుని యాజమానులను గుర్తించలేని 354 అబాండన్డ్, అన్‌క్లెయిమ్డ్ వాహనాల బహిరంగ వేలం ప్రక్రియకు జిల్లా పోలీసులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.పోలీస్ చట్టం--1861లోని సెక్షన్ 25 ప్రకారం కేసులు నమోదు చేసి, ఆయా వాహనాల యజమానులను గుర్తించేందుకు అన్ని చర్యలు చేపట్టినప్పటికీ వివరాలు లభించలేదన్నారు. ప్రస్తుతం జిల్లాలో 354 వాహనాలు యాజమాన్యం నిర్ధారణ కాకుండా ఉన్నాయని తెలిపారు.పోలీస్ చట్టంలోని సెక్షన్ 25, 26, 27 నిబంధనల మేరకు ఈ వాహనాలను బహిరంగ వేలం ద్వారా డిస్పోజల్ చేయనున్నట్లు వెల్లడించారు. వాహనాల వివరాలను జిల్లా పోలీస్ అధికారిక ఫేస్‌బుక్ పేజీ, ట్విట్టర్ ఖాతా ఏ్రాలూాచీ+ూా=జుఇణ్‌తో పాటు సంబంధిత పోలీస్ స్టేషన్‌లు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.వాహనాలపై ఎవరైనా అభ్యంతరాలు ఉన్నా లేదా యాజమాన్య హక్కులు ఉన్నవారు నోటిఫికేషన్ తేదీ నుంచి ఆరు నెలలలోపు సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసి క్లెయిమ్ చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులో ఎలాంటి క్లెయిమ్‌లు అందకపోతే నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు అదనపు ఎస్పీ కార్యాలయం లేదా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి (ఏఆర్ హెడ్‌క్వార్టర్స్--సంగారెడ్డి), సెల్ నంబర్ 8712656743ను సంప్రదించాలని సూచించారు.

## ఎర్రుపాలెం రైల్వే నిలయంలో శాతవాహన నిరంతరం నిలపాలి



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతముల ప్రయాణికులకు అనువైన ఎర్రుపాలెం రైల్వే నిలయం అందరికీ అందుబాటులో ఉన్నటువంటి సౌకర్యంవంతమైన రైల్వే నిలయం లో శాతవాహన ఎక్స్ప్రెస్ రైలును తాత్కాలికంగా కాకుండా నిరంతరంగా కొనసాగించే విధంగా సంబంధిత రైల్వే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆ దిశగా కృషి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇటీవల జమలాపురం దేవస్థానం మహా కుంభాభిషేకం సందర్భంగా మూడు రోజులపాటు శాతవాహనను తాత్కాలిక నిలుపుదల చేయడంతో తొలి అడుగు పడిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే రవాణా దూరప్రాంతాల ప్రయాణికులకు ఎలాంటి వ్యయ ప్రయాసలు లేకుండా సుఖంగా, సౌకర్యంవంతమైన ప్రయాణం, సమయాభావం కూడా ఆదావుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వరంగల్ డిస్ట్రిక్ట్ బిజెపి ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి దీనిపై స్పందిస్తూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి ప్రజల సాధక బాధలను వివరించి శాతవాహన రైలు ఎర్రుపాలెంలో ఆపేందుకు కృషి చేయాలని ఒప్పించి లెటర్ అందజేశారు. ఎర్రుపాలెం స్థానిక బిజెపి నాయకులు శనివారం రైల్వే నిలయం స్టేషన్ మాస్టర్ ని కలిసి శాతవాహన నిలుపుదల వల్ల ఆదాయ లాభాపేక్షలు ఎలాఉందో తెలుసుకున్నారు. మన స్టేషన్ గురించి కిషన్ రెడ్డికి లెటర్ అందజేసిన కొండపల్లి శ్రీధర్ రెడ్డికి మండలం తరపున బిజెపి నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నూతక్కి నరసింహ రావు,పింగళి శ్రీనివాసరావు, దేవరకొండ కోటేశ్వరరావు, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతుల ప్రారంభం

**- అన్న-అక్క మెంటర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ డిగ్రీ కళాశాల విద్యార్థుల సేవలు**

**- నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు శిక్షణ**




**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్న-అక్క మెంటర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ లెర్నింగ్, డిజిటల్ అక్షరాస్యతపై ప్రత్యేక తరగతులను ప్రారంభించారు.జడ్పీహెచ్‌ఎస్ జామీల్‌పేట్, జడ్పీహెచ్‌ఎస్ ఘట్‌కేసర్, ఎంపీయూపీఎస్ నారపల్లి, జడ్పీహెచ్‌ఎస్ మన్సూరాబాద్ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏఐ, డిజిటల్ టూల్స్ వినియోగం, సురక్షిత ఇంటర్నెట్, డిజిటల్ లిటరసీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాక్టికల్ ఆధారిత శిక్షణ అందించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఏఐ, డిజిటల్ నైపుణ్యాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్ విద్య, ఉపాధి అవకాశాలకు సిద్ధమవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల నోడల్ అధ్యాపకులు డా. చి. సత్యనారాయణ, డా. యమున, డా. వి. శ్రీనివాస్ రావు పాల్గొని తరగతుల ప్రారంభాన్ని పర్యవేక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్యక్రమానికి సహకారం అందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### సంగారెడ్డిలో కాంగ్రెస్ నేతల సంబురాలు




**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే, బ్యూరో.జూలై 4.**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయడంతో రైతాంగంలో ఆనందం వెల్లివిరిసిందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఐబీ ఆవరణలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో రైతులకు వ్యవసాయ పనుల నిర్వహణలో ఊరట లభించిందని పేర్కొన్నారు. రైతాంగానికి అండగా నిలిచేలా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రైతు అనుకూల నిర్ణయాలతో వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహం నెలకొంటోందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రుప్ప రఘుగౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మొగులయ్య, శ్రీహరి, వంశీ, అడ్డు, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనంగా జన్మదిన వేడుకలు

**జనగామ జిల్లా కొడకండ్ల, మీడియాటుడే జూలై 04:**
రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి ప్రదాత, పాలకుర్తి ప్రజల ఆత్మీయ నాయకుడు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (దయాన్న) జన్మదిన వేడుకలను మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ మరియు పేరం రాము ఆధ్వర్యంలో కొడకండ్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దయాన్న ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మానవతా సేవను చాటిచెప్పారు,కొడకండ్ల బస్టాండ్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “సార్” అని పిలిస్తే అర్ధరాత్రి అయినా స్పందించే నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు ని కొనియాడారు. పదవి అంటే ప్రజాసేవ అని తన పనితీరుతో నిరూపించిన నాయకుడని, పాలకుర్తి నియోజకవర్గంలో రహదారులు, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పల్లె ప్రగతి వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో చెరగని ముద్ర వేశారని తెలిపారు. కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి సేవా తత్వాన్ని చాటుకున్న మహోన్నత వ్యక్తి దయాన్న ని పేర్కొన్నారు.కార్యకర్తల కష్టాన్ని తన కష్టంగా భావించి అండగా నిలిచే నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు నని, కేసీఆర్ నమ్మిన సహచరుడిగా, బీఆర్ఎస్ పార్టీకి బలమైన స్తంభంగా నిలిచిన దయాన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజాసేవ కొనసాగించాలని



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దయాన్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ‘క్యాన్సర్ కేర్’ అవగాహన కార్యక్రమం




**జగిత్యాల మీడియా టుడే- జూలై 4**
జగిత్యాల పట్టణంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ కేర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కంపెనీ క్లస్టర్ హెడ్ ప్రసాద్ రెడ్డి సలహా,సూచనల మేరకు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉద్యోగులు లెంకల శ్రీకాంత్,ఆవునూరి మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ ఆవునూరి మహేష్, శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల క్యాన్సర్ మహమ్మారి బారిన పడే వారి సంఖ్య పెరుగుతోందని,ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.క్యాన్సర్ రావడం వల్ల రోగితో పాటు ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని, అందుకే దీనిని సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.క్యాన్సర్ బారిన పడిన వారు సరైన వైద్యం తీసుకుంటూ,మంచి పోషకాహారం తినాలని,ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యపానాన్ని పూర్తిగా మానేయాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ వల్ల వచ్చే ఆర్థిక నష్టాల నుండి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ‘సంపూర్ణ క్యాన్సర్ కేర్ సురక్ష’ అనే అద్భుతమైన పాలసీని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు. కంపెనీలో ఇలాంటి మరెన్నో మంచి పాలసీలు అందుబాటులో ఉన్నాయని,వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన పలువురు లీడర్లు,అడ్వైజర్లు,సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### రామేశ్వరం బండ తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

# ఐలాపురం నాగరాజు సొంత నిధులతో వాటర్ ట్యాంక్ తో నీటి సరఫరా




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 4 :**
ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరం బండ తొమ్మిదవ వార్డులో గత పది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9వ వార్డులో నీటి సరఫరా నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకున్న రామేశ్వరం బండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలపురం నాగరాజు వెంటనే సొంత నిధులు వెచ్చించి ట్యాంకులతో నీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఐలాపురం నాగరాజు మాట్లాడుతూ పది రోజులుగా తొమ్మిదో వార్డులో నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు కాలనీ వాసులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టనట్టు ఉండటం బాధాకరమన్నారు. ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం చూపకపోవడం దారుణమన్నారు. రామేశ్వరం బండ కాంగ్రెస్ నాయకులు నిత్యం ప్రజలతో ఉంటూ, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం సొంత నిధులు సైతం వెచ్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి కోసం అనేక నిధులు వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వ నిధులు సక్రమంగా వాడి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన బిఆర్ఎస్ రామేశ్వరం బండ ప్రజాప్రతినిధులు ముద్దు నిద్ర వీడి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా 9వ వార్డులో నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# ప్రజా వీరుడు - తెలంగాణ బందూక్ పండుగ సాయన్న జయంతి

### (ఆగస్టు 08) సందర్భంగా - “పండుగ సాయన్న సేవా పురస్కారాలు -- 2026”




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 04:**
ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజా వీరుడు -- తెలంగాణ బందూక్ పండుగ సాయన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన జయంతి (ఆగస్టు 08) సందర్భంగా పండుగ సాయన్న సేవా ట్రస్టు ఆధ్వర్యంలో “పండుగ సాయన్న సేవా పురస్కారాలు -- 2026” ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సేవ, విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక రంగం, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ తదితర రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సేవామూర్తులను గుర్తించి, వారి సేవలను గౌరవించడం ఈ పురస్కారాల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, సేవా సంస్థలు, ఉపాధ్యాయులు, వైద్యులు, కళాకారులు, క్రీడాకారులు, పర్యావరణ కార్యకర్తలు మరియు ఇతర రంగాల్లో విశేష కృషి చేసిన వారిని ఈ పురస్కారాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.“సేవే లక్ష్యం... సమాజమే ధ్యేయం...” అనే నినాదంతో, పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు చేర్చడం, సేవా భావాన్ని ప్రోత్సహించడం, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ట్రస్టు వెల్లడించింది.అర్హులైన వ్యక్తుల వివరాలను లేదా నామినేషన్లను పంపించాలని కోరుతూ, ఆసక్తి గల వారు క్రింది నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:?? 9963240519?? ౦91 80081 29303?? ౦91 85002 58662పండుగ సాయన్న సేవా ట్రస్టు“సేవను గౌరవిద్దాం... సేవామూర్తులను సత్కరిద్దాం... పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందిద్దాం.”

మీడియా టుడే
ఆదివారం, జూలై 5, 2026

# అడ్లూరిని ఓర్వలేకనే ఆరోపణలు

**మంత్రుల సవాల్‌కు తోకముడిచిన బీఆర్ఎస్ నేతలు**

**నిరాధార ఆరోపణలు చేయవద్దు**

**మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ**



**జగిత్యాల మీడియా టుడే జూలై 4**
ఎస్సీ గురుకులాల టెండర్లలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్య ప్రచారమేనని, సామాన్యుడిగా ఉన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకే ఈ విష ప్రచారానికి పాల్పడుతున్నారని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆరోపించారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ గురుకులాల టెండర్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని సంబంధిత మంత్రులు ఆధారాలతో సహా మీడియా ముందు వివరించారని తెలిపారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార ఆరోపణలు చేస్తూ విష ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విసిరిన సవాల్‌ను స్వీకరించాలని వారు డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అందుకే దళిత సమాజం ఆ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతంలో భాగంగా వివిధ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గానికి మంతెన స్వామి, శ్రీనివాస్, ధర్మపురి నియోజకవర్గానికి కోలగాని గంగాచారి, వడ్లూరి హనుమాండ్లు, కోరుట్ల నియోజకవర్గానికి అంజన్న, ర్సయ్యలను ఇన్‌చార్జ్‌లుగా నియమించినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన ఇన్‌చార్జ్‌లు తమ పరిధిలోని మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి సంఘంను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని వారు కోరారు.. ఈ సమావేశంలో , బేడ బుడగ జంగాల మహిళా అధ్యక్షురాలు మోతే సుజాత, ఎం.హెచ్.డీజే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మంతెన స్వామి, మాల నాయకులు కోలగాని గంగాచారి, హనుమాండ్లు, కోలగాని రాజు, కలమడుగు భూమన్న, రామగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకుల ఘన నివాళులు

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లానాయకులు. జమ్మి చెడు కార్తీక్**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 04)**
న్యూడెమోక్రసీ పార్టీ కామ్రేడ్ అరుణోదయ నాగన్న వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించి ఆయన జీవితం, ప్రజా ఉద్యమాలకు చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ అరుణోదయ నాగన్న తన జీవితమంతా పేదలు, రైతులు, కూలీలు, విద్యార్థులు,యువజనుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప విప్లవ నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం, కార్మికులపై జరుగుతున్న దాడులు వంటి సమస్యలపై ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, కామ్రేడ్ నాగన్న ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడాలని, యువత విప్లవ భావజాలాన్ని అలవరచుకొని సమాజ మార్పు కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి దానయ్య, డాక్టర్ ప్రేమ్ కుమార్, అభిషేక్, సుధాకర్ జయరాజ్ ,ప్రవీణ్ ,అభిషేక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 5 వేల పోలీస్ పోస్టులతో నిరుద్యోగులను మోసం చేయొద్దు: ఏఐవైఎఫ్

**- 20 వేల పోలీస్ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి**

**- జీవో నెం. 46 రద్దు చేసి, అరెస్టు చేసిన అభ్యర్థులను విడుదల చేయాలి**




**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
రాష్ట్రంలో పోలీస్ శాఖలో సుమారు 20 వేల ఖాళీలు ఉన్నప్పటికీ కేవలం 5 వేల పోస్టుల భర్తీకి మాత్రమే ప్రభుత్వం అనుమతి ఇవ్వడం నిరుద్యోగ యువతను మోసం చేయడమేనని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. జీవో నెం. 46ను రద్దు చేసి, కనీసం 20 వేల పోలీస్ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ అభ్యర్థుల నిరసన సందర్భంగా జరిగిన అరెస్టులను ఖండించిన ఆయన, నాగోల్ పోలీస్ స్టేషన్‌లో అభ్యర్థులను పరామర్శించి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రంలో చట్టవ్యవస్థను బలోపేతం చేయాలంటే ఖాళీలన్నింటినీ భర్తీ చేయడం అవసరమని అన్నారు. డీజీపీ సి.వి. ఆనంద్ వెల్లడించినట్లుగా పోలీస్ శాఖలో సుమారు 19 వేల ఖాళీలు ఉన్నాయని గుర్తు చేస్తూ, ఆ మేరకు 19 నుంచి 20 వేల పోస్టులకు రీ-నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయాన్ని పునఃసమీక్షించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, ప్రొఫెసర్ ప్రసన్న కృష్ణ, కిరణ్, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నవీన్, ఇంద్ర, ఆకాష్, శంకర్, కుమార్, శంబు, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ యువతకు దిక్సూచి స్వామి వివేకానందుడు

**ప్రపంచ యోగి స్వామి వివేకానందుడు.**

**స్వామి వివేకానందుని 114 వ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంలో కొన్ని ముఖ్యమైన విశేషాలు..**





**తొర్రూర్,జులై 4(మీడియా టుడే)**
భారతదేశంలో యువతలో ఆధ్యాత్మిక శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపిన ఆధ్యాత్మికవేత్తలలో ముఖ్యులు స్వామి వివేకానంద,ఇనుప కండలు క్కునరాలు,వజ్ర సంకల్పం కలిగిన యువత ఈ దేశానికి అవసరం అని యువతను ఉత్తేజపరిచిన మహనీయుడు స్వామి వివేకానంద,మరొక సందర్భంలో "లెండి మేల్కొనండి ,గమ్యం చేరే వరకు విశ్రమించొద్దు" అని యువతను లేపిన ఆదర్శమూర్తి,మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను భారతదేశమంతటా,దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా నలుమూలలా భారతదేశ ఖ్యాతిని , సనాతన సాంప్రదాయాన్ని అందరికీ ఆమోదయోగ్యంగా బోధించిన గొప్ప ఆధ్యాత్మికవేత్త,భారతదేశానికే కాదు, ప్రపంచ ఉషోదయానికి ఉదయించిన భాస్కరుడు మన స్వామి వివేకానంద జీవితాన్ని అర్థం చేసుకొని జీవిత గాథను చదివి అర్థం చేసుకోవాల్సిన అవసరం నేటి యువతరానికి ఎంతైనా ఉంది. యువత కులం, మతం మత్తులో ఉన్నంతకాలం దేశం ఎన్నటికీ అభివృద్ధి చెందని నొక్కి వక్కాణించినా దార్శనికుడు స్వామి వివేకానంద. స్వర్గంలో జీవించే ఒక ఋషి మానవ రూపంలో భూమి మీదకు ఏతెంచి శ్రీరామకృష్ణ పరమహంస సారధ్యంలో హిందుత్వాన్ని కాపాడినాడు, యువత ఎప్పుడైనా మందలో ఒకడిగా కాదు వందలో ఒకటిగా ఉండాలని ఉత్తేజపరిచిన మహనీయుడు. స్వామి వివేకానంద 1863 జనవరి 12న కలకత్తాలో బెంగాలీ కుటుంబం లో విశ్వనాథ దత్త భువనేశ్వరి దంపతులకు జన్మించాడు తండ్రి న్యాయవాది పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది. అనే నానుడి ని పరిగణలోకి తీసుకుంటే స్వామి వివేకానందుడు పుట్టినప్పటినుంచి తేజోవంతమైన ముఖ కవలికలు కనబరిచేవాడు స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్త,తండ్రి విశ్వనాథ దత్త విశాల దృక్పథం ముందుచూపు ఆదర్శం నరేంద్రుని ముందుకు నడిపించగా తల్లి భువనేశ్వరి దేవి భక్తిశ్రద్ధలు, సంస్కారము తను చెప్పే ఆధ్యాత్మిక పురాణ గాథలు నరేంద్రునిలో భక్తిపారవశాన్ని పెంచాయి. చిన్నప్పటి నుంచే ప్రతి విషయాన్ని సూక్ష్మంగా ఆలోచించేవారు. పరిశీలన శక్తి చాలా ఎక్కువ,ఏ విషయాన్నయినాతార్కిక కోణంలో ఆలోచించేవాడు, ఆధ్యాత్మిక భావన ఎక్కువగా ఉండటం వల్ల నిజానికి దేవుడు ఉన్నాడా లేడా అనేటువంటి సంశయము ఎక్కువగా ఉండేది,తన తల్లి భువనేశ్వరి దేవి మొదటి గురువు. పాఠశాలకు తాను గుర్రపు బగ్గిలో వెళ్లి చదువుకునేవాడు. ఆ సందర్భంలో ఒకరోజు పాఠశాలలో గురువుగారు పిల్లలు ఏమవుతారు అని ఒక్కొక్కరిని ప్రశ్నిస్తూ ఉంటే నరేంద్రుడు మాత్రం నేను గుర్రపు బగ్గిని నడిపించే వాడిని అవుతాను అంటాడు. అప్పుడు పిల్లలందరూ హేళనగా నవ్వుతారు. ఇంటికి వచ్చి తన తల్లితో ఈ విషయం చెప్పి బాధపడుతూ ఉంటే అప్పుడు తల్లి ఓదారుస్తూ భువనేశ్వరి దేవి నరేంద్రుని రూమ్ లోకి తీసుకెళ్లి అక్కడ శ్రీకృష్ణ పరమాత్ముని చూపెట్టి ఇలా నువ్వు ప్రపంచాన్ని నడిపించే గుర్రపు బగ్గి వాడివి కావాలని ప్రేరణను కలిగిస్తుంది. ఇది తల్లి యొక్క అసలైన ధర్మం ఇలా తన తల్లి ద్వారా ఈ ప్రపంచంలో ఉన్న సమాజాన్ని నడిపించాలని బీజం నరేంద్రుని మనసులో పడుతుంది. తన 8 వ ఏట ఈశ్వరచంద్ర విద్యాసాగర్ పాఠశాలలో చేరాడు అల్లరి చేస్తూ ఉండేవాడు కానీ విజ్ఞానంలో మేటి అనిపించుకునే వాడు అలవోకగా అన్ని పుస్తకాలను చదివేవాడు అన్ని రకాల మత గ్రంథాలను వేదాలను ఉపనిషత్తులను పూర్తిగా చదివేశాడు. గురువులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పి విస్మయం కలిగించేవాడు నీకు ఇది ఎలా సాధ్యమవుతుంది అని అడిగితే తాను పేరా మొత్తం చదవను మొదటి వాక్యము చివరి వాక్యం చదివితే మొత్తం చెప్పగలుగుతాను అని చెప్పి ఆశ్చర్యపరిచేవాడు .నరేంద్రుని విద్యాభ్యాసం స్కాటిష్ చర్చి కాలేజి లో సాగింది, భగవంతుడు ఉన్నాడా ఉంటే ఆయనని చూడాలని ఆరాటం ఎక్కువగా ఉండేది,ఆయనకి సంగీతం తత్వశాస్త్రం వ్యాయామం ఒకటేమిటి అన్ని రంగాలలో మక్కువ ఎక్కువ ప్రతి దాంట్లో కూడా ముందుండేవారు , యువకుడిగా ఉన్నప్పుడేదేవుణ్ణి చూసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా అని ఎంతో మందిని కలిసినప్పుడు అడిగినా ఎక్కడినుంచి కూడా సరైన సమాధానం రాలేదు ఒకవేళ ఎవరైనా ఉంటే ఉంటే ఆయన ద్వారా భగవంతుణ్ణి చూడాలనుకున్నాడు. ఒక సందర్భంలో ప్రిన్సిపాల్ పారవశ్యం అనే పదం గురించి అవగాహన కల్పించాలి అనుకున్నాడు. కానీ సరిగా చెప్పలేకపోయాడు అప్పుడు నరేంద్రుడు ప్రిన్సిపల్ గారిని వివరణ అడగగా నువ్వు దక్షిణేశ్వరం వెళ్తే నీకు రామకృష్ణ పరమహంస దీనికి సమాధానం ఇస్తాడు అన్నాడు. అప్పుడు ఆలస్యం చేయకుండా దక్షిణేశ్వరం వెళ్లి రామకృష్ణ పరమహంస గుడిలో తలుపులు పెట్టి పూజ చేస్తూ ఉంటే తలుపు కొట్టి స్వామి అని పిలవగా రామకృష్ణ పరమహంస ఎవరూ అని అడుగుతాడు,అప్పుడు నరేంద్రుడు అది తెలుసుకుందామనే వచ్చాను స్వామి అంటాడు .ఆశ్చర్యంతో రామకృష్ణ పరమహంస వచ్చావా నరేంద్రనాథ్ దత్త ...రా... నీ కోసమే ఎదురు చూస్తున్నాను అంటాడు. అప్పుడు నరేంద్రుడు నా పేరు ఎలా తెలుసు అనుకొని ఆశ్చర్యంగా మీరు దేవుని చూశారా అని అడుగుతాడు,రామకృష్ణ పరమహంస నిన్ను చూసినంత ప్రత్యక్షంగా చూసాను నీతో మాట్లాడినంత ప్రత్యక్షంగా మాట్లాడాను అంటాడు. నరేంద్రుడు ఏ విషయాన్ని కూడా తను ప్రత్యక్ష అనుభవం ఉందనిదే నమ్మేవాడు కాదు నాకు భగవంతుణ్ణి చూపించు అని రామకృష్ణ పరమహంసను అడగగా అప్పుడు రామకృష్ణ పరమహంస తన కాలును నరేంద్రుని ఒళ్లో పెడతాడు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి భిన్నమైన ఆలోచన లోకి వెళ్లి ,వేరే ప్రపంచంలో కి పోతాడు వెంటనే నరేంద్రుడు స్వామి ఇంకా మా నాన్న బతికే ఉన్నారు. నాకు ఏదో అయిపోతుంది అని దగ్గరగా అరుస్తాడు రామకృష్ణ పరమహంస ఈరోజుకి ఇది చాలు రా అని ఆపేస్తాడు. అనంతరం నరేంద్రుడు రామకృష్ణ పరమహంస శిష్యుడుగా మారి ఆయన దగ్గర ఆత్మజ్ఞానాన్ని పొందుతాడు. సన్యాసం స్వీకరిస్తాడు తను పొందిన ఆత్మజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయాలనుకుంటాడు.

**మీకు సాయం చేస్తున్న వారిని మరవకండి....**

**మిమ్మల్ని నమ్మిన వారిని మోసం చేయకండి.....**

**మిమ్మల్ని ప్రేమిస్తున్న వారిని ద్వేషించకండి**

అనే సూక్తులు మన వేదాలు ఉపనిషత్తుల నుండి ద్వారా వచ్చినవే,ఇలా తనకున్న ఆత్మజ్ఞానాన్ని సమాజానికి అందిస్తూ చైతన్యపరిచే సందర్భంలో విశ్వమత సమ్మేళనం లో పాల్గొనడానికి అవకాశం లభిస్తుంది. అమెరికాలో ఆ విశ్వమత సమ్మేళనంలో పాల్గొనడానికి వెళ్లి చాలామంది మహామహులు ప్రసంగించిన అనంతరం వివేకానందుడు మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ అంటూ ప్రసంగం ప్రారంభించగానే లక్షలాదిమంది ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ ఆయన యొక్క ప్రసంగాన్ని శ్రద్ధగా విని తరిస్తారు. అలా వివేకానందుని యొక్క ఆత్మజ్ఞానం విశ్వవ్యాప్తం అవుతుంది. అత్యంత ధనవంతుడైన రాక్ ఫెల్లర్ స్వామీజీని కలవడానికి ఆయన ఉన్న చోటికి వస్తాడు. అప్పుడు స్వామీజీని నాకు అన్నీ ఉన్నాయి కానీ మనశ్శాంతి లేదు దీనికి ఎంత ఖర్చైనా పెడతాను నాకు అది ఎక్కడ దొరుకుతుందో చెప్పమని అడుగుతాడు. అప్పుడు స్వామీజీ రాక్ ఫెల్లోర్ తో నీకున్న ఆస్తినంతా పేద ప్రజల కోసం అన్నము రామచంద్ర అనే వారి కోసం రాసి ఇవ్వమని సలహా ఇస్తాడు. వెంటనే ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ఫౌండేషన్ లకు అదేవిధంగా సొంతంగా రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి తనకున్న డబ్బునంత తారాదక్తం చేస్తాడు. మళ్లీ వచ్చి డబ్బునంత దారా దత్తం చేశాను అని అడగగా ఇంకేమి మిగిలి లేదా అని స్వామీజీ అడిగినప్పుడు ఇల్లు ఉంది అంటాడు ఇంకా ఇల్లేందుకు అని అన్నప్పుడు ఆ ఇంటిని కూడా రాసిచ్చి మనశ్శాంతి తోటి కలకాలం కలకాలం ఆనందంగా ఆరోగ్యంగా జీవిస్తాడు. ఇలా పాశ్చాత్య దేశాలలో ప్రసంగాలిస్తూ ఆత్మ జ్ఞానాన్ని బోధించి భారతదేశానికి తిరిగి వచ్చే ప్రయాణంలో చాలామంది స్వామీజీ మీతో పాటు మేము వస్తాము మా మతాలు మార్చుకొని హిందూమతంలో జాయిన్ అవుతాము అని అన్న సందర్భంలో స్వామీజీ గారు మీరు ఎవరు మతం మారాల్సిన అవసరం లేదు నేను మతమార్పిడి కోసము ఈ పని చేయడం లేదు ఒక మహమ్మదీయుడు స్వచ్ఛమైన మమ్మదీయుడుగా, ఒక క్రిస్టియన్ స్వచ్ఛమైన క్రైస్తవుడిగా జీవిస్తే ఉత్తమమైన సమాజం ఏర్పడుతుంది. నాకు కావాల్సింది అది మాత్రమే అంటూ సమాధానం ఇస్తాడు. ఇక వివేకానందుడి యొక్క పరమత సహనానికి మచ్చుతునక మాత్రమే అయినప్పటికీ నివేదిత (మార్గరెట్) వివేకానందునితో పాటు భారతదేశానికి వచ్చి ఆయన శిష్యురాలిగా పేద ప్రజలకు అనగారిన వర్గాల అభ్యున్నతి పాడుతూ ఎన్నో సేవలు చేసింది వివేకానందుడు రామకృష్ణ శిష్యులతో కలిసి రామకృష్ణ మిషన్ ను స్థాపించి సమాజ హితం కోసం అనాథల కోసం అన్నార్తుల కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజం కోసం పాటుపడినటువంటి మహనీయుడుసిద్ధాంతాలు పిడివాదాలు సంప్రదాయాలు దేవాలయాలు మున్నగు వాటి గురించి ఆలోచించకు మనిషి హృదయంలో దీపిస్తున్న ఆత్మవస్తువుతో పోల్చితే అవి ఎందుకు కొరగావు ఆ వస్తువే ఆధ్యాత్మిక శక్తి మొదట ఈ శక్తి సముపార్జించండి ఇతర ధర్మాలను నిందించవద్దు ప్రతి మతంలోనూ ప్రతి సిద్ధాంతంలోనూ ఎంతో కొంత మంచి ఉంటుంది సోదర ప్రేమ గురించి ప్రసంగాలు మాని ఆ ప్రేమను కార్య రూపంలో ప్రదర్శించండి త్యాగం ఆత్మసాక్షాత్కారాలను పొందిన వాడే ప్రపంచంలోని సర్వ మతాలలో ఏకత్వాన్ని దర్శించగలరు అప్పుడే మానవాళికి సహాయం చేయగలడు వాస్తవానికి అన్ని మతాలు ఒకే సనాతన ధర్మం యొక్క అంశాలుస్వామి వివేకానందుని ఆలోచనలు కాలం మారిన ఎప్పటికీ ఆచరణీయ జీవన సూత్రాలు ముఖ్యంగా విద్యార్థులు ఆయన బోధనలను జీవితంలో ఆచరిస్తే విజయం వారిని వెతుక్కుంటూ వస్తుంది ప్రస్తుత కాలంలో మార్కులు సాధించడమే విద్యా లక్ష్యంగా సాగుతుంది. అలా కాకుండా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ వ్యక్తిగా తీర్చిదిద్దేటట్లుగా కొనసాగాలి ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యం పెట్టుకుని ఆ లక్ష్యం దిశగా దానిని సాధించేందుకు క్రమశిక్షణ పట్టుదలతో కఠోర శ్రమ చేస్తే తప్పకుండా విజయం సిద్ధిస్తుంది. అందుకే శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది అన్నారు.

అపజయాన్ని చూసి నిరాశ చెందకుండా ప్రతి వైఫల్యాన్ని విజయానికి సోపానంగా మార్చుకునే మనోధైర్యాన్ని యువత అలవర్చుకోవాలి సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా దానికి తోడు నైతిక విలువలు సంస్కారం గురువుల పట్ల గౌరవం తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత దేశభక్తి నీ ప్రతి వ్యక్తి పెంపొందించుకోవాలి. స్వామి వివేకానంద చెప్పినట్లుగా "బలమే జీవితం -బలహీనతే మరణం'అనే సందేశం యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. భయం నిరాశ అలసత్వాన్ని దూరం చేసి ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే లక్ష్యసాధనను తప్పకుండా చేరుకుంటారు అనడంలో ఎలాంటి సందేహం లేదు,స్వామి వివేకానంద దివ్య ప్రబోధాలలో కొన్నిముఖ్యమైనవి... గమ్యం చేరేవరకు ఆగవద్దు జాగృతులు కండి,చీకటి అంతమవుతుంది పగలు సమీపిస్తుంది ,ఎవరు నిరోధించలేరు ఆవేశపూరితులు కండి ప్రేమ తత్వాన్ని విడవద్దు విశ్వాసాన్ని నమ్మకాన్ని సడలనియకండి భయం విడనాడండి భయమే పెద్ద పాపం, ఆరంభం అతి కష్టంగా ఉందని నిరాశ పడవద్దు ఘనమైన ఫలితాలు క్రమంగా సమకూరుతాయి .సాహసాన్ని ప్రదర్శించండి ,మీ సహచరులకు నాయకత్వం వహించే తలంపు వద్దు వారికి మీ సేవలను అందించండి. మందలో ఉండకు వందలో ఉండడానికి ప్రయత్నించు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నంలో ఓడిపోకు, కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు పడినా లేస్తున్నందుకు,మతం అనేది సిద్ధాంత రాద్ధాంతాలలో లేదు అది ఆచరణలో ఆధ్యాత్మికులుగా పరిణతి చెందడంలో మాత్రమే ఉంది. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది. వంటివి ఎంతో స్ఫూర్తిదాయకం.:మరణం:ఆయన ఆలోచనల వల్ల ఎక్కువ కాలం జీవించలేకపోయాడు స్వామి వివేకానంద ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది శరీరం బలహీనంగా తయారైంది కానీ అతను ఆత్మ మనసు మాత్రం చాలా చురుగ్గా వ్యవహరించేది జులై 4 1902న యధావిధిగా రోజువారి కార్యక్రమాలను నిర్వర్తించుకున్నాడు బేలూరు మతంలో మూడు గంటల పాటు ధ్యానం చేశాడు. శిష్యులకు శుక్ల యజుర్వేదం సంస్కృత వ్యాకరణం యోగా తత్వం మొదలగు అంశాలపై బోధన చేశాడు, భోంచేసిన తర్వాత కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నాడు కొద్దిసేపటి తర్వాత అతనికి చిన్న వణుకు లాంటిదేదో కలిగింది తనను చూడడానికి వచ్చిన వారితో శిష్యులతోనూ చాలా ఉల్లాసంగా నవ్విస్తూ గడిపాడు,రాత్రి 9 గంటల సమయంలో అతను అలసిపోయినట్లుగా కనిపించాడు చేతులలో సన్న వణుకు ప్రారంభమైంది చిన్నగా అరిచి లేచి కూర్చున్నాడు దీర్ఘంగా శ్వాస పీల్చి నెమ్మదిగా శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు మెదడులో రక్తనాళం చిట్లడం ఆయన మరణానికి కారణంగా శిష్యులు అంచనా వేశారు. మహాసమాధి చెందేముందు బ్రహ్మ రంధ్రం తెరుచుకోవడం వల్లనే రక్తనాళం చిట్లి ఉండవచ్చునని శిష్యులు భావించారు. ఆయన శిష్యులు తల్లిదండ్రులను కోల్పోయిన అనాథల వలె దుఃఖించారు వివేకానంద తన మరణం గురించి ముందే చెప్పినట్లు 40 ఏళ్ల కంటే ఎక్కువ జీవించలేదు ఆయన భౌతికకాయాన్ని బేలూరు లోని గంగా నది ఒడ్డున ఆయన గురువు రామకృష్ణ పరమహంస అంత్యక్రియలు జరిగిన స్థలం ఎదురుగానే గంధపు చెక్కల చితిపై దహనం చేశారు. జులై 4,1902 న తన 39 వ ఏటనే పరమపదించినాడు మనిషిగా పుట్టడం ఒక వరం భారతదేశంలో జన్మించడం పూర్వజన్మ సుకృతం ఈ భరతభూమి వేద భూమి కర్మభూమి తపోభూమి వేదాలు ఉపనిషత్తులు కలిగినటువంటి ఏకైక భూమి మన భరతభూమి ఒక ఇంగ్లీష్ కవి అంటారు. ఇప్పటివరకు ఈ ప్రపంచంలోకి ఎన్నో దేశాలు వచ్చాయి,ఎన్నో నాగరికతలు వచ్చాయి. కనుమరుగయ్యాయి కానీ భారతదేశంలో ఉన్న సంస్కృతి సంప్రదాయాల వల్ల భారతదేశం ఎప్పుడు పరిఢవిల్లుతూనే ఉంటుంది గ్రీకు ఈజిప్ట్ లాంటి దేశాలు వచ్చి కనుమరుగైన సందర్భాన్ని ఉదాహరించాడు అందుకే మనిషిగా పుట్టడం ఒక వరమైతే భారతదేశంలో జన్మించడం పూర్వజన్మ సుకృతం అని అంటాడు స్వామి వివేకానందుని యొక్క స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం ఆయన స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు యువత పాటుపడితే ఈ ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుతుం దనడంలో ఎలాంటి సందేహం లేదు. యువత అంతా కూడా వివేకానందుని బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తారని ఆశిస్తూ. స్వామి వివేకానందుని రచనలు కర్మయోగం ,భక్తి యోగం, రాజయోగం మరియు జ్ఞానయోగం యువతకు ప్రేరణ ఇచ్చే ఒకే ఒక్క మాట మీ మీద మీకు నమ్మకం ఉంటే ఈ ప్రపంచం నీకు తలవంచుతుంది అంటాడు. ఈ మాటలోని పరమార్థాన్ని గ్రహించి మీతో మీరు జీవిస్తూ.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారని ఆశిస్తూ.... యువతను కోరుకుంటూ...సర్వేజనా సుఖినోభవంతు. లోకా సమస్త సుఖినోభవంతు...వ్యాసకర్త రాయిపెల్లి యాకయ్యఎస్.ఏ( మ్యాథమెటిక్స్)

# 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**- పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచన**

**- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెల్లడి**

**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆస్పత్రి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి అందుబాటులోకి వస్తే మల్లాపూర్, నాచారం, కాప్రా, హబ్సిగూడ, చర్లపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని చెప్పారు. దీంతో వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా స్థానికంగానే లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఆధునిక సౌకర్యాలతో ఆస్పత్రిని అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసి ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిఏ బకాయిలు చెల్లించాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-జూలై 4:**
రాయికల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన ఆరు డిఏ బకాయిలు, పి ఆర్ సి అమలు, పెండింగ్ బకాయిలు తొందరగా విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, జిల్లా నాయకులు రజనీకాంత్, మధు, మండల ప్రధానకార్యదర్శి పు్రె రమేష్, నాయకులు రమేష్, శ్రీనివాస్, జయదేవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి ప్రదర్శన



**రాయికల్-మీడియా టుడే-జూలై 4:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో శనివారం పసుపు విత్తన శుద్ధిపై క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించారు. గ్రామ రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు. మట్టి పరీక్ష కొరకై మట్టి సేకరణ గురించి కుడా రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన శాస్త్రవేత్తలు డా. రవి, డా. స్వాతి, వై. స్వాతి, సుమలత, సర్పంచ్ స్వామి, రైతులు రాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**రాయికల్-మీడియా టుడే-జూలై 4:**



రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని వాలీబాల్ కోర్టు దగ్గర గల పోల్ కు కరెంటు కనెక్షన్ బోర్డు ప్రమాదకరంగా ఉంది. రాత్రి సమయంలో వాలీబాల్ ఆడేందుకు విద్యుత్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బోర్డు పగిలిపోయి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం విద్యార్థులు, ఆట ఆడే వారికి వీటి వల్ల ప్రమాదం పొంచి ఉంది. వర్షాలకు విద్యుత్ ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి విద్యుత్ బోర్డు సరి చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

## భూపతిపూర్ పాఠశాలలో ఎన్నికలు

**రాయికల్-మీడియా టుడే-జూలై 4:**



రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం స్టూడెంట్ కౌన్సిల్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించారు. ఇందులో హెడ్ బాయ్ గా కడ నవదీప్ 126 ఓట్లతో, హెడ్ గర్ల్ గా నూకల సహజ 101ఓట్లతో గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయురాలు రమణి తెలిపారు. గెలిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పులిశెట్టి సంజయ్ కుమార్, తాటిపెల్లి వేణుగోపాల్, కూరగాయల సురేష్, కోల రాజగోపాల్, కమారుద్దీన్, అగుళ్ళ సత్యనారాయణ, గాలి పుష్పలత, చింత శైలజ, బైరవేని వంశీధర్ రావు, సాయబు తదితరులు అభినందించారు.

## పాములపర్తిలో ఘనంగా నాభిశిలా,శ్రీ మహంకాళి ప్రతిష్టా మహోత్సవములు

**మర్కూక్ జులై 04(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నాబిశిల దేవతా,శ్రీ మహంకాళి దివ్య ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం రెండవ రోజు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహంకాళి దేవాలయంలో ఉదయం గణపతి పూజ,పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం,హోమం వేద పండితులు త్రిగుళ్ల సనాతన సారధి మంత్రోచ్ఛరణలతో ఘనంగానిర్వహించారు.అనంతరం నాభిశిల శ్రీ మహంకాళి దేవికి గ్రామంలోని ఆడబిడ్డలతో జలాభిషేకంనిర్వహించారు .అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం దాన్యాధివాసం, శయ్యదివాసం, ప్రదోష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి పాండు గౌడ్,గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హనుమంతరావు,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్,విశ్వకర్మ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**నడిగూడెం, జూలై 04(మీడియా టుడే):-**



ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడిగూడెం మండలం నకు చెందిన 49 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి,సర్పంచులు దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,కంభంపాటి సరిత చైతన్య,కేశగాని సరిత లక్ష్మణ్, విమలపంగు సరోజినీ రంగయ్య,చక్రాల ఉమా పిచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని విజయవర్ధన్ రెడ్డి,గడ్డం మల్లేష్ యాదవ్,దేవబత్తిని రమేష్ ప్రసాద్,బాణాల నాగరాజ్,పాతకోట్ల నాగేశ్వరరావు,గుజ్జా అంజి,నలమాధ వీరబాబు,భారీ వెంకన్న,సోమగాని రవి,బొడ్డు గోవర్ధన్, పోలంపల్లి వీరయ్య, కంభంపాటి శ్రీనివాస్, ఉద్దండు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ నందు -బుక్స్ మెటీరియల్ కిట్స్ పంపిణీ



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 04)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థు లకు ఐ.ఐ.టి మ్యాథమెటిక్స్, ఫిజిక్స్,కెమిస్ట్రీ,బయాలజీ,వేదిక్ మెస్ కిట్స్, మెటీరి యల్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ పి.సాయి బాబా, గంజ్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.మహేశ్వర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చేతుల మీదుగా ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ మెటీరియల్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ముందు మంచి మార్కులు సాధించాలని అలాగే ప్రయత్నం చేయాలని వారి ప్రసంగంలో అభిలాషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సాయిబాబా,గద్వాల న్యూ గంజ్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి,విద్యా కమిటీ వైస్ చైర్మన్ తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ మోహన్,కోశాధికారి గోవర్ధన్, డైరెక్టర్ భాస్కర్ హరీష్ కుమార్ లక్ష్మీ నరసింహ ఆర్.మదిలేటి, పాఠశాల ప్రిన్సిపాల్ భారతి ఫడ్నిస్ ప్రధానో పాధ్యాయులు కిషోర్ కుమార్ ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మందముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రాజేష్ ముదిరాజ్

- రెండున్నరేళ్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా కృతజ్ఞతలు
- మందముల పరమేశ్వర్ రెడ్డిని సన్మానించిన మాజీ అధ్యక్షుడు
- ప్రజా సేవ కొనసాగిస్తానన్న రాజేష్ ముదిరాజ్

**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన పదవీకాలంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మందముల పరమేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. అలాగే చిలుకానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మహేందర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సమీక్ష సమావేశం



**నిజామాబాద్ (మీడియా టుడే ) జూలై 04..:**
ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నేడు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి సమక్షంలో కార్యవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, చేయబోయే సేవ కార్యక్రమాల కార్యాచరణ, సంస్థ బలోపేతానికి చేపట్టాల్సిన ప్రణాళికలపై కార్యవర్గ సభ్యులు విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ... సమాజ అవసరాలను గుర్తించి సేవను మరింత విస్తృతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని,సేవలో నాణ్యత,నిబద్ధత, పారదర్శకతే సంస్థకు నిజమైన గుర్తింపని అన్నారు.ప్రధాన కార్యదర్శి వాల బాలకిషన్ మాట్లాడుతూ...సంస్థ చేపడుతున్న ప్రతి కార్యక్రమం మానవతా విలువలకు ప్రతిబింబంగా నిలవాలని,రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యవర్గ సభ్యులంతా సమిష్టి కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం కార్యవర్గ సభ్యులందరూ సంస్థ అభివృద్ధి,సేవా కార్యక్రమాల విస్తరణ,అలాగే ఆగస్టు నెలలో "సేవాస్ఫూర్తి అవార్డ్స్ -- 2026" విజయవంతమైన నిర్వహణకు సంబంధించి పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. సేవను ఉద్యమంగా, మానవత్వాన్ని లక్ష్యంగా చేసుకొని సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి రచర్ల రాజేష్ శర్మ, ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్,యం.వి సుజాత రెడ్డి మరియు దర్శనం రాజు,రామకృష్ణ , విజయమాల,శంకర్ గౌడ్ ,రాజేశ్వరి, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ జిల్లాలో పలు చోట్ల ఫుడ్ సేఫ్టీ

## అధికారుల ఆకస్మిక తనీఖీలు

**నిజామాబాద్ (మీడియా టుడే ) జూలై 04.**
నిజామాబాద్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు గత రెండు రోజులుగా వివిధ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,రెస్టారెంట్లు, హోటళ్లలోఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈతనిఖీల్లో ప్రధానంగా అపరిశుభ్రత కలిగినవంటశాలలు, పాత్రలు అపరిశుభ్రంగాఉండడం,నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్స్‌వాడకం,కృత్రిమ రంగు వేసిన మాంసంఅమ్మకానికి ఉంచడం,ఫ్రిజ్లో ఆహారాన్నిసరైన పద్ధతిలో నిల్వ చేయకపోవడంకలుషితమైన ఆహారాన్ని వెంటనే ధ్వంసం చేయడం జరిగిందన్నారు. మూతలు లేనిపాత్రల్లో ఆహారాన్ని బహిరంగంగాఉంచడం వాటిని గుర్తించినట్లు తెలిపారు.ప్రస్తుతంవర్షాకాలంకావడంతో హారవ్యాపారులు ఆహార పరిశుభ్రత విషయంలోమరింత అప్రమత్తంగా ఉండాలని,నిర్లక్ష్యంకారణంగాఆహారంకలుషితమైప్రజారోగ్యానికి హాని కలిగే అవకాశంఉందన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు ఎఫ్ఎస్ఎస్ఐ చట్టం 2006 సెక్షన్ 32 ప్రకారం ఇంప్రూమెంట్ నోటీసులు జారీ చేశారు.14 రోజుల్లో లోపాలను సరి చేయని వారిపై కఠినంగా జరిమానాలు విధించి,లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకోబడుతాయన్నారు. ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్ లేని,అపరిశుభ్రంగా ఉన్న దుకాణాల నుంచి ఆహారాన్ని కొనుగోలు చేయవద్దని ప్రజలకు ఆహార భద్రతా శాఖ విజ్ఞప్తి చేసింది.తినే అన్నంలో కల్తీలుతాగే పాలలోరసాయనాలు చివరకు పసిపిల్లలకు పట్టే పాలపొడిలు ప్రాణాంతక పదార్థాలు.లాభార్జనే ధ్యేయంగా హోటళ్ళు,ఫాస్ట్ ఫుడ్‌సెంటర్లు మొదలుకుని చివరకు టీ స్టాల్‌లలో కూడా కల్తీ ఆహార పదార్థాలఅమ్మకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగాబేకరిలలో తయారయ్యే ఉత్పత్తులకు ఎక్స్‌పైరీ డేట్ లేకుండానే ప్యాకింగ్ లు బయటకువస్తున్నాయి. వాటితో పాటు రెడిమేడ్‌తినుబండారాల తయారీలోనూ, ప్యాకింగ్ లోనూ ఇదే మోసం కనబడుతుంది.ప్రధానంగా జిల్లాలో నాన్ వెజ్



ఫుడ్ నువిక్రయించే స్టార్ హోటల్ మొదలుకునిదాబాల వరకు వినియోగించే మాంసంతోపాటు అందులో ఉండే పదార్థాలకుచివరకు మసాలలు కూడా కల్తీనేవినియోగిస్తున్నారు . వంటలో వాడే నూనెమొదలుకుని ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో వాడే సాస్ ను కూడా కల్తీగా తయారి చేసివినియోగిస్తున్నా పట్టించుకునే వారు లేరని విమర్శలున్నాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - మంత్రి సీతాక్క,ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాదు జులై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..రూ.6.56 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి శంకుస్థాపన.. మీడియా టుడే నిజామాబాద్ జూలై 05.. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్.భూపతి రెడ్డితో కలిసి నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అధ్యక్షతన రూ.6.56 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ పనుల్లో మార్కెట్ కమిటీ నిర్వహణ,ఆధునిక షెడ్ల నిర్మాణం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" అనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడటం లేదని అన్నారు.రైతు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తూ,వారికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, రైతులు చేసిన ప్రతి వినతిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని,అందుకే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.రైతులు, కార్మికులు,సామాన్య ప్రజల సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించిన మంత్రి, ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తేనని,రైతుల కష్టాలు ప్రత్యక్షంగా తెలిసిన నాయకత్వం రాష్ట్రాన్ని నడిపిస్తోందని చెప్పారు.ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రభుత్వం విని పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని, "మీకోసమే మేము ఉన్నాం" అనే భావనతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండడం అభినందనీయమని కొనియాడారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ... మంత్రి సీతక్క రాకతో పాటు వానమ్మ కూడా రావడం రైతులకు శుభసూచకమని అన్నారు.గత పాలనలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లను కూడా నియమించకుండా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతూ మార్కెట్ యార్డులను బలోపేతం చేస్తోందన్నారు.కార్మిక సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయ మార్కెట్లలో ఆధునిక వసతులు కల్పించి రైతులకు మరింత భరోసా కల్పిస్తామని తెలిపారు.రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.రూ.6.56 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మరింత ఆధునికంగా రూపుదిద్దుకుని రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, కార్మిక,సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ,జిల్లా నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుల్లాయగూడెంలో సర్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**మీడియా టుడే, జూలై04/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామంలో శనివారం రోజు కొనసాగుతున్న సర్(ఎస్ఐఆర్)కార్యక్రమంలో గ్రామ సర్పంచి నర్రాముల రామ లింగయ్య యాదవ్ పాల్గొని ఓటర్లు తమ వివరాలు ఫారంలలో పూర్తి స్థాయిలో పూరించాలనీ గ్రామ వయోజనులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, జిపిఓ వీరన్న,బిఎల్ఓ చారి, ఆపరేటర్ నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు

**రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ముఖ్య అతిథులుగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి**



**మీడియా టుడే, జూలై04/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ అదనపు సివిల్ జడ్జి వి. రత్నకుమారి, అడ్వకెట్లు నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, సోమ సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులకి పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల గాని ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.మంగ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి.శివ పార్వతి, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలేరులో దొడ్డి కొమురయ్య వర్ధంతి

**పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఎగిడి సంపత్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నిజాం నిరంకుశ పాలన, దొరల దౌర్జన్యాము వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడిన అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శనివారం రోజు ఆలేరు పట్టణంలో కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమం పట్టణ ఓ బి సి మోర్చా అధ్యక్షుడు ఎగిడి సంపత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కమిటీకారీ కృష్ణ,ఐదో వార్డ్ కౌన్సిలర్ పాశికంటి సంపత్, కౌన్సిల్ మెంబర్ వడ్డమాని నరేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, బీజేవైఎం నాయకుడు కంతుల శంకర్, సీనియర్ నాయకులు తునికి దశరథ, కళ్ళెం రాజ్, మండల కార్యదర్శి బైరి మహేందర్, బూత్ అధ్యక్షుడు ఎగిడి సిద్ధులు,బందెల విష్ణు, పేరుపూ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**మీడియా టుడే, జూలై04/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, వివిధ కుల సంఘాల నాయకులు,గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జులై 18(మూడవ శనివారం )న ప్రత్యేక లోక్ అదాలత్

**"రాజియే -రాజ మార్గం" జిల్లా ప్రధాన న్యాయమూర్తి**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు తేదీ జూలై 4, 2026 న ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ శ్రీ ఎం. నాగరాజు గారు బ్యాంకర్లు మరియు చిట్ఫండ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ గారు మాట్లాడుతూ జూలై 18 (మూడవ శనివారం) న ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను ( అండర్ సెక్షన్ 138 ఎన్ఐయాక్ట్ ) పరస్పర రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు, ముఖ్యంగా వివిధ బ్యాంకులు ఫైనాన్స్ సంస్థలు మరియు చిట్ ఫండ్ సంస్థలలో ఉన్న చెక్ బౌన్స్ కేసుల రికవరికి ఇది ఒక మంచి అవకాశమని మరియు ఇరు పక్షాల కక్షిదారులు స్వతహాగా కేసులను పరిష్కరించుకోవాలని "రాజియే రాజమార్గమని" తెలియజేశారు. అలాగే, సంబంధిత బ్యాంకు కార్యకర్తలకు రాబోయే ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకొని కేసులు అధిక సంఖ్యలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.శివ రంజని , బార్ ప్రెసిడెంట్ వై.రమేష్ మరియు బార్ కౌన్సిల్ మెంబర్ ఎం.శ్రీనివాస్ మరియు ఇతర చిట్ఫండ్ కంపెనీలు, బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి

**ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**మీడియా టుడే,జూలై 04/ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు.దొడ్డి కొము రయ్య ఆశయాలు సమాజానికి నేటికీ మార్గదర్శకాలని ,సామాజిక న్యాయం,సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, అధికారులు,దొడ్డి కొమురయ్య అభిమానులు ,కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# భువనగిరి సిద్ధం రాజ్యాధికార సమరభేరికి సర్వం సన్నద్ధం

**లక్షలాది మంది రాకకు భారీ ఏర్పాట్లు**

**నీటి నుంచి పార్కింగ్ వరకు పక్కా ప్రణాళిక - మల్లన్న ప్రసంగంపై సర్వత్రా ఉత్కంఠ**

**మీడియా టుడే,జూలై 04/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టానికి వేదికగా మారబోతోంది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జూలై 5 (ఆదివారం) నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. భువనగిరి బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఈ మహాసభకు ముస్తాబైంది. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది బీసీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అమరవీరుల కుటుంబాలు ,మేధావులు, ప్రొఫెసర్లు, సామాజిక వర్గాల ప్రతినిధులు తరలివస్తారని అంచనా వేస్తూ పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేశారు.ప్రతి అంశంలోనూ పక్కా ప్రణాళిక బద్దంగా,సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు కార్యాచరణను పార్టీ నాయకత్వం అమలు చేసింది. భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను సిద్ధం చేశారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా రాకపోకల మార్గాలను రూపొందించారు.సభా ప్రాంగణంలో తాగునీటి కోసం పెద్ద ఎత్తున వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. వర్షం పడినా సభకు అంతరాయం కలగకుండా విశాలమైన వాటర్‌ప్రూఫ్ టెంట్‌ను ఏర్పాటు చేశారు. వేలాది మంది ఒకేసారి సభను వీక్షించేలా విశాలమైన, అత్యాధునిక వేదికను నిర్మించి ప్రత్యేకంగా అలంకరించారు. క్షేత్రస్థాయిలో నాయకుల నిరంతర పర్యవేక్షణతో సభా ఏర్పాట్లను పార్టీ ముఖ్య నాయకులు ఎప్పటికప్పుడు స్వయంగా పరిశీలిస్తూ అవసరమైన మార్పులు, సూచనలు చేస్తూ ఏర్పాట్లను మరింత మెరుగుపరిచారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణను ముందుకు తీసుకెళ్లారు.

**"మల్లన్న ప్రసంగంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి"**
ఈ మహాసభలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రసంగం ప్రధాన ఆకర్షణగా నిలవనుందని పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణ రాజకీయాల భవిష్యత్ దిశను నిర్దేశించే కీలక ప్రకటనలు ఈ సభ వేదికగా వెలువడే అవకాశముందని వారు పేర్కొన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రాజకీయ వర్గాల్లో ఈ సభపై విశేష ఆసక్తి నెలకొంది."చరిత్ర సృష్టించే సభ ఇదే" అంటున్న టీఆర్పీ శ్రేణులు.భువనగిరిలో నిర్వహిస్తున్న ఈ రాజ్యాధికార సమరభేరి సాధారణ రాజకీయ సభ కాదని, తెలంగాణ రాజకీయ చరిత్రలో ప్రత్యేక మైలురాయిగా నిలిచే మహాసభ అవుతుందని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంతటి విస్తృత స్థాయిలో, ఇంతటి ప్రణాళికాబద్ధంగా ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా సభను నిర్వహించలేదని, అదే స్థాయిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేశాయని పేర్కొన్నారు.రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివస్తున్న ప్రజల సమక్షంలో ఆదివారం జరిగే ఈ మహాసభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీయనున్నదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో నూతన దోపిడీ శక్తులపై పోరాటమే నేటి కర్తవ్యం

**సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**ధనిక వర్గం ఆధిపత్యం పెరుగుతుంది - ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు**




**మీడియా టుడే,జూలై 04/ఆలేరు ఆర్సీ:**
దొడ్డి కొమురయ్య నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక ప్రజా ఉద్యమమని, ఆ పోరాట స్ఫూర్తినే నేటి పరిస్థితులకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పేర్కొన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కమిటీ ఆతిథ్యంతో పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస్ దివ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం ప్రారంభమైన మూడు రోజుల సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో వారు ప్రసంగించారు.ప్రారంభ సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ ,ప్రజలకు లభించిన హక్కులు,సామాజిక పురోగతి దొడ్డి కొమురయ్యలాంటి అమరవీరుల త్యాగాల ఫలితమేనని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం భూస్వామ్య,జాగీర్దారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా సాగిన మహోన్నత ఉద్యమమని, అదే స్ఫూర్తితో నేడు మతోన్మాద రాజకీయాలు, కార్పొరేట్ దోపిడీ, ప్రజాస్వామ్య సంస్థల బలహీనపరిచే విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ,ప్రజాస్వామ్య విలువల కాపాడటం నేటి తరానికి కీలక బాధ్యత అని అన్నారు.ధనిక వర్గం ఆధిపత్యం పెరుగుతుంది.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాత జమీందారీ వ్యవస్థ రూపం మారినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ధనిక వర్గం ఆధిపత్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సుమారు 30 శాతం భూములు కేవలం 20 శాతం కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయని, భూములతో పాటు మద్యం వ్యాపారం, వడ్డీ వ్యాపారాలు, యంత్రాల యాజమాన్యం, విద్యా సంస్థలు, కాంట్రాక్టులు వంటి రంగాలన్నింటిపైనా అదే వర్గం ఆధిపత్యం కొనసాగుతోందని వివరించారు.గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, చిన్న, సన్నకారు రైతులందరినీ సంఘటితం చేసి ఈ నూతన గ్రామీణ ధనిక వర్గం, ఆధిపత్య కులాల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలను బలోపేతం చేయడం సిపిఎం ప్రధాన రాజకీయ కర్తవ్యమని బి. వెంకట్ స్పష్టం చేశారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పేదల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు ఆయన అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరు మల్లేష్, దాసరి పాండు,జల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి,గుంటోజు శ్రీనివాసాచారి,జిల్లా కమిటీ సభ్యులు దయాల నరసింహ, పల్లర్ల అంజయ్య,కోమటిరెడ్డి చంద్రారెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనంపల్లి గురుకులు పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

**నిర్వహించిన రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ**

**ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య**

**మీడియా టుడే,జూలై 04/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ప్యానల్ అడ్వకెట్లు బర్ల దేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, కునూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటది. విద్యార్థులకి ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకి పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల గాని ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి వేరే బయటి ఆలోచనలు పెట్టుకోకుండా, పుస్తకాలు చదవడం మీదనే దృష్టి పెట్టాలి, చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ కె. నాగమ్మ, ఏటీపీ డి.సునీత, డిప్యూటీ వార్డెన్ బి.పల్లవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జె.కృష్ణవేణి, హేమలత, డి. మంజుల, పి. గంగమ్మ, పోలీసు సిబ్బంది రాఘవేందర్, కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ ఆలేరు మున్సిపల్ మూడవ పట్టణ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**మీడియా టుడే,జూలై 04/ఆలేరు ఆర్సీ:**
డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) జూలై 7వ తేదీన ఆలేరు మున్సిపాలిటీ మూడవ పట్టణ మహాసభకు సంబంధించిన కరపత్రాలను డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వడ్డేమాన్ విప్లవ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశాయని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను నట్టేట ముంచుతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో యువతను కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. పెరిగిన ధరలు, నిరుద్యోగంతో యువత అభద్రతా భావంలో బతుకుతోంది. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతోంది. ఆలేరులో జరగనున్న ఈ మూడవ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెన్న రాజేశ్, మొరుగాడి పృథ్వీ,ఎక్కలేదేవి భాస్కర్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, మాదాని నవీన్,కటకం సుదర్శన్, ముస్తఫా,తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ నాగన్న మృతదేహానికి నివాళులు

**మీడియా టుడే, జూలై04/ఆలేరు ఆర్సీ:**



ఖమ్మంలో విప్లవద్యమ సాంస్కృతిక సారధి కామ్రేడ్ అరుణోదయ నాగన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన కొలనుపాక గ్రామానికి చెందిన గడ్డం సిద్ధులు ముదిరాజ్ .ఈ సందర్భంగా సిద్ధులు మాట్లాడుతూ నాగన్న మాత్రం పాటతో ప్రజలను చైతన్య పరిచిన సాంస్కృతిక యోధుడు గ్రామాలలో, గిరిజన ప్రాంతాలు, కార్మిక బస్తీలు, రైతు గూడెంలో,ఎక్కడ ప్రజా బాధ ఉందో అక్కడ ఆయన గొంతు వినిపించింది. ఆయన పాడిన ప్రతిగీతం అణిచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు నినాదం అయిందని ఆయన అన్నారు.

# కీసర సర్కిల్ పరిధిలోని డివిజన్ల పరిశుభ్రతకు పెద్దపీట

**దోమల నివారణకు ప్రత్యేక చర్యలు**

**కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ జూలై04**



కొత్త టెక్నాలజీతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చంద్రపురికాలనీ డివిజన్ పరిధిలోని చెన్నాపురం చెరువులో శనివారం దోమల లార్వా నివారణకై డ్రోన్ టెక్నాలజీతో కూడిన యంత్రాలతో పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ.. చెరువులోని గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించామని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కీసర సర్కిల్ లోని డివిజన్ల పరిశుభ్రతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్, భాస్కర్, తిరుపతిరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దోమల లార్వా నివారణ పిచికారి యంత్రాన్ని పరిశీలిస్తున్న కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం

# ఘనంగా దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి వేడుకలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం : జూలై 04**



దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం నాగారం డివిజన్ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో తెలంగాణ రాజ్యాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ లు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, జంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**యాచారం, జూలై 4(మీడియా టుడే)**



మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కొప్పు రామకృష్ణకు మంజూరైన రూ.32,000/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసర వైద్య అవసరాల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీశైలం,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు నక్క మహేందర్, కొప్పు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు

## పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి : అంజనీ దేవి

**మీడియా టుడే వలిగొండ జూలై : 04**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల రైతు వేదికలో శనివారం రోజు మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ స్కీం కింద పత్తి విత్తనాలు ఉచిత పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు సుమారు 225 ఎకరాలకు డెమో ప్లాట్స్ చేయుటకు ఉచితంగా పత్తి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, నర్సయ్య గూడెం గ్రామ సర్పంచ్ పసల జ్యోతి వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల తాత్కాలిక టీచర్స్ ఎంపిక

## ఇంటర్వ్యూలకు పోటెత్తిన బోధన సిబ్బంది

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన జరిగిన డెమో ఇంటర్వ్యూలకు అనూహ్యస్పందన లభించింది ఉమ్మడి జిల్లాల నుంచి దాదాపు దాదాపు 370 మంది ఈ ఇంటర్వ్యూ డెమో లకు హాజరైనట్లు జిల్లా సమన్వయ అధికారి మీసాల సునీత తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ ఇంటర్వ్యూలలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి రవిబాబు పర్యవేక్షణలో ముగ్గురు బృందంగా నిపుణుల కమిటీ సెలక్షన్స్ చేశారు. ఈ సెలక్షన్ కమిటీలో అభ్యర్థుల నుంచి పఠన సామర్థ్యాలు, సంబంధిత సబ్జెక్టులో నిపుణత తదితర అంశాలపై సమగ్రమైన డెమో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రతిభ ద్వారా ఎంపిక చేసిన ఉపాధ్యాయ అధ్యాపక అభ్యర్థులకు జోనల్ కార్యాలయం నుండి ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తారని డీసీవో తెలిపారు. ఎంపికైన వారు తాత్కాలిక ప్రాతిపదికల ఈ విద్యా సంవత్సరం వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. ఈ ఎంపిక కమిటీలో సబ్జెక్టుల వారీగా ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూ బోర్డులకు ఇన్చార్జిలుగా గురుకులాల ప్రిన్సిపల్స్ విజయదుర్గ డాక్టర్ సమత శ్రీలత రాములు బోస్ లు ఉన్నారు. ఆయా సబ్జెక్టుల నిపుణులుగా ఐనాల సైదులు ,రాజేశ్వరరావు, రామయ్య ,రంగారావు,రిఝ్జదరి,జ్యోతి తదితరులు వ్యవహరించారు.

# కొమురయ్య ఆశయ సాధనే భువనగిరి సభ లక్ష్యం

## వట్టే జానయ్య యాదవ్



**మీడియా టుడే,జూలై 04/ఆలేరు ఆర్సీ:**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య భావి విప్లవాలకు మార్గదర్శకుడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, కడవెండి గ్రామంలో జరిగిన పోలీసు కాల్పుల్లో దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన అమరత్వం అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొత్త మలుపు తిరిగిందని, గ్రామాలు ఉద్యమ జ్వాలతో అట్టుడికిపోయాయని పేర్కొన్నారు. కొమురయ్య మరణం తర్వాత ప్రతి గ్రామంలో ఆయన త్యాగాన్ని స్మరిస్తూ పాటలు, ఊరేగింపులు నిర్వహించారని తెలిపారు. ఆయన త్యాగం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాలు గడిచినా అట్టడుగు వర్గాలకు బానిస సంకెళ్లు పూర్తిగా తెగిపోలేదని జానయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ అంటరానితనం, బడుగు బలహీన వర్గాలను రాజకీయాలకు దూరంగా ఉంచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. దొడ్డి కొమురయ్య కలగన్న భూమి, భుక్తి, విముక్తి లక్ష్యాలు ఇప్పటికీ పూర్తిగా నెరవేరలేదని అన్నారు.ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాజ్యాధికార సభ దొడ్డి కొమురయ్య అమరత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను ప్రజల్లో మరింత బలంగా చాటిచెప్పే వేదికగా మారుతుందని పేర్కొన్నారు. కొమురయ్య త్యాగాలను గౌరవించే ప్రతి ఒక్కరూ రేపు జరిగే సభకు హాజరై విజయవంతం చేయాలని వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి స్టేట్ ట్రేజరీ కొత్తపల్లి ఆనంద్ యాదవ్, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ కుమార్,కోట్ల వాసు దేవ్, మీనా, శాలిని సౌభాగ్య, వెంకటేశ్వర్లు, బిక్షపతి,నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువుల వల్ల పంట నష్టాన్ని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్బీవై) పరిధిలోకి తీసుకురావాలి

## కవయిత్రి మంజుల పత్తిపాటి



**మీడియా టుడే, జూలై04/ఆలేరు ఆర్సీ:**

తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కవయిత్రి, మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ, రైతు కష్టం అనేది కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, ప్రకృతి వైపరీత్యాలతో పాటు కోతులు, అడవి పందుల బెడద రైతన్నకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని అన్నారు.అడవుల నరికివేత వల్ల కోతులు, అడవి పందులు తమ సహజ ఆవాసాలను కోల్పోయి ఆహారం కోసం గ్రామాలు, నగరాల వైపు వస్తున్నాయని, వాటిని రక్షించడంతో పాటు రైతుల పంటలను కూడా కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో రైతులు పొలాల్లో కూరగాయలు, సజ్జలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేసేవారని, అయితే కోతులు, అడవి పందుల దాడుల కారణంగా ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు వరి, పత్తి సాగుకే పరిమితమవుతున్నారని తెలిపారు.అడవి జంతువుల దాడుల వల్ల జరిగే పంట నష్టాన్ని స్థానిక ప్రకృతి విపత్తుగా గుర్తించి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్బీవై)కింద రైతులకు పూర్తి పంట నష్టపరిహారం సకాలంలో అందేలా ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.అడవి పందులు పామాయిల్ తోటలను కూడా వదలడం లేదని, తమ బలమైన ముట్టెతో భూమిని తవ్వి వేర్లతో సహా మొక్కలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అడవి పందులు గ్రామాల్లోకి రాకుండా ఉండేందుకు అటవీ శాఖ అడవుల్లో దుంపలు, పండ్ల మొక్కలను విస్తృతంగా నాటడంతో పాటు, నీటి వసతి కోసం చెక్‌డ్యామ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అలా చేస్తే అడవి జంతువులు అడవుల్లోనే ఉండి, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా వివిధ పంటలను సాగు చేసే పరిస్థితి ఏర్పడుతుందని మంజుల పత్తిపాటి పేర్కొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తప్పనిసరి

**బాసర జోన్ 2 డి. ఐ. జి పరిధిలోని అధికారులతో సమీక్షా సమావేశం**

**నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలి- నిఘా వ్యవస్థను పటిష్ట పర్చాలి**

**సైబర్ నేరాల నియంత్రణ ,మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాలి**



**నిజామాబాదు జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):** శనివారం నాడు నిజామాబాదు జిల్లాలో బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాదు , నిర్మల్ , ఆదిలాబాద్ , జగిత్యాల జిల్లా స్థాయి అధికారులతో డి.ఐ.జి జోన్ 2 బాసర భాస్కరన్, నిజామాబాదు పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు.పోలీస్ గెస్ట్ హౌస్ లో డీఐజీ జోన్ 2 బాసర భాస్కరన్, నిజామాబాద్ , నిర్మల్ , అదిలాబాద్ , జగిత్యాల జిల్లా అధికారులు పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. డీఐజీ రేంజ్ పరిధిలోని జిల్లా పోలీసు అధికారులతో తొలి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలోని జిల్లాల శాంతిభద్రతల పరిస్థితి , నేర నియంత్రణ , ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు , పెండింగ్ కేసుల దర్యాప్తు , మహిళలు మరియు చిన్నారుల భద్రత , సైబర్ నేరాల నియంత్రణ , ట్రాఫిక్ నిర్వహణ , మాదక ద్రవ్యాల నిర్మూలన , కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు.సమావేశంలో జిల్లా వారీగా నమోదవుతున్న నేరాల తీరు , వాటి విచారణలో సాధించిన పురోగతి , నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు , వారెంట్‌ల అమలు , రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ , శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి , పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని , మహిళలు , చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా , విక్రయాలు , వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉండే స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని డీఐజీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు , సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులు , యూనిట్ ఇన్‌చార్జ్‌లు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ జిల్లాలకు సంబంధించిన పనితీరు , నేర నియంత్రణ చర్యలు , ఎదురవుతున్న సమస్యలు మరియు చేపట్టాల్సిన కార్యాచరణపై డీఐజీ కి వివరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ., జగిత్యాల్ జిల్లా ఎస్పీ , అశోక్ కుమార్, , అదనపు ఎస్పీలు , ఏసీపీలు , సిఐలు , రిజర్వ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలి

## -పోలీస్ అధికారులతో డీఐజీ భాస్కరన్ తొలి సమీక్షా సమావేశం




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 4 :** నిజామాబాద్ జిల్లాలో నేరాలను పూర్తిగా నియంత్రించేందుకు కృషి చేయాలని ఆయా జిల్లాల పోలీస్ అధికారులకు డీఐజీ భాస్కరన్ సూచించారు. బాసర జోన్ 2 డీఐజీ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా పోలీస్ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బాసర జోన్ 2 పరిధిలోని నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లా స్థాయి అధికారులతో డీఐజీ భాస్కరన్ నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా పోలీస్ గెస్ట్ హౌస్ లో డీఐజీ భాస్కరన్ కు నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్, జగిత్యాల జిల్లా అధికారులు పూల మొక్కలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలోని జిల్లాల శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ, ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు, పెండింగ్ కేసుల దర్యాప్తు, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సమావేశంలో జిల్లాల వారీగా నమోదవుతున్న నేరాల తీరు వాటి విచారణలో సాధించిన పురోగతి, నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు, వారెంట్‌ల అమలు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ, శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని డీఐజీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ జిల్లాలకు సంబంధించిన పనితీరు, నేర నియంత్రణ చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన కార్యాచరణపై డీఐజీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జగిత్యాల్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీలు, ఏసీపీలు, సిఐలు, రిజర్వ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు

## - మండల వ్యవసాయ అధికారి నవ్య



**మంథని, జూలై 04 (మీడియా టుడే):** ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు మంథని మండలంలో పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి (ఏవో) నవ్య తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ యూరియ కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్ విజయవంతంగా అమలవుతోందని అన్నారు.గత రెండు వారాలుగా ఈ యాప్ అందుబాటులో ఉండటంతో రైతులు సులభంగా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులందరూ ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకుని అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు.ప్రస్తుతం మండలంలో 22,623 యూరియా బస్తాలు అంటే 1,000 మెట్రిక్ టన్నులకు పైగా నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. అదనంగా, ప్రతిరోజూ 50 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ పంపుతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న నిల్వలు రాబోయే 15 రోజులకు పైగా సరిపోతాయనీ, దీనికి తోడు ప్రతిరోజూ అదనపు కోటా కూడా వస్తోందనీ రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు. రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకున్న రాకేష్‌కు ఘన సన్మానం

**మీడియా టుడే న్యూస్ జూలై 4**

వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మేకల రాకేష్‌ను కొల్లాపూర్ తెనుగోళ్ళ తాలుకా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతపురంలోని సెంట్రల్యూనివర్సిటీలో రిటైల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఆర్ఎంఐటీ) కోర్సులో ద్వితీయ ర్యాంకు సాధించిన రాకేష్‌కు ఇటీవల భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా డిగ్రీ పట్టా ప్రదానం కావడంతో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాలుకా కమిటీ అధ్యక్షుడు గడ్డికోపుల శివప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రపతి చేతుల మీదుగా డిగ్రీ అందుకోవడం రాకేష్‌కే కాకుండా ఆయన కుటుంబ సభ్యులకు, గోవర్ధనగిరి గ్రామానికి, తెనుగోళ్ళ సమాజానికి గర్వకారణమని అన్నారు. రాకేష్ సాధించిన విజయం నేటి యువతకు ఆదర్శప్రాయమని, విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి, దేశానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం రాకేష్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాలుకా కమిటీ ఉపాధ్యక్షులు తెలుగు మధు, కొమ్ముల ఆంజనేయుడు, కార్యదర్శి పెబ్బేటి రేణయ్య, ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్, సహాయ కార్యదర్శి తాళ్ల మురళీమోహన్, చిన్నంబావి మండల అధ్యక్షుడు కంచి కర్ణాకర్, గోవర్ధనగిరి గ్రామ సహకార సంఘ కార్యదర్శి గుంటి మహేశ్వర్, డైరెక్టర్లు బొలమోని పెంటయ్య, మేకలఆంజనేయులు, కొలగారి పడిగన్న, రమణమోని



ఊషన్న, వార్డు సభ్యుడు బొలమోనివెంకటస్వామి, మాజీ సొసైటీ కార్యదర్శి సింగనమోని భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి /శాయంపేట మీడియా టుడే జూలై 4**

శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) 30వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 6,85,500/- రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.నిమ్స్ ఆసుపత్రిలో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద రోగులకు ఆసుపత్రి నుంచి ఎస్టిమేషన్ కాపీ సమర్పించినట్లయితే ప్రభుత్వం తరఫున ఎల్.ఓ.సీ మంజూరు చేసి చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందిస్తోందని చెప్పారు.పేద ప్రజలకు నాణ్యమైన విద్య,వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలలపై విద్య అధికారుల పర్యవేక్షణ కరువు

## అచ్చంపేట డివిజన్ కన్వీనర్ చరణ్

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 4):** అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ శ్రీనివాస్ మూర్తి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ చరణ్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాన్ని ఎక్కడ నిబంధనలు అమలు చేయడం లేదని వారు అన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు నోట్ బుక్కు, టైబెల్టు, డ్రెస్సులు షూలు అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ఏక ప్రైవేటు పాఠశాలలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో కనీస అవసరాలు అయినా టాయిలెట్స్ బాత్రూమ్స్ ఫైర్ స్టేఫ్టీ గ్రౌండ్, త్రాగునీరు, ఎక్కడ లేవని వారు గుర్తు చేశారు. పాఠశాలల ముందే సెటర్లు ఓపెన్ చేసుకొని అధిక ధరలకు అమ్ముతూ పేరెంట్స్ జేబులు కాళీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్ పేర్లతో విద్యార్థుల దగ్గర్నుంచి అధిక మొత్తం లో వసూలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు గత విద్యా సంవత్సరం నర్సరీ విద్యార్థులకి 12 వేల రూపాయలు తీసుకుంటే ఈ విద్యా సంవత్సరం 18 వేల రూపాయలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు.అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్య




తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు సైదులు చరణ్ రమేష్, గోపాల్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీసుల చాకచక్యంతో దొంగల ముఠా అరెస్ట్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర జులై 04**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు జవహర్ నగర్ ఏసీబీ చక్రపాణి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ మధ్యకాలంలో కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న సొమ్మును ఎత్తుకెళ్లడంలో ఈ గ్యాంగ్ ప్రధాన లక్షమని ఆయన తెలిపారు. ఎత్తుకెళ్లిన సొమ్ముతో గోవా వెళ్లి జల్సా చేసి వస్తుండగా మల్కాజిగిరి సిసిఎస్ టీం సాకారంతో కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టి దొంగల ముఠాను పట్టుకున్నామన్నారు. వీరంతా గజ్వేల్ ప్రాంతానికి చెందిన చిన్నాన్న, పెదనాన్న కొడుకులు ఐన ఏడుగురిని తనిఖీ చేయగా వీరి వద్దనుండి 22 తులాల బంగారం, ఒక బుల్లెట్ వాహనం స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేశామన్నారు. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని ఏసీపి వెల్లడించారు.ఈ కేసును ఛేదించిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ప్రజలు ఇళ్లను తాళం వేసి వెళ్లే సమయంలో భద్రతా చర్యలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసిపి సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర సి ఐ ఆంజనేయులు,సి సి ఎస్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ గా నామినేషన్ దాఖలలు చేసిన సీనియర్ జర్నలిస్టు కోడే స్వామి

**ఆర్మూర్ ( మీడియా టుడే) జూలై 4:**

ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘం "లి" డైరెక్టర్ గా సీనియర్ జర్నలిస్టు కోడే స్వామి నామినేషన్ పత్రాన్ని శనివారం రోజున వేశారు.ఆర్మూర్ పట్టణ గోల్ బంగ్లా ప్రాంతంలోని పట్టు చేనేత సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 2 నుంచి 4వ తారీఖు వరకు ముగిసింది. 6వ తారీఖున ఉపసంహరణ కొరకు ఎన్నికల అధికారి సాయి కుమార్ గౌడ్ ప్రకటించారు. గత 70 సంవత్సరాల పై చినుకు నుండి ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘం లిమిటెడ్ కొనసాగుతుందని అన్నారు. ఈ నామినేషన్ ప్రక్రియ ఐదు సంవత్సర ఒకసారి ఎన్నికల ప్రక్రియ కొనసాగి అధ్యక్ష ఉపాధ్యక్షులు తోపాటు ఏడు గురు సభ్యులను పాలక కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని ఎన్నికల అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో నామినేషన్ దాఖలు వేసిన కోడే స్వామి వెంట ఆర్మూర్ పట్టణ ఎస్.ఎస్.కే సమాజ్ అధ్యక్షులు గట్టడి ఆనంద్, డిఆర్ మోహన్, సుఖేష్ వర్మ పడాల్ గణేష్ ఎస్ జి శ్రీకాంత్ సంతోష్ అరుణ్ శ్రీకాంత్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**యాచారం, జూలై 4(మీడియా టుడే)**




: విద్యార్థులను ప్రోత్సహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటునంది ంచాలనే లక్ష్యంతో ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్‌పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి విద్యాభివృద్ధికి ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాంఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి, ఉప సర్పంచ్ బండే కుమార్, వార్డు సభ్యులు, ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాయికల్-మీడియా టుడే-జూలై 4:**

రాయికల్ మండలం అల్లీపూర్ 33కేవి ఫీడర్‌పై నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు అల్లీపూర్, కిష్టంపేట్, సింగరావుపేట, శ్రీరామ్ నగర్, కుర్మపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని.... మండలంలోని 11 కేవీ మైతాపూర్ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఆదివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మహితాపూర్ గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి సహకరించగలరని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలి

**ఇబ్రహీంపట్నం, జూలై 4(మీడియా టుడే):**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (¤×=) ప్రక్రియలో బిఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఒక సైనికుడిలా పని చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు నూతన ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు.ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించడం, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, అవసరమైన పత్రాల ధ్రువీకరణలో సహకరించాలని, అలాగే మరణించినవారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లినవారు, డూప్లికేట్ నమోదుల వివరాలను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## విద్యార్థులకు జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు సూచన

**నారాయణఖేడ్, జూలై 4:**



విద్యార్థులు సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి హిమబిందు సూచించారు. శనివారం ఖేడ్ మండలం జూకల్ శివారులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు తమ హక్కులతో పాటు విధులపై కూడా అవగాహన కలిగి ఉండాలని, మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు.బాలల రక్షణ చట్టాలు, మహిళల భద్రత, విద్యార్థుల హక్కులు, ఉచిత న్యాయ సహాయం పొందే మార్గాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం అనంతరం పాఠశాల వంటగది, ఆహార నిల్వలు మరియు వంటసరకులను పరిశీలించారు.

# నూతనంగా ఎన్నికైన మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**మీడియా టుడే, కామారెడ్డి జిల్లా, పిట్లం, జూలై 4:**



నూతనంగా మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన పట్లోళ్ల ప్రమోద్ కుమార్‌ను పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామస్థులు, గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, సమాజ సేవలో మరింత ముందుండి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రమోద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/ మీడియా టుడే జూలై 4**




జయశంకర్ భూపాలపల్లి జిల్లానిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో భూపాలపల్లి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన డ్రోన్ టెక్నీషియన్ కోర్సు ముగింపు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం సింగరేణి జిఎం కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, సింగరేణి తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# జులై 26న జరిగే హలో కార్మిక, చలో తాడూర్

## ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 4):**
ఈనెల 26న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హలో కార్మిక చలో తాడూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నూతన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా గళంఎత్తుదాం అని కార్మిక లోకం పోరాటాలకు సన్నద్ధం అవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలోని టీఎస్ బిఅ సి ఎల్ ఐ ఎం ఎఫ్ ఎల్ మద్యం డిపో కార్మికుల తో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు తాడూరు మండల కేంద్రంలో జరుగుతున్నాయని,ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఏఐటీయూసీ, 1920 సంవత్సరంలో అవరుభవించిన మొట్టమొదటి కార్మిక సంఘం మరియు దేశంలోనే అతిపెద్ద కార్మిక శక్తిగా అవతరించిందని, కార్మిక హక్కుల కోసం నిలబడుతూ సమానత్వ ఉన్నత విలువలను నిర్వహిస్తూ దేశంలో, రాష్ట్రంలో అనేక చరిత్ర రత్నాక కార్మిక చట్టాలను సాధించిందని, స్వతంత్రం పోరాట కాలంలో అనేకమంది కార్మికుల నాయకులు కార్మిక హక్కుల కోసం పోరాడుతూనే దేశ స్వతంత్రం కోసం తమ జీవితాలను ప్రాణ త్యాగం చేశారని అని అన్నారు, ఏఐటీయూసీ నిర్మాణ అగ్రభాగవస్తులు లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, సుభాష్ చంద్ర బోస్, జవహర్ లాల్ నెహ్రూ, వి, వి,గిరి, ఎస్, ఏ, డాంగే, లాంటి మహనీయులు ఎఐటియుసి కార్మిక ఉద్యమానికి నడిపించారని చెప్పుకోవడానికి మనం ఎంత గర్వపడుతున్నాముఎఐ 'యుసి తరపున కార్మికుల దశబ్ద కాలంగా పోరాట సాధించుకున 44 శ్రమ కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ శక్తులకు ఓడియన్ చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ నూతన కోడ్ లను తీవ్రంగా ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందని,8 గంటల పని దినాన్ని అమలు చేయాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భావన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, ఐ ఎం ఎఫ్ ఎల్ కార్మికులు, కిరణ్, నాగయ్య పెద్దిరెడ్డి, మల్లేష్, పరశురాం, జాఫర్, శేఖర్, తదితర కార్మికులు పాల్గొన్నారు,

# వాహనాదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ

**ఇబ్రహీంపట్నం, జూలై 4(మీడియా టుడే):**



హెల్మెట్ ధరించి ప్రాణాల్ని కాపాడుకోవాలని బిఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బూడిద రాం రెడ్డి వెయ్యి మందికి ఉచిత హెల్మెట్ లను పంపిణీ చేసారు.ఇబ్రహీంపట్నం లోని శాస్త్ర గార్డెన్స్ లోని నియోజకవర్గ వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ (ఐపీఎస్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న సుమారు 1,000 మంది ద్విచక్ర వాహనదారులకు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి సహకారంతో ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి, సిఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, బీఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



**నారాయణఖేడ్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శనివారం ఖేడ్ మండలం జూకల్ శివారులోని దొడ్డి కొమురయ్య చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు దశరథ్, టిఆర్ఎస్ ఖేడ్ ఇన్‌చార్జి బాపు మల్‌శెట్టి, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సీఎం పర్యటన సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతల అరెస్ట్.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 4):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా మిడ్జిల్ పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేశారు. యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకుడు సయ్యద్ను తెల్లవారుజామున అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని సయ్యద్ తన వాదన వినిపించారు.

# పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ ఫోర్స్ మెరుపు దాడి

**10 సెల్ ఫోన్లు, ఐదు వాహనాలు, రూ. 58,490 నగదు స్వాధీనం**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 4 :**



నిజామాబాద్ జిల్లా నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ మస్తాన్ అని ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ బృందం చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా శనివారం నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతపల్లి గ్రామం సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ పై విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మిత దాడి నిర్వహించడం జరిగింది. ఈ దాడిలో గెస్ట్ హౌస్ లో పేకాట ఆడుతున్న పదిమంది వ్యక్తులకు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 58,490 నగదు 10 సెల్ ఫోన్లు, 5 వాహనాలు, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట, గుట్కా, మత్తు పదార్థాల విక్రయాలు ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేకంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గొప్పంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అకిటి అగం రెడ్డి

- నియామకంపై పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు
- మందుముల పరమేశ్వర్ రెడ్డిని కలసి ధన్యవాదాలు
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి



**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గంలోని 24వ బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన అకిటి అగం రెడ్డి పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని డివిజన్‌లో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అకిటి అగం రెడ్డి పేర్కొన్నారు.

# ఉప్పల్ డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

- బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కుమార్‌కు శుభాకాంక్షలు
- డీసీసీ కార్యదర్శి చేవెళ్ల బాలయ్య బాబు నేతృత్వంలో భేటీ
- పలువురు కాంగ్రెస్ నాయకుల పాల్గొనడం



**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆనంద్ కుమార్‌ను డీసీసీ కార్యదర్శి చేవెళ్ల బాలయ్య బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ భేటీలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నామ్ రాజిరెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ రంజిత్ రెడ్డి, భాను భాస్కర్, అశోక్, కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటమిలతో సంబంధం లేని ప్రజల మనిషి దయన్న

**ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్మెన్ ఉషాదయాకర్ రావు**

**పాలకుర్తి లో ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరైన దయన్న సతీమణి ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్మెన్ ఉషాదయాకర్ రావు**

**దయన్న అభిమాని శ్రీ మహాలక్ష్మీ టెంట్ హౌస్ అధినేత రేపాల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహణ.**

**గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టల పంపిణీ, వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం**



పాలకుర్తి, జనగామ, జూలై 04 (మీడియా టుడే):-
గెలుపు ఓటమిలతో సంబంధం లేని ప్రజల మనిషి దయన్న అని, నిరంతరం ప్రజల మద్యే ఉండే దయన్న లక్షల మంది పిల్లలు, పెద్దల అభిమానాన్ని అందుకోవడం అది పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు సతీమణి ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్మెన్ ఉషాదయాకర్ రావు అన్నారు. దయాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆయన అభిమాని శ్రీ మహాలక్ష్మీ టెంట్ హౌస్, డెకరేషన్ అధినేత రేపాల అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ఆమె పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పాలకుర్తి గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా జీవితంలో దయన్న ఉన్నాడని, నాయకులు స్వార్థం కొరకు దూరం కావొచ్చు కానీ దయన్న ను గుండెల్లో పెట్టుకునే చూసుకునే ప్రజలు ఉన్నారన్నారు. ఈ అభిమానికి దాసోహం అయ్యే ప్రజా జీవితానికే మొదటి ప్రాధాన్యత దయన్న మనసులో, నిజ జీవితంలో కూడా ఉంటుందన్నారు. కష్ట కాలంలో తమ వెంట ఉండే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వేకువ జాము నుండే గ్రామాన్ని శుభ్రంగా ఉంచడానికి పారిశుధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తారని, వారికి సరైన గౌరవం కల్పించడం, గుర్తించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వారికి అశోక్ అందించిన బట్టలు పంపిణీ చేశారు. మీ అందరి ఆదరాభిమానాలు ఇలాగే ఉండాలని మీకు మరింత సేవ చేయుటకు దయన్న ఇక్కడే నివాసం ఉండేందుకు ఇల్లు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా (మాజీ) ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.. అన్నదాన కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు.

# మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు తక్షణమే ప్రభుత్వం భద్రత కల్పించాలి

**మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి - మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి**



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 4**
చిన్నంబావి మండల మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి, మాజి ఎంపీపీ టి.సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మాజీ ఐపీఎస్ అధికారి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కు ప్రభుత్వం వెంటనే తగిన భద్రతను పునరుద్ధరించాలని కక్ష సాధింపు చర్యలో భాగంగా భద్రతను తగ్గించడం ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరికి నిదర్శనం అని ఈ సందర్భంగా అన్నారు. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎలాంటి హాని జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని చిన్నంబావి మండల మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంను హెచ్చరించారు. దేశానికి ఎన్నో సంవత్సరాలు నిజాయితీగా సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారికి భద్రత తగ్గించడం దుర్మార్గమని ఆందోళనకరమని ప్రజా సమస్యలపై నిరంతరం తన గొంతు వినిపిస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రత విషయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నిస్వార్థంగా వ్యవహరించాలని కోరారు. ఆయన కు భద్రతను తక్షణమే పునరుద్ధరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చిన్నంబావి మండల మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

# శ్రీ పెద్దమ్మతల్లి,శ్రీ దుర్గమ్మ తల్లి, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు ఆహ్వానం

**జగదేవపూర్ : జూలై04:(మీడియా టుడే)**



జగదేవపూర్ : మండలం లోని ఇటిక్యాల గ్రామంలో జరిగే శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కు రావాలని జగదేవపూర్ గ్రామ ఉప సర్పంచ్ మచ్చ గణేష్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నర్ర రామచంద్రం కు శనివారం ఇటిక్యాల గ్రామ మాజీ సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్ గుప్తా,ఉప సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు,ఈనెల 7,8,9, న నిర్వహించే విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని కోరారు.గ్రామదేవతల విగ్రహం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని శ్రీ పెద్దమ్మ తల్లి దుర్గమ్మ తల్లి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు మలం జానకి రాములు, మల్లేష్ భాస్కర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారు సుఖ సంతోషాలతో చూడాలని మర్కుక్ లొ ఘనంగా బోనాలు

**గ్రామ దేవతలకు బోనాలు చేసి మొక్కులు చెల్లించున్న ప్రజలు**

**ఉత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మర్కుక్ జులై 4 మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో నాబిశిల బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం మంత్రోత్సవాలతో బొడ్రాయి పునః ప్రతిష్ట మహోత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో నెలకొన్న ఈ ఆధ్యాత్మిక వైభవం శనివారం రోజు గ్రామ దేవతలకు బోనాలు చేసి డప్పు వాయిద్యాలతో బైండ్ల పంబల వారి నృత్యాలతో బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించి ఊరేగింపు గా బోనాలను గ్రామ దేవతలకు సమర్పించి ప్రజలు తమమొక్కులుచెల్లించుకున్నారు. ఈ బోనాల ఊరేగింపు లో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానం కత్తితో పొడిచి హత్య

- చిల్కానగర్‌లో దారుణ ఘటన
- గాంధీ ఆస్పత్రిలో తల్లికి తోడుగా ఉండడంపై వివాదం
- చెట్టుపల్లి జెపినయ్య ఫిర్యాదుతో కేసు నమోదు



**ఉప్పల్, జూలై 4 (మీడియా టుడే ప్రతినిధి):**
భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి చేయడంతో ఆమె మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్కానగర్ ఆదర్శనగర్‌లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామ్‌నగర్‌కు చెందిన చెట్టుపల్లి జెపినయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. ఆయన సోదరి పాపితోట్టి జెస్సికాకు 2015లో పాపితోట్టి సురేష్‌తో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉంది. గత కొంతకాలంగా దంపతుల మధ్య వైవాహిక విభేదాలు కొనసాగుతున్నాయని, భార్య నడవడికపై సురేష్ తరచూ అనుమానం వ్యక్తం చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.జూన్ 28న వారి తల్లి అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో చేరగా, ఆమెకు తోడుగా జెస్సికా రాత్రిపూట ఆస్పత్రిలోనే ఉండేది. ఈ విషయాన్ని అనుమానించిన సురేష్, జూలై 3న సాయంత్రం చిల్కానగర్ ఆదర్శనగర్‌లోని నివాసంలో భార్యతో గొడవపడ్డాడు. అనంతరం కత్తితో ఆమె ఛాతీ, ఎడమ భుజం, ఎడమ చంకపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైన జెస్సికా అక్కడికక్కడే మృతి చెందినట్లు చెట్టుపల్లి జెపినయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చెట్టుపల్లి జెపినయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అర్ధరాత్రి తప్పిపోయిన బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు!



**గజ్వేల్ జులై 04(మీడియా టు డే )**
శుక్రవారం రాత్రి గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అర్ధరాత్రి సమయంలో పజ్ఞాపూర్ బస్ స్టాండ్ వద్ద ఒక బాలిక(11) ఒంటరిగా తిరగడం గమనించారు. వెంటనే అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్, బాలిక వద్దకు వెళ్లి వివరాలు విచారించారు.తనకు ఆ పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక పాఠశాల నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చేసినట్లు ఆ బాలిక తెలిపింది.రాత్రి సమయం కావడం బాలిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇన్‌స్పెక్టర్ రవికుమార్ వెంటనే బాలిక గ్రామం పరిధి అయిన జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి,బాలిక వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులను సంప్రదించి బాలికను సురక్షితంగా వారికి అప్పగించారు.

# వర్షాలతో 2బీహెచ్‌కే షాపుల వేలం వేదిక మార్పు

**జూలై 7న ఆర్డీవో కార్యాలయం బదులు కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో బహిరంగ వేలం**

**వర్షాల నేపథ్యంలో నిర్ణయం.. కొత్త వేదికకు రావాలి: ఆర్డీవో నల్ల వెంకట్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 4 (మీడియా టుడే):**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ 2బీహెచ్‌కే కాలనీల్లో ఖాళీగా ఉన్న కమర్షియల్ షాపుల బహిరంగ వేలం వేదికను మార్చినట్లు కీసర ఆర్డీవో నల్ల వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా ముందుగా ప్రకటించిన కీసర ఆర్డీవో కార్యాలయం బదులుగా, జూలై 7న కీసర--బోగారం ప్రధాన రహదారిపై ఉన్న కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చైతన్య నగర్, చర్లపల్లి, శ్రీరాం నగర్, కొర్రేముల, రాంపల్లి, తూంకుంట, మురహరిపల్లి, అహ్మద్‌గూడ, మల్లాపూర్ ప్రాంతాల్లోని మొత్తం 287 ఖాళీ కమర్షియల్ షాపులను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు. వేలం తేదీ, సమయం, నిబంధనలు, ఈఎండీ తదితర అంశాల్లో ఎలాంటి మార్పు లేదని, వేలం వేదిక మాత్రమే మార్చినట్లు స్పష్టం చేశారు.

వేలంలో పాల్గొనదలచిన వ్యాపారులు, ఆసక్తి గల ప్రజలు ఆర్డీవో కార్యాలయానికి కాకుండా కీసర--బోగారం ప్రధాన రహదారిపై ఉన్న కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌కు నిర్ణీత సమయానికి చేరుకోవాలని ఆర్డీవో నల్ల వెంకట్ రెడ్డి కోరారు. మరిన్ని వివరాలకు పీడీ (హౌసింగ్) -- 8712032821, పీడీ(హెచ్) -- 8712032718, ఆర్డీవో కార్యాలయం -- 7995073744, ఏఓ -- 7995073745 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# బీసీ రాజ్యాధికార సమరభేరి ని విజయవంతం చేయండి

## టి ఆర్ పి గణపురం మండల అధ్యక్షుడు గండు కర్ణాకర్

**భూపాలపల్లి/ మీడియా టుడే జూలై 4**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ గణపురం మండల అధ్యక్షుడు గండు కర్ణాకర్ మాట్లాడుతూ జూలై 5 ఆదివారం భువనగిరిలో జరగబోయే బీసీ రాజ్యాధికార సమరభేరి కి మన గ్రామంలోని బీసీ బంధువులందరూ భారీ ఎత్తున తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను ఆదివారం ఉదయం ఊరి బస్టాండ్ దగ్గర బస్సు ఉంటది ఉదయం 10 గంటలకు స్టార్ట్ అవుతుంది ఆ లోపు అందరూ కూడా బస్టాండ్ దగ్గరకు వచ్చి ఉండగలరు. మన రిజర్వేషన్ల కొరకు మన హక్కుల కొరకు జరిగే ఈ పోరాటంలో మీరందరూ భాగస్వామ్యం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అలాగే ఈ బీసీ ఉద్యమానికి ఎస్సీ ఎస్టీ సోదరులను కూడా మద్దతు తెలిపాల్సిందిగా కోరుతూ ఈ సభకు మీరు కూడా రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం టి ఆర్ పి గణపురం మండల అధ్యక్షుడు గండు కర్ణాకర్ రావాలనుకునేవారు కాల్ చెయండి 7569005550

# వీడియో కాన్ఫరెన్స్కుగైరహాజరైన అధికారులపై ఆగ్రహం సోకాజ్ నోటీసులు జారి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి వీడియో టుడే జూలై 4:?వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం.షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లాధికారులతో ప్రాధాన్యత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని సమావేశానికి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ప్రాధాన్యతను తెలిపి, ముందస్తుగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ సమావేశానికి రాని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి గైర్హాజరు అయిన సదరు అధికారులకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, సమీక్షా సమావేశాల పట్ల అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

# నలంద పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## ఏ ఐ ఎస్ ఎఫ్ కోరుట్ల సమితి

**కోరుట్ల: మీడియా టుడే: జూలై 4:**



నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నలంద హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఈరోజు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో రాజేశ్వర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.అనంతరం ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ కోరుట్ల మండల కేంద్రంలో స్థానిక కల్లూరు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నలంద పాఠశాల పేరుకు బదులుగా నలంద ఇంటర్నేషనల్ స్కూల్,సీబీఎస్ఈ కరికులం అనే పేర్లతో సీబీఎస్ఈ అనుమతులు లేకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లి తండ్రులను మోసం చేస్తూ ఇంటర్నేషనల్ కరికులం సీబీఎస్ఈ పేర్లతో ఆకర్శిస్తూ మోసం చేస్తూ నలంద పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కోరుట్ల మండల విద్యాశాఖ అధికారి స్పందించి నలంద పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లేనియెడల ఏఐఎస్ఎఫ్ పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఎంపీ ఒక్కసారైనా ప్రజల సమస్యలు తెలుసుకున్నారా



**రాయికల్-మీడియా టుడే-జూలై 4:**

ఎంపీ అరవింద్ ఒక్కసారైనా జగన్నాథ్ పూర్ వచ్చారా ఇక్కడి సమస్యలు తెలుసుకున్నారా అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రాయికల్ మండలం జగన్నాథపూర్ గ్రామంలో 75లక్షల నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాయకపు గూడెం వరకు బీటీ రోడ్డు పనులకు...వస్తాపూర్ గ్రామంలో కోటి రూపాయల నిధులతో పిఆర్ రోడ్డు నుండి లంబాడి తండా వరకు బీటీ రోడ్డు పనులకు... ఆల్యానాయక్ తండాలో 4లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం పలు గ్రామాల్లో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకముందే అనేక సేవా కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించినట్లు...అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ గత ప్రభుత్వ పాత బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని గుర్తు చేశారు. ఎంపీ అరవింద్ గెలిచి 7ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ జగన్నాథపూర్ బ్రిడ్జి విషయంలో నోరు మెదపడం లేదని, ఒక్కసారైనా ఇక్కడికి వచ్చారా.. సమస్యలు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. ఎంపీ ఎన్ని విమర్శించిన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతనని అన్నారు. ఇంకొక సీనియర్ నాయకులు నా వల్లనే జగన్నాథపూర్ కు నిధుల మంజూరయ్యాయని, కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారని, ఒక్కసారైనా పనులు ప్రారంభానికి చొరవ తీసుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పరచ శంకర్, గూగులవత్ తిరుపతి, జ్యోతి, ప్రసాద్, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడిఓ చిరంజీవి, ఎంపిఓ సుష్మ, కాటిపెల్లి గంగారెడ్డి, సంధ్యారాణి సురేందర్ నాయక్, కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, మల్లయ్య, అమ్జద్, గణేష్ నాయక్, బిర్సా, ముజాహిద్, గన్నె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాంబూ బ్రూ కాఫీ షాప్" ని ప్రారంభించిన ప్రముఖ నాయకులు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 4:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ మెయిన్ రోడ్డులో శ్రీ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బాంబూ బ్రూ కాఫీ షాప్" ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నాణ్యమైన సేవలు, పరిశుభ్రమైన వాతావరణం, వినియోగదారుల పట్ల ఆత్మీయతతో వ్యవహరిస్తే ఏ వ్యాపారమైనా విజయవంతమవుతుందని సూచించారు. స్థానిక ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, వినియోగదారుల మన్ననలు పొందుతూ సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.స్వయం ఉపాధి ద్వారా తాము అభివృద్ధి చెందడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం సమాజానికి ఎంతో మేలు చేసే విషయమని పేర్కొన్నారు. యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో అడుగుపెట్టి కొత్త అవకాశాలను సృష్టించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ఏర్పడటం వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరిగి ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు.అనంతరం షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారంలో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ చిన్న సీనియర్ నాయకులు వెంకటేశ్వర రావు,జలేందర్ రెడ్డి, రంజిత్ పూరీ,దొర బాబు, కృష్ణ మూర్తి, శ్రీధర్ , అజయ్,శేఖర్, శ్రీశైలం , రమేష్ ,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 4:**

శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎత్నిక్ హాల్ లో భరతనాట్యం , కూచిపూడి మరియు కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. నిత్య మనందరం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో రంగపూజ, పుష్పాంజలి, బొమ్మ బొమ్మ, ముద్దుగారేయశోద, గణేశా కౌతం, మామవతు శ్రీ సరస్వతి, మూషిక వాహన మొదలైన అంశాలను కళాకారులూ అన్వి, శ్రీనిక, తేజస్విని, ప్రియం, అనన్య, లక్ష్మీసహస్ర మొదలైన వారు ప్రదర్శించారు. జాతీయ మేధోపరమైన వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత సంస్థ నుండి కళాకారులూ తేజస్విని, సాహితి, మనస్విని, శ్రీకరి , యజ్ఞేశ్ లు స్వాగతం కృష్ణ మరియు నటరాజ స్తోత్రం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రాచి శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో తరణ, కృష్ణ కవిత, గణేష్ వందన, రాజ్ జోగ్ మొదలైన అంశాలను ప్రియాల్, దివ్యశ్రీ, ఆరోహి, సంజన , అధ్య, అద్వికా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఆరోగ్యవంతమైన బాలికే అభివృద్ధి చెందిన సమాజానికి పునాది

**కల్వల జడ్పీ ఉన్నత పాఠశాలలో బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు**

కేసముద్రం, జూలై 05 (మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కాలేజ్, విజయవాడకు చెందిన సీనియర్ పీజీ గైనకాలజీ వైద్య విద్యార్థిని డాక్టర్ తరుణిప్రియా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసం కలిగిన బాలికలే అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు.యుక్తవయస్సులో సంభవించే శారీరక, మానసిక మార్పులు, రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, పోషకాహారం, రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి, బాలికల సాధికారత వంటి అంశాలపై శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా వైద్యులను సంప్రదించాలని సూచిస్తూ, విద్యార్థినుల సందేహాలకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు బాలికల్లో ఆరోగ్య చైతన్యం, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన జీవనశైలిని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ తరుణిప్రియకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానో పాధ్యాయులు వి. నాగేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు తండా సదానందం, రాగి భిక్షపతి, మహంకాళి యాకాంబరం, వి. రాజేంద్ర చారి, కే. పార్వతి, ఎం.డి. జుబేర్ అలీ, కే. రాములు, ఎం. శ్రీనివాస్, వి. రాము, కొప్పుల శంకర్ (ఫిజికల్ డైరెక్టర్), నాగరాజు, ఏ. లింగయ్య, రాధా, సునీల్, జి. లక్ష్మి, గర్ల్స్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు

**బ్రహ్మంగారి గుడి తండాలో విస్తృత సేవా కార్యక్రమాలు**

**అంగన్‌వాడీ చిన్నారులకు ఆట వస్తువులు, విద్యా సామగ్రి పంపిణీ**

**పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనతో పాటు హరితహారం నిర్వహణ**



**కేసముద్రం, జూలై 04**

కేసముద్రం మండలంలోని బ్రహ్మంగారి గుడి తండాలో లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్ రాపాక కుమార్ కుమారుడు విజయ్ పుట్టినరోజు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆట వస్తువులు, స్టడీ మెటీరియల్ అందజేశారు. తండావాసులకు ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన లయన్ వజినపల్లి శైలజ జోన్ చైర్‌పర్సన్ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ ట్రెజరర్ మదిపెద్ది వెంకటేష్ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం బ్రహ్మంగారి గుడి తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించి, పెన్నులు, పెన్సిళ్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. చంద్రశేఖర్, క్లబ్ అధ్యక్షుడు యర్నం శ్రీరాములు, ట్రెజరర్ మదిపెద్ది వెంకటేష్, బెజ్జం ప్రేమ్‌కుమార్, రాపాక కుమారస్వామి, చింతా కరుణాకర్, సట్ల శివభారత్, శ్రీనివాస్, రాజు, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, తండావాసులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103